

# బైబిలు ప్రవచనం

*యోహాను 15:15 – "దాసుడు తన యజమానుడు చేయుదానిని ఎరుగడు గనుక ఇక మిమ్మును దాసులని పిలువక స్నేహితులని పిలుచుచున్నాను, ఎందుకనగా నేను నా తండ్రి వలన వినిన సంగతులన్నిటిని మీకు తెలియజేసితిని"*

*ప్రకటన 1:3– "సమయము సమీపించినది గనుక ఈ ప్రవచన వాక్యములు చదువువాడును, వాటిని విని యిందులో వ్రాయబడిన సంగతులను గైకొనువారును ధన్యులు!!*




**– రెవ.డా. జెర్రీ స్మోయర్**

**2014**

ప్రచురణ

5000 కాపీలు

సర్వహక్కులు రచయితవే

**వెల రూ. 50/-**

ప్రతులకు సంప్రదించవలసిన చిరునామా:

**బేతేలు ప్రేయర్ ఫెలోషిప్**

**ఇ.నెం. 8-3-293/129, రోడ్డు నెం. 14**

**వెంకటేశ్వరనగర్**

**బంజారాహిల్స్, హైదరాబాద్ - 500 034**

**ఫోన్ : 9866543468**

ముద్రణ :

స్ఫూర్తి డిజిటల్స్ గ్రాఫిక్స్

హైదరాబాద్, ఇండియా.

## విషయసూచిక


బైబిలు ప్రవచనం 6

1. తాను ప్రేమించువారికి దేవుడు తన సంకల్పాలను బయలుపరుస్తాడు 10
2. భవిష్యత్ గురించిన దేవుని సంక్షిప్త వివరణ 12
3. దానియేలు 9వ అధ్యాయంలో డెబ్భైయేండ్లకాలం 17
4. మెస్సీయా మొదటి రాకడ 22
5. ప్రస్తుత సంఘయుగం (కృపాకాలం) 28
6. సంఘ యుగంలో ఇశ్రాయేలు 30
7. ఒక క్రైస్తవుడు చనిపోయినప్పుడు 32
8. ఎత్తబడుట : దేవుని కార్యక్రమంలో తరువాత సంఘటన 41
   - ఎత్తబడు సమయం
   - ఎత్తబడే విధానం
   - ఎత్తబడుట యొక్క వాగ్దానం
   - ఎత్తబడే ప్రణాళిక
   - ఎత్తబడుట యొక్క వేగం
   - ఎత్తబడుట మరియు రెండవ రాకడ
9. కాలముల గుర్తులు 47
10. క్రీస్తు న్యాయపీఠం 50
11. గొఱ్ఱెపిల్ల వివాహ విందు 52
12. మహా శ్రమలు 53
    సాతాను
    క్రీస్తువిరోధి
    అబద్ధ ప్రవక్త
    దేశాలు
    సువార్తికులు
    శ్రమల ఆరంభం
    మహా శ్రమలు రెండవభాగం


మహా శ్రమల ముగింపు, ఆర్మగిద్దోను
**13.** యేసు రెండవ రాకడ **69**
**14.** తీర్పు మరియు ఆశీర్వాదము **71**
**15.** వెయ్యేండ్లపాలన **73**
**16.** సాతాను చివరి తిరుగుబాటు **76**
**17.** మహాదవళ సింహాసనపు తీర్పు **77**
**18.** నిత్యత్వపు స్థితి (పరలోకం) **79**
**19.** ప్రవచనాన్ని ఏ విధంగా వివరించాలి? **84**

**పటాలు/పట్టికలు:**


| | | |
|---|---|---|
| 1. | బైబిలు ప్రవచనం - దృశ్యం | 09 |
| 2. | దానియేలు 2,7,8 అధ్యాయాలలో నాలుగు ప్రపంచ రాజ్యాలు | 16 |
| 3. | 70-7 దానియేలు తొమ్మిదో అధ్యాయంలో కాలాలు | 18 |
| 4. | 70-7 దానియేలు కాలాలు మరియు యేసు రాకడ | 19 |
| 5. | 70-7 దానియేలు కాలాలు మరియు నాలుగు సామ్రాజ్యాలు | 20 |
| 6. | ప్రస్తుత సంఘ యుగం | 28 |
| 7. | ఎత్తబడే కాలం | 41 |
| 8. | ఎత్తబడుట మరియు రెండవ రాకడను పోల్చిచూచుట | 45 |
| 9. | మత్తయి 24-25 అధ్యా. యేసు సూచనలు | 49 |
| 10. | క్రీస్తు న్యాయపీఠం | 50 |
| 11. | గొర్రెపిల్ల వివాహ విందు | 52 |
| 12. | సాతాను త్రిత్వం | 54 |
| 13. | క్రీస్తు, క్రీస్తు విరోధిని పోల్చిచూచుట | 56 |
| 14. | పరిశుద్ధాత్మ, అబద్ధప్రవక్తను పోల్చిచూచుట | 58 |
| 15. | మహాశ్రమల కాలంలో ప్రపంచశక్తులు | 59 |
| 16. | మహా శ్రమలు | 68 |
| 17. | రెండవ రాకడ | 69 |
| 18. | పునరుత్థానాలు | 72 |
| 19. | వెయ్యేండ్ల పాలన | 73 |
| 20. | వెయ్యేండ్ల కాలంలో దేవాలయము (నిర్గమ 40-48) | 74 |
| 21. | మహాదవళ సింహాసనపు తీర్పు | 77 |
| 22. | నూతన యెరూషలేము | 79 |
| 23. | ఆదికాండం మరియు ప్రకటన గ్రంథం | 80 |
| | **అనుబంధం :** | |
| | ప్రవచనాన్ని ఏ విధంగా వివరించాలి | 84 |

*పరిచయం*

# బైబిలు ప్రవచనం



"సమయము సమీపించినది గనుక ఈ ప్రవచన వాక్యములు చదువువాడును వాటిని విని యిందులో వ్రాయబడిన సంగతులను గైకొనువారును ధన్యులు" (ప్రకటన 1:3). బైబిలు ప్రవచనాన్ని అధ్యయం చేసి తమ జీవితాలకు అన్వయించుకునే వారికి ప్రత్యేకమైన దీవెనను అనుగ్రహిస్తానని దేవుడు వాగ్దానం చేశాడు. ఈ గ్రంథంలో, దేవుడు తన వాక్యంలో బయలుపరచిన విధంగా భవిష్యత్‌లో జరుగబోయే ముఖ్య సంఘటనలను నేను వివరించుటకు ప్రయత్నించాను. అంతేగాక మన జీవితాలకు ఎలా అన్వయించుకోవాలో కూడా తెలియపరచుటకు ప్రయత్నించాను. కేవలం మన మనస్సుల్లో జ్ఞానాన్ని పోగుచేసుకొనుటకు మాత్రమే అధ్యయనం చేయకూడదు. మన అనుదిన జీవితాలను ప్రభావితం చేయుటకే దేవుడు ప్రవచనాన్ని ఇచ్చాడు మరియు మనకు భవిష్యత్‌ను బయలుపరచాడు.

ఆయన రాకడ కొరకు ఎదురుచూస్తూ, కనిపెట్టాలని దేవుడు మనలను కోరుచున్నాడు (మీకా. 7:7). ఏం జరుగుతుందో తెలుసుకొనుటవలన చక్కగా పనులు నిర్వర్తించ గల్గుతాము. ఆయన ప్రణాళిక బయలుపరచబడునట్లు ఒపికతో కనిపెట్టాలి. అంతేగాక ఆయన రాకడ కోసం ఎదురుచూడాలి అనేక వారాలపాటు కనబడకుండా పోయిన చేపలు పెట్టె పడవను గూర్చిన కథ ఒకటి వుంది. తీరం సమీపిస్తూ వుండగా వారి బంధువులు స్వాగతం పలికేందుకు, ఆసక్తితో గుమికూడారు. అయితే పడవలోవున్న ఒక వ్యక్తి నిరాశతో నిట్టూర్పు విడిచాడు. ఎందుకంటే మిగతా వారి భార్యలు తీరం యొద్ద ఎంతో ఆశతో ఎదురుచూస్తూ ఉంటే అతని భార్య కనిపించడం లేదు. పడవ తీరం చేరగానే అందులో వున్నవారు దానిలో నుండి బయటికి వచ్చారు. ఈ వ్యక్తికూడా పడవులోనుండి బయటికి వచ్చి తన ఇంటి దారి పట్టాడు. ఇంటికి వెళ్లగానే అతని భార్య ఇంట్లో నుండి పరుగెత్తుకొని వచ్చి అతనికి స్వాగతం పలికింది– *"ప్రియా నేను నీ కోసం కనిపెడుతూ వున్నాను" అంది. 'అవునా?" మిగతా వారి భార్యలు తీరం యొద్ద ఎంతో ఆశతో ఎదురుచూస్తూ ఉంటే నీవేమో ఇంట్లో కనిపెడుతున్నావా?"* అని తన మీద తన భార్యకున్న ప్రేమను బట్టి సంతోషించాడు. ఆయన రాకడ కోసం ఎదురు చూసేలా ఈ గ్రంథం సహాయపడుతుంది గాని అంతేగాక ఆయనకోసం కనిపెట్టేలా చేస్తుంది.

నీవు చదువుటకు ఆరంభించుటకు ముందు, చదువుచున్నప్పుడు, ఆయన తన సత్యాన్ని బయలుపరచునట్లు, ఆయన చెప్పేది నీవు గ్రహించునట్లు నీ జీవితానికి ఆ సత్యాలను అన్వయించుకునేటట్లు సహాయం చేయుమని ప్రార్థించుము. బైబిలు చెబుతున్నట్లుగా సమయం నిజంగా సమీపించియున్నదని ఎరిగి నీవు నేర్చుకున్న వాటిని అన్వయించుకునేలా ఈ గ్రంథం నీకు సహాయపడాలన్నదే నా అభిలాష!

– *రెవ.డా. జెర్రీ స్మోయర్*

# పరిచయం



రెవ.డా.జెర్రీ స్మోయర్ డల్లాస్ థియోలాజికల్ సెమినరీ నుండి 1975లో మాస్టర్స్ డిగ్రీ, 2006లో డాక్టరేట్ డిగ్రీని సంపాదించారు. 1981 నుండి డోయల్స్ టౌన్‌లో వున్న మేయిన్ స్ట్రీట్ బాప్టిస్టు చర్చ్ సంఘానికి కాపరిగా పనిచేస్తున్నారు. వీరి సతీమణి నాన్సీ, నర్స్‌గా పనిచేస్తున్నారు. వీరి 34 సంవత్సరాల దాంపత్య ఫలాలు ఆరుమంది సంతానం, 14 మంది మనుమలు, మనవరాండ్రు, వీరు సంఘ కాపరిగా పనిచేస్తూనే, వివాహ, కుటుంబ, యువతకోసం సమావేశాలను నిర్వహించడంలో క్రియాశీలక పాత్రను పోషిస్తున్నారు. 2006నుండి భారతదేశంలో కాపరులకు విలక్షణమైన కార్యక్రమాలను నిర్వహించుచున్నారు.

రెవ.డా.జెర్రీ స్మోయర్‌గారు దైవజ్ఞాన శాస్త్ర పండితుడు. విశ్వాస వీరుడు. దీక్ష, పట్టుదలగల అలుపెరగని యోధుడు. ఖండాంతరాలలో ఖ్యాతి గడించిన వక్త. యేసు క్రీస్తు ప్రభువు ప్రియ శిష్యుడు. మంచి సంఘ కాపరి, పరిపూర్ణ కుటుంబ యజమాని.

' బైబిలు ప్రవచనం' అనే గ్రంథంలో ఎత్తబడుట, మహాశ్రమలు, రెండవ రాకడ, వెయ్యేండ్ల పాలన, ధవళ సింహాసనం తీర్పు మున్నగు భవిష్యత్‌కు సంబంధించిన అంశాలను గురించి లేఖనాధారంగా వివరించారు. మీరు ఈ గ్రంథాన్ని చదువుచూ నుండగా పరలోకాశీర్వాదాలను అనుభవించాలని నా అభిలాష. దేవుని ఘనమైన నామానికి మహిమ కలుగును గాక!

**రెవ. పోలిసెట్టి కరుణాకర్ మోజెస్**

**సంఘ కాపరి, బేతేలు ప్రార్థనా సహవాసం,**

**బంజారాహిల్స్, హైదరాబాద్**

## పీఠిక




*రెవ. డా. జెర్రీ స్ట్రోయర్ గారి కలంనుండి జాలువారిన మరో నిత్య జీవపు ఊట ' బైబిలు ప్రవచనం' అనే గ్రంథం. ఇంతకు ముందు వారు* **'ఆధ్యాత్మిక పోరాటం', 'దేవుడు కాపరులనుండి ఏమి కోరుచున్నాడు?', 'వివాహం మరియు పరిచర్య'** *లాంటి సమకాలీన జీవన పరిస్థితుల్లో విశ్వాసి ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు, సందేహాలను పరిష్కార మార్గాలను దేవుని వాక్యాధారంగా అందించారు.*

*బైబిలు ప్రవచనం' అనే ఈ గ్రంథం యుగాంతంలో జరుగబోయే సంఘటనలను క్రమంగా వివరించారు. నిత్యత్వం నుండి నిత్యత్వం వరకు చరిత్రను వివరించారు. ముఖ్యంగా ప్రపంచాన్ని ఆయా కాలాలలో ఏలిన బబులోను, మాదీయ – పారసీక, గ్రీసు మరియు రోమా సామ్రాజ్యాలను గురించి చక్కగా వివరించారు. విశేషమేమంటే, పటాలతో తేటగా వివరించుట. సంఘం శ్రమల గుండా వెళ్తుందని, శ్రమలను తట్టుకొనివున్న వారే పరలోకం చేరుతారని అనేకులు తప్పుడు బోధలు చేస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి సిద్ధాంత గ్రంథం వెలుబడడం హర్షణీయం. ఇంగ్లీషులో నుండి తెలుగు భాషలోకి అనువదించే భాగ్యం నాకు దొరికినందుకు నేను దేవుని స్తుతిస్తున్నాను.*

*వ్యక్తిగతంగా ఈ గ్రంథం నాకు ఎంతో ఉపయోగపడింది గనుక తోటి తెలుగు సేవకులు మరియు విశ్వాసులు కూడా ప్రయోజనం పొందాలనే తపనతో మీ చేతుల్లో దీనిని పెడుతున్నాం. ఇంకెందుకు ఆలస్యం, పఠించండి, తరించండి పరలోక సహవాసం కోసం కనిపెట్టండి. దేవుని నామానికే మహిమ కలుగును గాక!*

**రెవ.డా. దేవ కుమార్ సర్వేపల్లి**
*Director, Logos Bureu of Translations and Publications & LIFE Ministries,*

# బైబిలు ప్రవచనము దృశ్యం




రెవ.డా.జెర్రీ స్మోయర్

# 1. తాను ప్రేమించువారికి దేవుడు తన సంకల్పాలను బయలుపరుస్తాడు

గతంతో భవిష్యత్ ఆరంభమౌతుంది. అలాగే అన్ని విషయాలు దేవునితో ప్రారంభమై ఆయనతోనే ముగించబడతాయి. దేవుడు ఎల్లపుడు ఉన్నాడు (ఆది 1:2; యోహాను 1:1) ఆది అంతం లేనివాడు. లోకం సృష్టించబడకముందే ఆయన సమస్తాన్ని సంకల్పించాడు (1 పేతు 1:20; ఎఫెసీ 1:4; యోహాను 17:24). ఆయన ఆ తరువాత పరిపూర్ణమైన లోకాన్ని సృష్టించాడు (ఆది 1అధ్యా). తాను సృష్టించిన మానవులకు, దేవదూతలకు దేవుడు స్వేచ్ఛాచిత్తాన్ని అనుగ్రహించాడు తద్వారా ఆయనను ఆరాధించేందుకు వారు ఒప్పుకొనులాగున నిర్ణయించెను. గాని, 1/3 వంతు దేవదూతలు తిరుగుబాటు చేయడం వలన భూమిమీదికి పడద్రోయబడిరి (యెష 14:12-15; యెహె 28:17). మానవులు కూడా తమ స్వేచ్ఛా చిత్తాన్ని వాడుతూ దేవుని మీద తిరుగుబాటు చేసి, ఆయనకు అవిధేయులైరి (ఆది3:1-13). ఎప్పుడైతే దేవుడు ఆదాము హవ్వలను శపించాడో, భవిష్యత్తులో వారికేమి జరుగునో ముందే చెప్పాడు (ఆది 3:14-19). అనాదిగా దేవుడు తన బిడ్డలకు భవిష్యత్‌ను బయలు పరుస్తూనే ఉన్నాడు.

మానవాళి దేవుని నుండి నిరంతరం దూరమౌతూ, ఆయనను వెంబడించుటకు తిరస్కరించడం మూలాన, మనం చూసినట్లు, నోవహు కాలంలో జలప్రళయం మరియు బాబేలు గోపురం విషయంలో దేవుడు ఒక వ్యక్తిని, అబ్రాహామును ఎన్నుకొని ఆయన కొరకు ఒక జాతిని ఏర్పాటు చేసుకున్నాడు (జెకర్యా 2:8; 13:1). తన వాక్కును మిగతా జాతుల మధ్య విస్తరించుటకు మెస్సీయాను లోకంలోకి తెచ్చుటకు దేవుడు ఒక జనాంగాన్ని ఏర్పాటు చేసుకున్నాడు (ద్వితీ 4:5-8; 6:4-9;రోమా 9:5). యూదులు భేషరతుగా నిత్యత్వం కొరకు దేవుని ప్రజలు (యిర్మీయా 25:11-13; ఆది 15:6,12). అనేక జాతులకు తండ్రివైయుంటావని నీ ద్వారా అనేక జాతులు దీవించబడతాయని దేవుడు అబ్రాహాముతో చెప్పెను (ఆది 18:18). ఆయన సొదొమా గొమొఱ్ఱాలను నాశనం చేయుటకు పూనుకున్నప్పుడు (ఆది 18:17-19), అతని సంతానం ఐగుప్తులో నాలుగు తరాల వరకు బానిసలుగా ఉంటారని కూడా చెప్పెను (ఆది :15:13-16).

దేవుడు యూదులను ఐగుప్తు బానిసత్వం నుండి విడిపించాడు గాని అవిధేయత వలన వారిని తిరిగి బబులోను చెరకు అప్పగించాడు. ప్రజలు దేవుని హెచ్చరికలను పెడచెవిన పెట్టినప్పుడు అలాగే జరుగుతుంది (యిర్మీయా 25:11-12; 29:10). అలాగే ఒబద్యా, యోవేలు, యోనా, ఆమోసు, హోషేయా, యెషయా, మీకా, నహూము, జెఫన్యా, హబక్కూకు చూడుము). 70 సంవత్సరాల తరువాత వారు తిరిగి తమ దేశానికి తిరిగి వస్తారని కూడా దేవుడు చెప్పెను (యిర్మీయా 25:11,29:10).

ఆ విధంగా మనకు స్పష్టమయ్యేదేమిటంటే, దేవుడు తన ప్రణాళికలను మనతో, తన స్నేహితులని పిలువబడే తన వారితో పంచుకుంటాడు (యోహాను 15:15). ముందుగానే హెచ్చరించబడిన వారిగా, ఆయన సార్వభౌమాధికార నియంత్రణ యందు నమ్మకముంచి భయపడకూడదని, ఆయనను సేవించుటకు ముందుగానే సిద్ధపడి ఉండి ఆయన వాక్యాన్ని ఇతరులతో పంచుకోవాలని ఆయన కోరుతున్నాడు. అందుకే ఎవరైతే ఆయన ప్రవచనాలను అధ్యయనం చేసి వారి జీవితాలకు వాటిని అన్వయించుకుంటారో వారి కొరకు ప్రత్యేక దీవెనలను ఆయన వాగ్ధానం చేశాడు (ప్రకటన 1:3).

**అన్వయము:** సర్వసృష్టికర్త, రాజులకురాజు, ప్రభువులకు ప్రభువు మనలను స్నేహితులుగా చేసుకొనుటకు, ఆయన భవిష్యత్ ప్రణాళికలను మనతో పంచుకోవాలనుకుంటున్నందుకు మనం ధన్యులం. *"దాసుడు తన యజమానుడు చేయుదానిని ఎరుగడు. గనుక ఇక మిమ్మును దాసులని పిలువక స్నేహితులని పిలుచుచున్నాను. ఎందుకనగా నేను నా తండ్రివలన వినిన సంగతులన్నిటిని మీకు తెలియజేసితిని" (యోహాను 15:15).* మన ప్రణాళికలను మనకు ప్రాముఖ్యలైన వారితో పంచుకొన్నట్లే, దేవుడు కూడా భవిష్యత్ ప్రణాళికలను మనతో పంచుకుంటాడు. మంచి స్నేహితుడైతే మన ప్రణాళికలను విని సంతోషిస్తాడు. ఆయన తన వాక్యంలో తన ప్రణాళికను మనతో పంచుకున్నప్పుడు మనం కూడా దేవుని స్నేహితులవలె విని సంతోషించాలి. ఏమి జరుగబోవుచున్నవో ఆయన వాటిని మనతో పంచుకున్నాడు. భవిష్యత్ గురించి దేవుడు మనతో ఏమి పంచుకోవాలనుకుంటున్నాడో వాటిని గ్రహించుటకు, ప్రశంషించుటకు ఈ గ్రంథం సహాయపడుతుంది. ఆయన నీతో ఏమిచెప్పబోవుచున్నాడో దానిని జాగ్రత్తగా వినుము.

# 2. భవిష్యత్ గురించిన దేవుని సంక్షిప్త వివరణ

మనం ఆయన స్నేహితులం గనుక భవిష్యత్‌కు గురించి ఆయన ప్రణాళికలను మనతో పంచుకోవాలనుకుంటున్నాడు (యోహాను 15:15). ఏదోను తోటలో ఆయన ఆదాము హవ్వల మాటలను వింటూ, వారు పాపం చేశాక, భవిష్యత్‌లో ఏమి జరుగబోవు చున్నదో సారాంశీకరించాడు. ''*... నీకును స్త్రీకిని నీ సంతానమునకును ఆమె సంతానమునకును వైరము కలుగజేసెదను. అది నిన్ను తలమీద కొట్టును, నీవు దానిని మడిమె మీద కొట్టుదువనెను"* (ఆది 3:15). సాతాను మరియు అతని అనుచరులకు మరియు దేవునికి మధ్య నిరంతరం సంఘర్షణ ఉండబోతుందని దేవుడు ముందే బయలుపరిచాడు. మెస్సీయా 'మడిమెమీద' సాతాను కొట్టగా, మెస్సీయా సాతాను తలమీద కొట్టి జయిస్తాడు. సిలువలో, సాతానుకు, దేవునికి మధ్య జరిగిన ఆఖరు పోరాటంలో ఈ విధంగా జరిగిపోయింది. ఏదోను తోటలో ఆరంభమైన యుద్ధం ఇంకా కొనుసాగుతుంది గాని చివరికి అంతిమ విజయం దేవునిదే. సాతాను దేవునిని ఓడించలేడు (1యోహాను 4:4).

పాత నిబంధన అంతటిలో దేవుడు తన ప్రజలకు తన సంకల్పాలను మరీ ఎక్కువగా బయలుపరిచాడు. ఎంతో సవివరంగా వారికి చెందిన అంతిమ విజయం కచ్చితంగా వారిదే అని ప్రోత్సాహించుటకు జ్ఞాపకం చేశాడు. అయితే వారు బబులోను చెరలో వున్నప్పుడు మరింత వివరంగా వారి భవిష్యత్‌ను దానియేలుకు వివరించాడు. రాబోయే ప్రవచనాలన్నియు ఈ నమూనా ప్రవచనం మీదనే ఆధారపడి వుంటాయి. అప్పటి నుండి నిత్యత్వం వరకు జరుగుబోయే వాటన్నింటి సారాంశం అది. దానియేలు 2,7,8 అధ్యాయాలలో నాలుగు ప్రపంచ సామ్రాజ్యాలు వస్తాయని దేవుడు సెలవిచ్చాడు. బబులోను, మాదీయ పారసీక, గ్రీకు మరియు రోమా. ఈ రోజున రోమాసామ్రాజ్యము లేకపోయినప్పటికీ, ప్రపంచంలోవున్న చాలా దేశాలు రోమా ప్రభుత్వ విధాలను, కొలతలను, ఆర్థిక సూత్రాలను, వేదాంతాన్ని మరియు సంస్కృతిని మరెన్నో విషయాలను పాటిస్తున్నాయి. కాబట్టి మనం మరొక రోమా సామ్రాజ్యపు కాలంలోనే ఉన్నాం, యేసు తిరిగి వచ్చేంతవరకు అలాగే ఉంటాం.

**బబులోను సామ్రాజ్యం:** మొదటి ప్రపంచ శక్తి, క్రీ.పూ. 606–539వరకు

పాలించింది. బబులోను ప్రతిమకు శిరస్సు (దాని 2:32, 38), సింహము, క్రూర మృగరాజు (దాని 7:4,12,17). శిరస్సు బబులోనుకు సూచిక, ప్రపంచంలో మొదటి సామ్రాజ్యము, జలప్రళయం అనంతరం ఆరంభమైంది (10:10), ఆ తరువాత అనేక రూపాలుగా మార్పుచెందింది. గాని మౌలికంగా ఒక్కటే. దానిలో కొంతభాగం నేటికి ఉనికిని కలిగి ఉంది (ప్రకటన 17,18 అధ్యాయాలను చూడుము).

శిరస్సు బంగారంతో చేయబడింది (దాని 2:32). బబులోను, 'బంగారు పట్టణం'గా పిలువబడెను (యెష 14:4; యిర్మీ 51:7). అంతేగాక, దారితప్పిన సంఘము బబులోనుగా పిలువబడెను. అది బంగారు మయం (ప్రక 18:16). బబులోనును బంగారంతో పోల్చడమైంది ఎందుకంటే బబులోను వారు విగ్రహాలకు, గోపురాలకు, దేవాలయాల అలంకరణకు ఎక్కువగా బంగారాన్ని వాడేవారు. బంగారం శుద్ధమైనది. నెబుకద్నెజర్ సంపూర్ణమైన అధికారాన్ని కలిగి ఉండెను (నూటికి నూరుశాతం).

బబులోను సింహంతో పోల్చబడింది, సింహము మృగరాజు బబులోను మొట్టమొదటి గొప్ప సామ్రాజ్యము. పక్షిరాజు రెక్కలు ఇదే విషయాన్ని సూచిస్తాయి. (దాని 7:4). సింహం బలం గలది, గర్జించేది, సాహసం గలది. అలాగే బబులోను సామ్రాజ్యము కూడాను. నెబుకద్నేజరు తనకు తానే సింహంగా పిలుచుకున్నాడు. (యిర్మీయా4:7). సింహము మృగాలన్నింటిలో హుందాతనం గలది కాని అది క్రూర మృగమే.

బబులోను పరిపాలిస్తున్న కాలంలోనే, భారతదేశంలో వేదాలు, ఉపనిషత్తులు వ్రాయబడినవి మరియు గ్రీకులో 'ఫేబుల్స్" ఏసోప్‌చే వ్రాయబడెను. బబులోను మొట్టమొదటి ప్రపంచ సామ్రాజ్యం గాని కొద్దికాలానికే దాని స్థానంలో మాదీయ పారసీక సామ్రాజ్యం అధికారంలోకి వచ్చింది.

**మాదీయ-పారసీక:** ఇవి వాస్తవానికి రెండు సంయుక్త సామ్రాజ్యాలు. క్రీ.పూ.539-331 వరకు పరిపాలించాయి. ఛాతితో పాటు రెండు భుజాలు వారి ద్వంద స్వభావాన్ని సూచిస్తాయి (దాని 2:32,39). అదే విధంగా 2 కొమ్ములుగల పొట్టేలు (దాని 8:37,20). మాదీయుల బలం ఎలుగు బంటిచే చూపించబడింది. (దాని 7:5,12,17). అది ఒక పార్శ్వము మీద పడుకొనినది. రెండు కొమ్ములుతో ఒకటి ఎత్తుగా ఉన్నది ఒకటి చిన్నది, ఒకటి బలమైనది. ఒకటి కొంచెం

బలహీనమైనదని సూచిస్తున్నాయి (దాని 8:3).

వెండి: (దాని 2:32) ప్రాచీన ప్రపంచంలో, డబ్బుకు పర్యాయపదం వెండి. మాదీయులు, పారసీకులు వ్యాపార లావాదేవుల మీద ఎక్కువ శ్రద్ధ నిలిపారు. వారి విలువను, అభిలాషను డబ్బును సంపాదించుకొనుటలో చూపించేవారు. బంగారంతో పోల్చితే వెండి కొంచెం తక్కువ విలువ గలది. బబులోను సామ్రాజ్యంతో పోల్చితే మాదీయ పారసీక సామ్రాజ్యం విలువ తక్కువది – వారి పాలకులు, ప్రభుత్వ విధానాలు, వ్యవస్థ, నైతికత, అంతరంగిక ఐక్యత, వార సాధించిన ఘనతలు.

ఈ సామ్రాజ్యాన్ని వర్ణించుటకు ఎలుగుబంటిని కూడ వాడారు (దాని 7:5). సింహం తరువాత అంతటి బలంగల క్రూర జంతువు ఎలుగుబంటి. అయితే సింహం అంతటి గంభీరత్వాన్ని, చురుకుధనాన్ని, ఎలుగుబంటి కలిగిఉండదు. ఎలుగుబంటివలె మాదీయపారసీక సామ్రాజ్యం బలం కలిగి గర్జించేదిగాని అంతటి ఠీవిని ప్రదర్శించేది కాదు. ఇక్కడ మరో జంతువు కూడా పేర్కొనబడింది. పొట్టేలు బలంగలదే గాని, మృగాలను జయించే బలం దీనికి లేదు. కొమ్ములతో శత్రువులను చీల్చి చెండాడ గలదు.

మాదీయులు, పారసీకులు పరిపాలిస్తున్న కాలంలో చైనాదేశంలో కనుఫ్యూసియస్ జీవించెను. సోక్రటీసు, ప్లాటో, యురిపిడ్స్ గ్రీకుదేశంలో జన్మించిరి. ఆ కాలంలోనే పార్థినోమ్ కట్టబడింది. సంస్కృతం భారతదేశం అంతట వ్యాప్తి చెందెను. మహాభారతం ఈ కాలంలోనే వ్రాయబడింది. బౌద్ధమతాన్ని స్థాపించిన గౌతమ బుద్ధుడు, సిద్ధార్థ ఈ కాలంలోనే జన్మించెను.

**గ్రీకు:** క్రీ.పూ. 331–70 వరకు, అలెగ్జాండర్ ది గ్రేట్ ప్రపంచాన్ని జయించాడు (దాని. 8:5–8లో మేక). గ్రీకు సామ్రాజ్యంలో ఎక్కువగా ఇత్తడి సామాగ్రిని యుద్ధాయుధాలుగా వాడేవారు. ఇత్తడి గణ గణ మ్రోగుతుంది, గ్రీకు వారు వాక్చాతుర్యం గల వారు గనుక వారిని పోల్చుటకు అది సరిపోయింది.

ఉదరము, తొడలు –గ్రీకులు ఒకటిగా ఆరంభిస్తారు గాని విడిపోతారు, ఎన్నడు కలువరు అని సూచిస్తాయి (దాని 2:32,39). అలెగ్జాండర్ తన సామ్రాజ్యన్ని తన నలుగురు జనరల్స్‌కు నాలుగు భాగాలుగా విభజించాడు. గాని వాటిలో ఐగుప్తు, సిరియా ఆధిక్యతను చాటుకున్నాయి.

చిరతపులి : నక్కి నక్కి ఉంటుంది గాని క్రూరమైనది (దాని 7:6). చాలా చిన్నది గాని చరుకైనది. గ్రీకువారు సాధువుగా కనబడతారు గాని యుక్తి పరులు. నాలుగు తలలు, నాలుగు రెక్కలవలె అలెగ్జాండర్ నాలుగు సామ్రాజ్యాల ఎంత వేగంగా ఉంటాయో సూచిస్తాయి. వారు ప్రపంచం మొత్తాన్ని జయించారు.

పొట్టేలు కంటే మేకయే బలం గలది, ఎక్కువ కాలం జీవిస్తుంది (దాని 8:5–8,21). అది ఎంతో చురుకైనది. గ్రీకుసైన్యం యొక్క చురుకుదనానికి సూచిక అది. గొప్ప కొమ్ము (అలెగ్జాండర్ ది గ్రేటుకు సూచిక) దాని స్థానంలో నాలుగు చిన్న కొమ్ములు అనగా అతని జనరల్స్, నాలుగు రాజ్యాలకు సూచిక. గ్రీకుల కాలంలో చైనాలో హాన్ రాజ్యం ఉండెను. భారతదేశంలో రామాయణం వ్రాయబడింది. పంజాబ్ వరకు అలెగ్జాండర్ సైన్యాన్ని నడిపించెను. తరువాత అశోకుడు ఆసియా భూభాగాన్ని ఐక్యం చేశాడు.


**రోమా సామ్రాజ్యం** : గ్రీకు సామ్రాజ్యాన్ని రోమా సామ్రాజ్యము జయించింది. (క్రీ.పూ. 70 నుండి నేటి వరకు) రెండుకాళ్లు ఇనుముతో చేసినవి (దాని 2:33,40–43). ఇనుము గట్టి మూలకం గాని ఇత్తడి కంటే తక్కువ స్థాయి గలది. రోమా సామ్రాజ్యం కూడా చాలా గట్టిదే, దానిక్రింద సమస్తాన్ని అణచివేసింది గాని ఇనుముతో పోల్చితే అంత విలువైనది కాదు. ఇంతకు ముందున్న సామ్రాజ్యాల కంటె రోమా సామ్రాజ్యం అంత మన్నికగలది కాదు, దానికి మట్టి కలుపబడింది (దాని2:33, 41–42). అందువలన స్థిరత్వాన్ని కోల్పోయింది. అందుకే రోమా సామ్రాజ్యం ఇంతకు ముందున్న సామ్రాజ్యాలకంటె బలహీనమైనది. 10 వేళ్ళు, చివరిరోజుల్లో 10 రాజ్యాల సమ్మేళనానికి సూచిక. పాదములు స్థిరంగా ఉన్నవి (దాని 2:42–43) గాని తేలికగా విరిగి పోగలవు. రాజ్యము తేలికగా కూల ద్రోయబడే అవకాశం ఉంది. మహాశ్రమల అనంతరం యేసు రెండవ రాకడ సమయంలో ఆ సామ్రాజ్యం కూలద్రోయబడును. ఇంకా మనము రోమా సామ్రాజ్యం ప్రభువు క్రిందే జీవిస్తున్నాం. అనగా వారి ప్రభుత్వ నమూనానే మనం అనుసరిస్తున్నాము, వారి వ్యాపారం పద్ధతులు, గణితం, సంస్కృతి, ఇప్పటికి ఐరోపాలోను, అమెరికాలోను, ఇతర ప్రపంచ దేశాలలో మనకు కనిపిస్తాయి.

రోమా సామ్రాజ్యం ఒక మృగములో పోల్చబడింది (దాని 7:7–25). ఇది అన్ని జంతువులకంటే క్రూరమైనది. 10 కొమ్ములు 10 వేళ్లులాగా 10 విభాగాలు కలిగిన దేశాన్ని సూచిస్తున్నాయి. అంతియొకయ ఎఫిఫానీస్ అధికారంలోకి వచ్చినప్పుడు

(దాని 8:23-27, 11:21-35). అతడు దుష్టత్వానికి, క్రీస్తు విరోధికి సూచనగా ఉన్నాడు. చివరి దినాలలో రోమా సామ్రాజ్యంనుండి వచ్చే క్రీస్తు విరోధిని చిన్న కొమ్ము సూచిస్తుంది (దాని 7:24,25; 8:23-26). శ్రమలను గురించి ధ్యానించేటప్పుడు క్రీస్తు విరోధిని గురించి వివరంగా ధ్యానిద్దాం.

**అన్వయము:** దానియేలు గ్రంథం 9,10,11 అధ్యాయంలో వ్రాయబడిన ప్రవచనాలన్నియు సంపూర్ణంగా నెరవేరినవి. కొన్ని వందల సంవత్సరాల క్రితమే ప్రవచించబడిన ప్రవచనాలు ఇవి. అవి జరగక ముందు వందల సంవత్సరాల క్రితమే అవి వ్రాయబడినవని మృత సముద్రపు ప్రతులు ఘోషిస్తున్నాయి. బైబిలు ఎంత కచ్చితమైనదో ఈ నెరవేరిన ప్రచనాలు దృవీకరిస్తున్నాయి. మన శత్రువు ఈ విషయాలను బట్టి మన మనసులో సందేహాన్ని నాటవచ్చును గాని బైబిలు దైవప్రేరితం అని కచ్చితంగా తెలియజేసే ఋజువులు మనకు పుష్కలంగా ఉన్నవి. బైబిలు నిజంగా ఒక విశేషమైన గ్రంథం, దీని మీద మనం ఆధారపడవచ్చును. కాబట్టి, బైబిలు చెప్పేవాటన్నింటిని, భవిష్యత్తులో జరుగబోవు వాటితో సహా నేర్చుకోవలసిన ఆవశ్యకత ఉంది.

**పటము 2: దానియేలు 2,7,8 అధ్యాయాలలోని నాలుగు ప్రపంచ రాజ్యాలు**




# 3. దానియేలు 9వ అధ్యాయంలో డెబ్బై- 70 యేండ్ల కాలం

ప్రవచించిన విధంగానే డెబ్బైఏండ్ల చెర ముగింపు కావొస్తుంది. ఈ ప్రవచనాన్ని ఎరిగిన దానియేలు, తరువాత ఏమి జరుగును అని అడిగాడు (దాని 9:1–23). డెబ్బై ఏండ్ల చెర అనంతరం ఏడు వారములు ఆరంభమగును (అది 20:17) అనగా ఇశ్రాయేలీయుల భవిష్యత్తు 490 ఏండ్లకాలం ఉండును (దాని 9:24–27). *"...తిరుగుబాటును మాన్పుటకును, పాపమును నివారణ చేయుటకును, దోషము నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయుటకును, యుగాంతము వరకు ఉండునట్లు నీతిని బయలుపరచుటకును, దర్శనమును ప్రవచనమును ముద్రించుటకును, అతి పరిశుద్ధ స్థలమును అభిషేకరించుటకును నీ జనమునకును పరిశుద్ధ పట్టణమునకును డెబ్బది వారములు విధింపబడెను. యెరూషలేమును మరల కట్టించవలెనని ఆజ్ఞ బయలుదేరిన సమయము మొదలుకొని అభిషిక్తుడగు అధిపతి వచ్చువరకు ఏడు వారములు పట్టవచ్చునని స్పష్టముగా గ్రహించుము. అరువది రెండు వారములు తొందరగల సమయములందు, పట్టణపు రాచ వీధులును కందకములును మరల కట్టబడును. ఈ అరువది రెండు వారములు జరిగిన పిమ్మట ఏమియు లేకుండ అభిషిక్తుడు నిర్మూలము చేయబడును. రాబోయే రాజు యొక్క ప్రజలు పవిత్ర పట్టణమును పరిశుద్ధ ఆలయమును నశింపజేయుదురు. కాని అంతము హఠాత్తుగా వచ్చును మరియు యుద్ధకాలాంతము వరకు నాశనము జరుగనని నిర్ణయించబడెను"* (దాని 9:24–26).

సంఖ్యలు, రంగులు, వస్తువులు బైబిలులో తరచుగా సాదృశ్యతకు ప్రాముఖ్యతను కలిగి ఉంటాయి. ఏడు అనే సంఖ్య బైబిలులో ఎక్కువ సార్లు వాడబడింది (600 సార్లు). ఏడు అనే సంఖ్య పరిపూర్ణతకు చిహ్నం (ఆది 2:2–3; లేవీ 13:5–6) ప్రకటన గ్రంథంలో ఏడు అంశాలు ఏడుసార్లు పేర్కొనబడినది (ఏడు సంఘాలు, ఏడు ముద్రలు, ఏడు బూరలు, ఏడు పాత్రలు మున్నగున్నవి). ఏడు ఏడు సార్లు ప్రాముఖ్యతను తీవ్రతరం చేస్తాయి (7×7=49,లేవీ 23:15; 25:8), ఏడు రెట్లు (10×7=70 ఆది 50:3; దాని 9:21; కీర్త 90:10). కాబట్టి 490 సంపూర్ణతకు చిహ్నం (7×7=49) తన ప్రజలలో పనిసంపూర్ణతను సూచించుటకు దేవుడు 490

సంఖ్యను వాడుకున్నాడు. మూడు అనే సంఖ్య దేవునికి సాదృశ్యం (త్రిత్వము). కాబట్టి దేవుని సార్వభౌమాధికారానికి సూచిక మూడు 490 ఏండ్ల కాలం.

ఈ మూడు 490లో ఒకటి యూదులు కనానుకు వెళ్లినప్పటి నుండి క్రీ.పూ.1586) యూదుల రాజ్యం స్థాపించినప్పటి వరకు క్రీ.పూ.1096. ఇదెప్పుడు జరిగిందంటే యెహోషువ, న్యాయాధిపతులకాలంలో. రెండవ 490 ఏండ్లకాలం క్రీ.పూ.1096 రాజ్యస్థాపన నుండి యూదులు చెరగొనిపోబడినంత వరకు క్రీ.శ.606. ఇందులో సౌలు, దావీదు, సొలోమోను మరియు ఇతర రాజుల కాలాలు ఇమిడివున్నవి. మూడవ 490 యేండ్ల కాలం, బబులోను నుండి తిరిగిరావడంతో ప్రారంభమై మహిమలో మెస్సీయా వచ్చే వరకు.




**ప్రవచనము:** దానియేలు 9:24–27
70 7–ఏండ్లు 'హెప్టాడ్' – = 490 ఏండ్లు
మొదటి 69×7 వారాలు = 483 ఏండ్లు
చాంద్రమాసం ప్రకారం సంవత్సరానికి
360 రోజులకు (ఎస్తేరు 1:4; ప్రకటన 12:6)
360×483=1,73,880 రోజులు

**నెరవేర్పు:** 12, మార్చ్ క్రీ.పూ 445
నుండి (నెహెమ్యా 2 :1–8)
ముగింపు ఏప్రిల్ 12 క్రీ॥శ॥32 (జెకర్యా 9:9;
మత్తయి 28:1–11
వరకు=476ఏండ్లు (478×365=1,73,740
+లీపు సం.రాల రోజులు =116
+మార్చ్ 14 నుండి ఏప్రిల్ 6 వరకు =24
రోజులు. మొత్తం =1,73,880 రోజులు

**పటము 3: దానియేలు 9 అధ్యాయంలోని 70– 7 ఏండ్లు**


ఈ ఆఖరు 490 సంవత్సరాలకాలం ప్రవచించబడింది. యెరూషలేములో దేవాలయాన్ని తిరిగి నిర్మించుటకు విడుదలైన శాసనంతో ఆరంభమైంది. ఇది మార్చి 14, క్రీ.పూ.445లో జరిగింది (నెహెమ్యా 2:1–8). ఈ 7 ఏండ్లకాలంలో మొదటి 69 లేదా 483 ఏండ్లుకాలం అభిషిక్తుడు నిర్మూలము చేయబడువరకు అనగా ఏప్రిల్ 6, క్రీ.శ.32 వరకు. ఈ రోజునే మట్టలాది వారం అంటాం. ఆ రోజున యేసు బహిరంగంగా తనకు తాను మెస్సీయాగా, రాజుగా ప్రజలకు

సమర్పించుకున్నాడు గాని ప్రజలు ఆయనను తిరస్కరించారు (జెకర్యా 9:9; మత్త 21:1-11, లూకా 19:28-40).

క్రీ.పూ.445, మార్చ్ 14 నుండి క్రీ.శ.32, ఏప్రిల్ 6, వరకు ఖచ్చితంగా 483 ఏండ్లు. ఆ కాలంలో 360 రోజులకు ఒక సంవత్సరం 12 మాసాలకు, 30 రోజులకు ఒక మాసం (ఎస్తేరు 1:4). మహాశ్రమల కాలంలో కూడా ఇదే కాల కొలత ఉంటుంది (ప్రకటన 12:6; 31/2 సంవత్సరాలు అనగా 1260 రోజులు, అనగా సంవత్సరం అంటే 360 రోజులు).

ఆ విధంగా 360 రోజుల లెక్క ప్రకారం సంవత్సరం అంటే 365 రోజులు అనగా 476 × 365= 173, 740 రోజులు దీనికి 116 లీఫ్ సంవత్సరాలను కలపండి - మార్చ్ 14 నుండి ఏప్రిల్ 6 వరకు 24 రోజులు కలిపితే 173880 సంవత్సరాలు వస్తుంది, ప్రవచించినట్లుగా!


మొదటి 69 'సప్తాలు' అక్షరార్థంగా నెరవేరినవి గనుక రెండవ 69 'సప్తాలు' లు కూడా నెరవేరుతాయి. ఇది భవిష్యత్‌కు సంబంధించింది. రాబోయే పాలకుడు, క్రీస్తు విరోధి రాకతో ఆరంభమగును (దాని 9:26). అతడు ఇశ్రాయేలుతో ఏడు సంవత్సరాల శాంతి ఒప్పందాన్ని కుదుర్చుకుంటాడు గాని మధ్యలోనే ఉల్లంఘిస్తాడు (దాని 9:26-27). అతడు అంతియొకయు ఎఫపానీలాంటివాడు (దాని 8:9-14) గాని అంతకంటె దుర్మార్గుడు (దాని 11:36-45). అతడు యెరూషలేము పట్టణాన్ని మరియు పరిశుద్ధ దేవాలయాన్ని నాశనం చేస్తాడు (దాని 9:20). ఇవి భవిష్యత్‌లో జరుగును.




**పటము 4- దానియేలు 70-7 సంవత్సరాలు మరియు యేసు రాకడ**

ఆ విధంగా మనమిప్పుడు 69, 70వ వారం మధ్యలో జీవిస్తున్నాం. మెస్సీయాను (యేసును) వారు తిరస్కరించినందుకు దేవుడు ఇశ్రాయేలీయులను ప్రక్కకుపెట్టాడు. యూదులు చెల్లాచెదరైపోతారని ప్రవచించబడింది (ద్వి.తీ 28:64, లేవీ 26:33) ఆ ప్రాంతం అంతా శిథిలావస్థకు చేరుకుంటుంది( లేవీ 26:33; ద్వితీ 29:22–33). యూదులు హింసింపబడతారు (ద్వితీ 28:65). అయితే వారు సంరక్షింపబడతారు (యెష 66:22; 49:15–16; యిర్మీయా 30:11; 31 :35–37 వారు ఆధ్యాత్మికంగా అంధత్వాన్ని కలిగి ఉంటారు (యెషయా 6:9–10). ఇది యెరూషలేము దేవాలయం కూల్చబడుటతో ఆరంభమైంది, క్రీ.శ.70లో.

ఈ క్రింద ఇవ్వబడిన పట్టిక దానియేలు 2,7,9 అధ్యాయాలలో ప్రవచించబడినట్లుగా, 70–7 ఏండ్ల కాలాన్ని దానియేలు 9లో పేర్కొనబడిన ప్రపంచ సామ్రాజ్యాల కాలాన్ని వివరిస్తుంది.




**పటము 5– దానియేలు 2,7,8 లో 70–7 ఏండ్ల కాలంలో నాలుగు సామ్రాజ్యాలు**

**అన్వయం :** ప్రతిరోజు జరుగుబోయే నిర్దిష్టమైన సంఘటనలు దేవునికి తెలుసు, వాటిని ఆయన ప్రవచించగలడు. దానిని బట్టి ఆయనకు భవిష్యత్ గురించి ఎంత జ్ఞానాన్ని కలిగి ఉన్నాడో తెలుసుకోగలం. అంతేగాక భవిష్యత్ ఆయన నియంత్రణలోనే ఉంటుంది. ఆయన ప్రవచించినట్లే సమస్తం జరుగుచున్నవి. ఆయన ప్రపంచ

సంఘటనలను నియంత్రించి ఏవి ఎప్పుడు ఎలా జరగాలో నిర్దేశిస్తాడు. ఆయన దేశాల విషయంలో చేస్తున్నట్లే వ్యక్తిగత మనుష్యుల విషయాలో మన జీవితంలో కూడా చేస్తాడు”

నీ జీవితాన్ని ఆయనే నియంత్రిచుచున్నాడని గ్రహించుము. సమస్తం ఆయన ప్రణాళిక చొప్పుననే జరుగుచున్నవి. నీ జీవితంలో నీవనుకున్నట్లు జరుగకపోవచ్చునుగాని ఆయన నియంత్రణలో కొనసాగుచున్నది గనుక నీవు భయపడాల్సిన అవసరం లేదు. పేర్కొనబడిన విషయాలన్నిటిని ఆయన కిష్టం వచ్చినట్టు నెరవేర్చుతుండగా నీ జీవితంలో కూడా సమస్తం సమకూడి మేలే జరుగుచున్నవని ఎరిగి నిశ్చింతగా ఉండుము.

# 4. మెస్సీయా మొదటి రాకడ

దేవుడు ప్రణాళికలో అతి ప్రాముఖ్యమైన భాగం ఏదనగా మెస్సీయాగా ఆయన భూమిమీదికి ఎప్పుడు వస్తాడు అన్నది. ఆ విషయాన్ని దేవుడు చాలా స్పష్టంగా బయలుపరిచాడు. అది ఏదేను తోటలో మొదటిసారి చెప్పబడింది (ఆది 3:14-15) ఏనోకుకు అది పునరుద్ఘాటించబడింది (యూదా 14-16వ), యోబుకు (యోబు 19:25-26), దావీదుకు (కీర్తనలు 2:4-6), యెషయాకు (యెషయా 9:6-7), మీకాకు (మీకా 5:2) మరియు ఇతరులకు. ఈ ప్రవచనాల నెరవేర్పుకు ఇదే అదును అని యేసు రోజుల్లో యూదులకు తెలుసు (మత్తయి 11:23; లూకా 7:19).

క్రీ.పూ. 5 కాలంలో దేవుడు పరలోకాన్ని విడిచి భూమి మీద జీవించుటకు వచ్చెను (మత్తయి 1:20-23). జీవితం సుఖమయంచేసే దైవత్వంలో ఆ భాగాన్ని ప్రక్కనపెట్టి మనలాగా ఒక మానవునిగా అనేక సమస్యలను ఎదుర్కొన్నాడు (ఫిలిప్పీ 2:6-8). అయినా ఆయన దేవుడే. గాని మానవునిగా మనం ఎదుర్కొన్న సమస్యలను, ఇబ్బందులను అనుభవించాడు (హెబ్రీ 2:17-18; 4:15). మెస్సీయా మొదటి రాకడ గురించిన ప్రవచనాలన్నింటిని యూదులు స్పష్టంగా తమకు తామే గుర్తించారు. నజరేతువాడైన యేసులో ఇవన్నియు అక్షరార్థంగాను, సంపూర్ణంగాను నెరవేరెను. ఆయన మెస్సీయా అని , నిస్సందేహంగా మెస్సీయా అని నిరూపించాయి. సంంధించిన ఈ క్రింది మెస్సీయాకు 61 పాతనిబంధన ప్రవచనాలు వాటితో పాటు నూతన నిబంధన నెరవేర్పుల పట్టికను ఇస్తున్నాం.

1. స్త్రీ సంతానము : ఆది 3:15; గలతీ 4:4; మత్త 1:20
2. కన్య గర్భమున జన్మించెను: యెష 7:14; మత్త 1:18,24,25; లూకా 1:26-35
3. దేవుని కుమారుడు: కీర్త 2:7 (1 దిన 17:11-14; 2 సమూ 7:12-16); మత్త 3:17; 16:16; మార్కు 9:7; లూకా 9:35)
4. అబ్రాహాము సంతానము : ఆది 22:18 (12:2-3); మత్త 1:1; గలతి 3:16.

5. ఇస్సాకు కుమారుడు : ఆది 21:12; లూకా 3:23, 34, మత్తయి 1:2).

6. యాకోబు కుమారుడు : (సంఖ్య 24:17); ఆది 35:104; లూకా 3:23, 34 (మత్త 1:2; లూకా 1:33).

7. యూదా గోత్రము :ఆది 49:10; లూకా 3:23,33, మత్తయి 1:2; హెబ్రీ 7:14)

8. యెష్షయా వంశానికి చెందినవాడు : యెష 11:110, లూకా 3–23; 32 (మత్త 1:6).

9. దావీదు గృహము : యిర్మీ 23:5; (2 సమూ 7:12–16; కీర్త 132:11). లూకా 3:23,31 (మత్తయి 1:1; 9:27)

10. బత్లెహేములో జననం: మీ.కా 5:2; మత్తయి 2:1 (యోహాను 7:42; మత్త 2:48; లూకా 2:4–7.

11. బహుమతులిచ్చిరి : కీర్తన 72:10 (యెష 60:6); మత్త 2:1,11

12. హేరోదు పసిపిల్లలను చంపుట : యిర్మియా 31:15; మత్తయి 2:16

13. ఆయన పూర్వంనుండే ఉన్నాడు : మీ.కా 5:2(యెష 9:6–7; కీర్తన 102:25) కొలొ 1:17 (యోహా 1:1–2); 8:58; ప్రకటన 117)

14. ఆయన ప్రభువు అని పిలువబడతాడు : కీర్తన 110:1 (యిర్మియా 23:6); లూకా 2:11; 20:41–44)

15. ఇమ్మానుయేలు : దేవుడు మనకు తోడు : యెష 7:14; మత్తయి 1:23; లూకా 7:16).

16. ఆయన ప్రవక్త : ద్వితి 18:18; మత్త 21:11 (లూకా 7:16; యోహాను 4:19; 6:14; 7:4.

17. ఆయన యాజకుడు : కీర్తనలు110:4; హెబ్రీ 3:1–5:56

18. ఆయన న్యాయాధిపతి : యెష 33:22, యోహా 5:30; 2 తిమో 4:1

19. ఆయన రాజు : కీర్తనలు 2:6 (జెక్యా 9:9; యిరీ 23:5); మత్తయి 27:37;

21:5 ;యె 18:33-38)

20. పరిశుద్ధాత్మ ప్రత్యేక అభిషేకం : యెషయా 11:2; మత్తయి 3:16-17; 12:17-21 (మార్కు 1:10-11)

21. ఆయనకు దేవునిపట్ల ఆసక్తి: కీర్తనలు 69:9; యోహాను 2:15-17

22. దూత ముందుగా పంపబడతాడు : యెష 40:3; మత్త 3:1-2; 3:3; 11:10.

23. గలిలయులో పరిచర్య ప్రారంభమగును : యెష 9:1; మత్త 4:12,13,17

24. అద్భుతాల పరిచర్య : యెష 35:5; 32:3-4; మత్త 9:32; 33,35; 11:4-6 (యోహా 5:5-9).

25. ఉపమానాల బోధకుడు : కీర్తనలు 78:2; మత్తయి 13:34.

26. దేవాలయంలో ప్రవేశించాల్సి ఉంది : మలాకీ 3:1; మత్త 21:12

27. గాడిదమీద యెరూషలేము ప్రవేశించాల్సి వుంది : జెక్యా 9:9; లూకా 19:35-37 (మత్తయి 21:611).

28. యూదులకు 'అడ్డురాయి': కీర్త 118:22 (యెష 8:14; 28:16); 1 పేతురు 2:7) రోమా 9:32-33

29. అన్యజనులకు 'వెలుగు' : యెషయా 60-3; 49:6; అపొ.కా. 13:47,48; 26:22; 28

30. స్నేహితునిచే అప్పగింపబడుతాడు : కీర్తనలు 41:9; 55:12-14; మత్త 10:4; 26-49-50; యోహాను 13:21)

31. ముప్పది వెండి నాణెములకు అమ్మబడెను : జెకర్యా 11:12; మత్తయి 26:15; 27:3

32. దేవుని ఇంటిలో డబ్బు విసిరిపారేయుట : జెకర్యా 11:1, మత్తయి 27:5

33. కుమ్మరివాని పొలమునకు వెల చెల్లించబడింది : జెకార్య 11:13; మత్తయి 27:7

34. ఆయన శిష్యులచే తృణీకరించబడెను : జెకర్యా 13:7; మార్కు 14-50 (మత్త 26:3; మార్కు 14:2).

35. అబద్ధసాక్ష్యులచే నిందించబడెను: కీర్త 35:11; మత్తయ 26:59-61

36. నిందించువారియెదుట మౌనిగా ఉండెను : యెష 53:7; మత్త 27:12-19

37. గాయపరచబడెను, నలుగగొట్టబడెను : యెష 53:5 (జెకర్యా 13:6); మత్తయి 27:26

38. మొఖం మీద కొట్టబడెను, ఉమ్మివేయబడెను: యెష 50:6 (మీకా 5:1), మత్త 26:67 (లూకా 22:63)

39. అపహాస్యం చేయబడెను : కీర్త 22:7,8; మత్త 28:31

40. సిలువ మీద మోపబడెను : కీర్త 109:24-25; యోహా 19:17; లూకా 23:26; మత్త 27:31-32.

41. చేతులు, పాదాలు మేకులలో దిగగొట్టబడినవి : కీర్త 22:16; (జెకర్యా 12:10); లూకా 23-33 (యోహా 20:25).

42. దొంగలతో సిలువ వేయబడెను: యెష 53:12; మత్త 27:38 (మార్కు 15:27,28)

43. తనను హింసించువారి కొరకు విజ్ఞాపన చేసెను : యెష 53:12; లూకా 23:34.

44. తన స్వజనులచే తిరస్కరించబడెను : యెష 53:3 (కీర్త 69:8; 118:22) యోహాను 7:5,48; 1:11(మత్త 21:42,43)

45. హేతువు లేకుండా ద్వేషింపబడెను : కీర్త 69:4 (యెష 49:7); యో 15:25.

46. స్నేహితులు ఆయనను విడిచివెళ్లిరి : కీర్త 38:11; లూకా 23:49, (మార్కు 15:40; మత్త 27:55-56.

47. ప్రజలు తమ తలలను ఊపారు : కీర్తన 109:25; 22:7; మత్త 27:39.

48. వింతగా చూచారు : కీర్త 22:17; లూకా 23:35

49. ఆయన వస్త్రము పంచుకొనిరి, చీట్లువేసిరి: కీర్త 22:18; మో19:

50. దప్పిగొనెను : కీర్తనలు 69:21; 22:15; యోహా 19:23-24.

51. చేదు చిరకను అందించిరి : కీర్తనలు 69:21; మత్త 27:34.

52. చేయి విడిచితివని రోధించెను : కీర్తనలు 22:1, మత్తయి 26:46.

53. తన్నుతాను దేవునికి అర్పించుకొనెను : కీర్తనలు 31:5; లూకా 23:46

54. ఎముకలు విరుగగొట్టబడలేదు :కీర్తనలు 34:20; యోహా 19:33.

55. హృదయము బ్రద్దలైంది : కీర్తనలు : 22:14; యోహా 19:34

56. ఆయన ప్రక్కలో బల్లెము దూర్చబడెను : జెకర్యా 12:10; యోహా 19:34

57. ఆ భూభాగమంతయు చీకటి కమ్మెను : ఆమోసు 8:; మ్త 27:45

58. ధనవంతుని సమాధిలో పాతిపెట్టబడెను: యెష 53:9, మత్తయి 27:57-60.

59. పునరుత్థానం : కీర్తనలు 16:10; 0:3; 41:10; 118:17 (హోషేయా 6:2). అ.కా. 2:31 (లూకా 24:46; మార్కు 10:10).

60. ఆరోహణము: కీర్తనలు 68:18; అపో.కా. 1:9

61. దేవుని కుడి పార్శ్యమున కూర్చున్నాడు : కీర్తనలు 110:1; హెబ్రీ 1:3(మార్కు 10:19); అ.కా. 2:34-35.

వీటన్నిటిని నెరవేర్చుటకు ఈ లోకంలో కేవలం ఒక యేసుకు తప్ప ఎవరికి సాధ్యం కాలేదు. యెరూషలేము క్రీ.శ. 70లో నాశనం చేయబడినప్పుడు యూదుల గోత్రలవారి నమోదులు కూడా ధ్వంసమైయ్యాయి. పైన పేర్కొనిన ప్రవచనాలన్నియు యేసు ద్వారా నెరవేర్చబడుట బైబిలు దేవుని వాక్యమని, యేసు దేవుడని నిరూపిస్తున్నాయి.


తాను మెస్సీయాగా నిరూపించుకొనుటకు అన్ని రకాల ఋజువులు యేసు కనబరచినప్పటికీ యూదా జాతి మొత్తం ఆయను తిరస్కరించెను (మత్తయి 21:4-17). అదే విధంగా ప్రవచించిన ప్రకారం మానవాళి పాపక్షమాపణ నిమిత్తం సిలువ మరణం పొందెను (కీర్తన 22; యెషయా 53; 1 పేతురు 2:24). ఆయన పునరుత్థానం

గూడా ముందే ప్రవచించబడింది (కీర్తనలు 16:18-11; 49-15; 40-1-4; 22:25-27; 110:1; యెష 53:10). తాను సిలువేయబడి ముగించి సమాధి చేయబడి తిరిగి లేతునని యేసు తానే ప్రవచించెను (మార్కు 8:3; 9:30-32; 10:32-34; యోహా 10:18). సిలువ మీదే సాతాను బలం నిర్వీర్యం చేబడెను. తల చిదిమివేయబడెను (ఆది 3:15). వెయ్యేండ్ల తరువాతగాని సాతాను ఆఖరు తీర్పుకు గురికాకుండ అతని నిత్యశిక్ష సిలువమీదే నిర్ధారణ ఆయెను సిలువవేయబడి చనిపోయి సమాధి చేయబడి తిరిగి లేచిన తరువాత ఆరోహణ మౌతానని యేసు ప్రవచించెను (మార్కు 16:19; లూకా 24:5; అ.కా. 1:9). యేసు ఇప్పుడు విజ్ఞాపనకర్తగా మధ్యవర్తిగా పరలోకంలో తండ్రి కుడి పార్శ్యమున ఆసీనుడైయున్నాడు (అ.కా. 7:55; 9:3-5, 22-:6-8; 26:13-15; ఎఫె 2:6; హెబ్రీ 1:3; 8:1; 10:12; 12:12; కొలస్సీ 3:1; ప్రకటన 1:1-18)

యేసు మొదటి రాకడ సమయంలో అనేక నిర్దిష్టమైన ప్రవచనాలు నెరవేరినట్లుగానే రెండవ రాకడలో కూడా నెరవేరబోతున్నాయి. మొదటిది చెప్పినట్లుగానే నెరవేరినవి అదే విధంగా రెండవ రాకడ విషయాలు కూడా నెరవేరుతాయి.

**అన్వయము :** యేసుకు ఏమి జరుగబోవునో దేవునికి ముందే తెలుసు. ఆయన తిరస్కరించబడి, సిలువ వేయబడుట దేవునికి ఆశ్చర్యం కల్గించలేదు. తన సంకల్పాన్ని మార్చుకునేలా చేయలేదు. అలా జరగాలనే ఆయన ప్రణాళిక వేసెను. వీటన్నింటిని పాత నిబంధనలో ప్రవచించెను. యేసు మెస్సీయాయని మనం ఎరుగునట్లు ఆయన ప్రణాళిక సంకల్పాన్ని ఎరుగునట్లు లేకపోతే యేసుకు జరిగినవన్ని పొరపాట్లే అని భావించే అవకాశం ఉంది. దానియేలు 2,7,9 అధ్యాయాలలో ప్రవచించబడినట్లుగా, మనం ఎదుర్కొనే బాధలు, ఇబ్బందులు పొరపాట్లు అని, దేవుని ప్రమేయం లేనివని భావిస్తాం.

# 5. ప్రస్తుత సంఘ యుగము (కృపాకాలం)




**పటము 6: ప్రస్తుత సంఘ యుగం**

వారు మెస్సీయాను తిరస్కరించారు గనుక ఇశ్రాయేలును తాత్కాలికంగా ప్రక్కనపెట్టాడు దేవుడు, ఇప్పుడు ఆయన దృష్టి అంతయు విశ్వాసుల నూతన శరీరమైన సంఘంపై నిలిపాడు. 68, 70 వారాల వివరణ, దానియేలు 9లో ఇవ్వబడినదానికి ఇది దృష్టాంతము. యూదులు ఉన్నట్లుగా మనము ధర్మశాస్త్రము క్రిందలేము గాని కృప క్రింద ఉన్నాం, ఆ విధంగా ప్రవచనం నెరవేరింది (యిర్మీయా 31:3; లూకా 22:20; హెబ్రీ 8:8; 9:15; 12:24).

అయినప్పటికీ, యూదా జాతి ప్రక్కన పెట్టబడినా వారు వ్యక్తులుగా రక్షణ నిమిత్తం యేసునొద్దకు రావచ్చును. అలాగు చాలామంది వస్తున్నారు. ఒక రోజున జాతి పునరుద్ధరించబడుతుంది. మరియు వారు దేవుని కార్యక్రమానికి కేంద్ర బిందువుగా మారిపోతారు (రోమా 10:1-4; 11:7-12), గాని సంఘము అనగా మనము ఎత్తబడతాం, ఆ సమయంలో పరలోకంలో పెండ్లికుమారునితో (యేసుతో) ఉంటాం (ప్రకటన 19:7). పుట్టుకతో యూదులైన, అన్యులైన విశ్వాసుల సమ్మేళనమే సంఘము (గలతీ 3:26-27). రక్షణలో మనమంతా ఒక నూతన శరీరంగా మారాం (ఎఫెసీ 1:22-23; 3:6; 4:1-6; 12,16).

**అన్వయము:** ధర్మశాస్త్రం కాలంలో కాకుండా కృపాయుగంలో జీవించుట ఎంత దీవెనకరమో, ఎంత ఆధిక్యతో గదా! మన జీవితాలలో దేవుని కృప సమృద్ధిగా స్పష్టమైంది. మనం పాత నిబంధన కాలంలో ధర్మశాస్త్రం క్రింద జీవించి వుంటే, మనం వందలాది, వేలాది నియమాలకు విధేయత చూపాల్సిన వారమై ఉండే వారం. మన జీవితంలో దేవుని కృపను అనుభవించడం గొప్ప గౌరవం. నీ జీవితంలో ఆయన చూపించిన కృపకై వందనాలు చెల్లించగా ఇతరులపట్ల గౌరవంగా వ్యవహరించడం ద్వారా మనం దేవుని కృపను వారికి చూపించగలం.

# 6. సంఘ యుగములో ఇశ్రాయేలు

యూదులు తాత్కాలికంగా ప్రక్కకు పెట్టబడ్డారు. గనుక, ఇప్పుడు దృష్టంతయు తిరిగి జన్మించిన వారైన క్రీస్తు వధువుపై ఉంది (యోహాను 3:1–24). అందులో యూదులు, అన్యులు ఉన్నారు (గలతీ 3:28). యేసును తిరస్కరించడం ద్వారా వారి హృదయాలు కఠినమైనందున ఒక జాతిగా వారి మనోనేత్రాలు మూయబడిన వారైన, వ్యక్తులుగా క్రీస్తు వధువైన సంఘంలో చేరుటకు యూదులు కూడా యేసునొద్దకు రావొచ్చును (రోమా 11:7–10; యెష 6:9–10).

యూదులు చెల్లాచెదరైపోతారని ప్రవచించబడింది (ద్వితీ 28:64; లేవీ 26:33). ఇది క్రీ.శ.70లో యెరూషలేము పట్టణం మరియు వారి దేవాలయం ధ్వంసం చేయబడినప్పుడు నెరవేరింది. పాలస్తీనా భూభాగం అంత నిర్మానుష్యంగా మారిపోతుందని కూడా ప్రవచించబడింది (లేవీ 26:33; ద్వితీ 29:22–23) అదనంగా, యూదులు హింసింపబడతారు (ద్వితి 28:65). అయినప్పటికీ, నాశనం కాకుండా దేవుడు యూదులను సంరక్షిస్తాడు (యెషయా 66:22; 49:15–16; యిర్మీయా 30:11; 31:35–36).

కాలక్రమేణా యూదులు స్వస్థలానికి సమకూర్చబడతారు గాని ఇంకా అవిశ్వాసంలోనే ఉంటారు (యెష 36:22–28; 37:1–7; ద్వితీ 30:3–8; యెషయా 10:22–33). ఇశ్రాయేలు దేశము పున:స్వాధీనం చేసుకోబడును (యెషయా 35:1–7; యోవేలు 2:21–26). ఇశ్రాయేలు ఒక దేశముగా అవతరిస్తుంది (జెకర్యా 3:9; హెబ్రీ భాషకు మహర్దశ కలుగుతుంది (జెఫన్యా 3:9). 1914–1918 మధ్యకాలంలో యూదుల జాతికి అంకురార్పన జరిగింది. మత్త 24:32–34లోని అంజూరపు చెట్టు ఇశ్రాయేలు జాతికి గుర్తుగా ఉన్నది. యెహె 37:1–8 నెరవేర్పుగా, 1948లో పూర్తిస్థాయి దేశంగా అవతరించింది.

**అన్వయము:** యూదులు అప్పటికి, ఎప్పటికి దేవుని ప్రజలే వారిని ప్రక్కనపెట్టి, అన్యులైన వారిని తన బిడ్డలుగా స్వీకరించాడు  దేవుడు. అందంతయు దేవుని కృపే, మనం గొప్పతనం కాదు – యూదులు పోగొట్టుకోవడం వలన అన్యులకు దక్కింది. ఆయనలో అంటు కట్టబడుటకు దేవుడు మనకు అనుమతినిచ్చినందుకు మనము

దేవునికి కృతజ్ఞతగలవారమై ఉండాలి (రోమా 11:17-24). అతిశయించుటకు మనకు వీలులేదు యూదులు యేసును ప్రభువుగా రక్షకునిగా అంగీకరించేలా ప్రార్థన చేయాలి. ఆయన సంకల్పంలో ఆయన కుటుంబంలో ఒక భాగంగా ఉండేందుకు మనకు అనుమతి నిచ్చినందుకు మనము దేవునికి వందనాలు చెల్లించాలి. ఆయన ప్రజలైన యూదులకు సహాయపడుటకు మనం ముందుండాలి. వారు మెస్సీయాగా యేసును తిరస్కరించినందు వలననే మనం ఆయన వారిగా మారుటకు దేవుడు అనుమతినిచ్చాడు.

# 7. ఒక క్రైస్తవుడు చనిపోయినప్పుడు..

నేను భారతదేశాన్ని దర్శించుటకు వెళ్లునప్పుడు ముందుగా ప్రణాళికను వేసుకొని సిద్ధపడుతాను. ప్రయాణానికి ముందే సమస్తం సిద్ధంగా ఉండేలా చూసుకుంటాను. నేను అనుకుంటాను, మీరు కూడా అలాగే చేస్తారని. అయితే త్వరలోనే ప్రయాణం చేయాల్సిన వారనేకులు ఎలాంటి సిద్ధపాటు లేకుండా ఉన్నారు. మరో లోకానికి వెళ్లుటకు, ఈ లోకాన్ని విడిచిపెట్టే ప్రయాణం అది. అది అందరికి వర్తించేదే. అయినా చాలా మంది దాని గురించే ఆలోచించరు. కొంతమందికైతే వారు ఎక్కడికి వెళ్తున్నారో కచ్చితంగా తెలియదు లేదా అక్కడికి వెళ్లాక వారేమి చేయబోవుచున్నారో కూడా తెలియదు.

మనం చనిపోయాక ఏ జరుగునో అనే ఆలోచన మనలందరిని ఎప్పుడో ఓసారి ఆశ్చర్యపరచి ఉంటుందనే నేను ఊహిస్తాను.

“మరణమైన తరువాత నరులు బ్రతుకుదురా?” అని యోబు ప్రశ్నిస్తున్నాడు (యోబు 14:11). క్రైస్తవులముగా మన జవాబు “అవును”. ఒక విధంగా చెప్పాలంటే మనం నమ్మే సమస్తం, జీవితం నిత్యం జీవిస్తారనే వాస్తవం మీదే ఆధారపడి ఉంది. ఈ విషయంలో మనం తప్పిపోతే అన్నింటిలో తప్పిపోతాం. మరణానంతర నిరీక్షణ లేకపోతే “మనుష్యులందరి కంటె దౌర్భాగ్యులమై యుందుము” (1 కొరింథీ 15:19).

మనం చనిపోయాక ఏమి జరుగుతుందో గ్రహించడం చాలా ప్రాముఖ్యమైన అంశము. మన భవిష్యత్ నిశ్చయత, మన ప్రియుల భవిష్యత్ దీని మీదే ఆధారపడి ఉంటుంది. నిత్యజీవితం అనే వాస్తవం విషయంలో సాతాను మనకు సందేహాన్ని కల్గిస్తే అది మనలో నిరుత్సాహాన్ని కలిగించి తేలికగా ఓడిపోయేలా చేస్తుంది. అసలు విషయమేదనగా, ఆయనతో నిత్యం జీవించుటకే దేవుడు మనలను సృజించాడు. పాప ప్రవేశంతో ఆ ప్రణాళికకు భంగం ఏర్పడింది (ఆది 3 అధ్యా). పాపముతో పాటు మరణం వచ్చింది. ఈ భూమి మీద నిత్యం దేవునికి దూరంగా జీవించుటకు బదులు మరణంలో కూడా దేవుని కనికరాన్ని చూడగలం. ఎందుకంటే దేవునితో తిరిగి కలుసుకొనుటకు వీలు కలిగించింది. ఈ జీవితం తాత్కాలికమైనదని, నిత్యత్వం మనకోసం ఎదురుచూస్తుందని మరణం మనకు జ్ఞాపకం చేస్తుంది.

సమస్య ఏమిటంటే పాపం నుండి మరణం వచ్చింది అనగా దేవుని నుండి నిత్యం వేరైపోవుట మనం ఆయనతో నిత్యం జీవించాలన్నదే దేవుని కోరిక ఆయనకు దూరంగా కాదు. యేసువచ్చి మన పాప విమోచన క్రయధనాన్ని చెల్లించాడు గనుక మనం పరలోకంలో నిత్యము ఆయనలో ఉండగలము (1 కొరింథీ 15:21-22). యేసునందు విశ్వాసముంచిన మన ప్రియులు ఆయనతో పాటు ఉన్నారని మనం సంపూర్ణ నిశ్చయతను ఎలాగు కలిగి ఉండగలము? మనం కూడా అక్కడికే వెళ్లగలమని నిస్సందేహంగా ఏలాగు తెలుసుకో గలము?

**మరణానంతర జీవితం గురించిన వాదనలు:** ఈ జీవితం కంటె మించింది మరోటి వుందనే నమ్మకం విశ్వమంతటిలో ఉంది. ఇంటికి చేరాలనే ప్రవృత్తిని దేవుడు అందరిలో పెట్టాడు. మనందరిలో దేవుడు పట్టేంత ఖాళీని ఉంచాడు. అది ఆయన చేతనే పూడ్చబడుతుంది. “ఆయన శాశ్వత కాల జ్ఞానమును నరుల హృదయమందు ఉంచివున్నాడు” (ప్రసంగి 3:11). మనమందరం ఒక సమయము ఒక స్థలం కోసం ఎదురుచూస్తున్నాం. కీడులేనిచోటు, న్యాయం జరిగేచోటు అది. అది ఈ జీవితకాలంలో మాత్రం జరుగదు.

చావుకు దగ్గరగా వెళ్ళి వచ్చినవారి అనుభవము, నిత్యజీవితానికి మరో ఋజువు ఒకసారి మా సంఘంలోని ఒక యువతి అలాంటి అనుభవాన్ని పొందింది. అపొస్తలుడైన పౌలు కూడా అలాంటి అనుభవాన్ని పొంది దానిని అందరితో పంచుకున్నాడు (2 కొరి 12:2-5). తాను చనిపోవునప్పుడు డి.ఎల్ మూడీ ఈ విధంగా చెప్పెను- *“భూమి కుదించుకుపోతుంది, పరలోకం దగ్గరౌతుంది, కిరీటధారణ జరిగే దినం ఇది.”*

చాలామంది విశ్వాసులు పరలోకం గురించి మాట్లాడినప్పటికీ, వారు తిరిగిరాని నరక లోకంలోకి వెళ్లిన అనేక కథలు ఉన్నవి. మా సంఘంలో ఒక వ్యక్తి, భయంకరమైన తన అనుభూతిని వర్ణించాడు. మరణానంతర జీవితానికి మంచి ఋజువు బైబిలు గ్రంథము. దైవప్రేరిత వాక్యం, సత్యమైన ప్రత్యక్షతను కచ్చితంగా మనకు అందిస్తుంది. దేవునికి అసాధ్యమైనది ఏదియు లేదు. సమస్తం దేవునికి సాధ్యమే. అంతేగాక అది అత్యవసరం కూడాను. ఎందుకనగా దేవుడు తన సత్యాన్ని మనకు బయలుపరచకపోతే, మనం దానిని తెలుసుకోలేం. ఆయన మనుష్యుని చేరుకోని తన ప్రణాళికను వ్యక్తం చేయకపోతే అది మరుగుచేయబడుతుంది. పాత నిబంధన

సత్యమని, దైవప్రేరితమని యేసు భావించెను. పౌలు పేతురులు కూడా వారు వ్రాసింది దైవప్రేరితములని ఒకరు నొకరు కితాబు ఇచ్చుకొనిరి. వేలాది ప్రవచన వాక్కులు చెప్పింది చెప్పినట్లుగా కచ్చితంగా నెరవేరాయి. అవి వ్రాసినపుడు మానవునికి తెలిింది ఏమిటంటే, అనేక శాస్త్రీయ వాస్తవాలను గురించి బైబిలు మాట్లాడుతుందని. ఇప్పటి శాస్త్రీయ పరిజ్ఞానంతో అవి నిజమని నిరార్థించబడినవి. బైబిలు నిజంగా దైవప్రేరిత గ్రంథమని ఋజువు పరచుటకు వేలాది గ్రంథాలు వ్రాయబడినవి. కాబట్టి బైబిలు చెప్పేవాటిని మనం నమ్మవచ్చును, పరలోకం, నరకం గురించిన విషయాలు కూడా అందులో ఇమిడివున్నవి.

దావీదు – *"నేను చిరకాలం యెహోవా మందిరములో నివాసం చేసెదను"* అనే నిశ్చయతను కలిగిఉండెను (కీర్తనలు 23:6). చనిపోయినప్పుడు, *"దేవుడు నన్ను చేర్చుకొనును"* (కీర్తనలు 49:19) అనే నిశ్చయతను కలిగిఉండెను. "ఆయన మహిమలోనన్ను చేర్చుకొనును" (కీర్తనలు 73:24). *"మన్నయినది వెనుకటి వలెనే మరల భూమికి చేరును. ఆత్మదాని దయచేసిన దేవుని యొద్దకు మరల పోవును"* (ప్రసంగి 12:7) అని సొలొమోను ప్రకటించెను. యోబు ఈ విధంగా పలికెను *"అయితే నావిమోచకుడు సజీవుడనియు, తరువాత ఆయన భూమిమీద. నిలుచుననియూ నేనెరుగుదును. ఈలాగు నా చర్మము చీకిపోయిన తరువాత శరీరముతో నేను దేవుని చూచెదను, నా మట్టుకు నేనే చూచెదను... నాలో నా అంతరింద్రియములు కృశించియున్నవి"* (యోబు 19:28–27).

అనేకసార్లు యేసు నిత్యజీవితాన్ని గురించి ప్రస్తావించెను. మతనాయకులు ఆయనను చిక్కుల్లో పెట్టుటకు ప్రయత్నించినప్పుడు ఆయన నిర్గమ 6:3 వక్కానించెను– *"నేను అబ్రాహాము దేవుడను, ఇస్సాకు దేవుడను యాకోబు దేవుడనని అతనితో చెప్పెను"* (మార్కు 12:26–27). అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు ఇంకా సజీవులే, దేవుడు అలాగే వారి దేవుడే. నేను వారి దేవుడను అన్నాడేగాని నేను వారి దేవుడనైయుంటిని అని అనలేదు.

యేసు లాజరును సమాధిలో నుండి తిరిగిలేపినప్పుడు మార్తాతో ఇలా అన్నాడు. –*"పునరుత్థానమును జీవమును నేనే; నాయందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రదుకును. బ్రదికి నాయందు విశ్వాసముంచు ప్రతివాడును ఎన్నటికి చనిపోడు. ఈ*

*మాట నమ్ముచున్నావా?"* అని ఆమెను అడిగెను (యోహా 11:25,26). ఆయన ముగ్గురిని మరణంలో నుండి తిరిగి లేపాడు, స్వయంగా ఆయనే పునరుత్థానుడైయ్యాడు. చనిపోయిన వారనేకులు తిరిగిలేచిరి (మత్త 27:50-53). స్పష్టంగా యేసు మరణాన్ని జయించెను.

తనయందు నమ్మకముంచిన తనతో సిలువమీద వ్రేలాడుచున్న దొంగతో మరణానంతర జీవితం గురించి యేసు స్పష్టమైన ప్రకటన చేశాడు. *"నేడు నీవు నాతో కూడా పరదైసులో ఉందువు"* (లూకా23:43). ఆత్మనిద్ర లేదు, మధ్యస్థపు స్థితి లేదు, పర్గేటరీ లేదు - తక్షణమే పరదైసు. 2 కొరింథీ 5:8లో పౌలు ఈ విధంగా నొక్కి చెప్పెను - *"శరీరంతో దూరంగా ఉన్నా ప్రభువుతో నివాసం చేయుటకు ఇష్టపడుచున్నాను."*

మరణమైన వెంటనే, ఆయన ఆత్మ పరలోకానికి వెళ్లిపోయింది. మూడు రోజుల అనంతరం ఆయన శరీరం భౌతికంగా పునరుత్థానం చెంది, నిత్య శరీరంగా మారిపోయింది. ఆయన మరణాన్ని జయించాడని ఋజువు పరచింది. 10 సార్లు 500 మందికి ప్రత్యక్షమయ్యెను. పునరుత్థానుడైన ప్రభువును చూసిన శిష్యులు పిరికితనం పోయి ధైర్యంతో తమ జీవితాలను ప్రభువుకోసం త్యాగం చేయుటకు సహితం ముందుకు వచ్చారు. పునరుత్థాన సత్యము మీద ఆదిమ సంఘం కట్టబడింది, విశ్వవ్యాప్తమైనది. పౌలు, స్తెఫను, యోహానులు పునరుత్థాన యేసును చూశారు. మరణానంతరం పునరుత్థానాన్ని గురించి క్రైస్తవ బాప్తిస్మం ధృవీకరిస్తుంది, శుక్రవారం నుండి ఆరాధన దినం పునరుత్థాన దినానికి, ఆది వారానికి మార్చబడింది. ఇది కూడా యేసు పునరుత్థానాన్ని ఋజువు పరుస్తుంది. నిస్సందేహంగా, విశ్వాసులకు తక్షణమే మరణానంతరం జీవితం ఉంటుంది. అయినా తరచుగా మనం మరణం అంటే భయపడతాము, గొంగళిపురుగు సీతాకోకచిలకలా రూపాంతం చెందినట్లు మరణించినవారు అమరత్వాన్ని సంతరించుకొని రూపాంతరం చెందుతారేగాని ఎక్కడికి పోరు. కాబట్టి గొంగిలిపురుగు వదిలిపెట్టిన కుసుమును చూడకుండా రూపాంతరం చెంది హాయిగా ఎగురుచున్న అందమైన సీతాకోకచిలుకను చూడండి.

**మరణసమయంలో ఏం జరుగుతుంది?**

అనేక విశ్వాసుల సాక్ష్యాలతో పాటు బైబిలు చెప్పేదేమిటంటే, చనిపోయిన వ్యక్తి

ఆత్మను పరలోకానికి దేవదూతల ద్వారా కొనిపోబడుతుంది. అక్కడ యేసు వ్యక్తిగతంగా వారిని ప్రేమతో అతని కౌగిలించుకొని పరలోకానికి స్వాగతం పలుకుతాడు. ఎంతమంచి ఆరంభమో! చనిపోయినప్పుడు మన దేహం విడిచిపెట్టబడుతుంది. అయితే మన ఆత్మ అనగా ప్రేమించే, నవ్వుతూ ఉండే, అనుభూతిచెందే, కలలుగనే, అసలైన మనం వెంటనే దేవుని సన్నిధికి కొనిపోబడతాము (ప్రసంగి 12:7).

అక్కడ దేవుడు తాత్కాలిక నిత్యశరీరాన్ని ఎత్తబడేంత వరకు ఉండేలా సమకూర్చుతాడనిపిస్తుంది. ఎత్తబడే సమయంలో భౌతిక శరీరం పునరుత్థానం చెంది మహిమ శరీరముగా మార్చబడుతుంది (1 థెస్స 4:16–18; యెషయా 26:19). మన దేహాలు కూడా యేసు పునరుత్థాన దేహంగా మారుతాయి. ''*ఆయన మన దీన శరీరమును తన మహిమగల శరీరమునకు సమరూపముగల దానిగా మార్చును"* (ఫిలి 3:21). మన నిత్యశరీరము కూడా కనబడడానికి భౌతిక శరీరంలాగే ఉంటుంది (ముసలితనంలో, రోగంలో ఉన్నప్పటిలా కాక) గాని రోగం, పాపం, దు:ఖం, మరణం దానికి సంభవించవు ( 2 కొరింథీ 5:1–8).

ప్రతి మానవుడు నిత్యం నివశిస్తాడు అన్నది వాస్తవ సత్యంగాని ఎవరైతే తమ విశ్వాసాన్ని యేసునందు ఉంచుతారో వారే పరలోకంలో యేసుతో పాటు ఉంటారు (యోహాను 3:16). ఆయనతో సంబంధాన్ని కలిగి ఉండని వారు నిత్యనరకం పాలగుదురు– "అగ్నిగంధకం" (ప్రకటన 20:15). అక్కడ "వారు యుగయుగములు బాధింపబడుదురు" (ప్రకటన 20:10). ఈ స్థలం నిత్యనాశనం కలిగించు స్థలం, ప్రభువు వచ్చినప్పుడు అట్టివారు ఆయన సముఖము నుండియు ఆయనపై ప్రభావమందలి మహిమ నుండియు పారదోలబడి నిత్యనాశనమును దండనను పొందుదురు" (2 థెస్స 1:9). అసలు నరకం సాతానుకోసం, అతనితో పడిపోయిన దూతల కోసం సిద్ధపరచబడింది (మత్తయి 25:41, 42) దేవుని కృపను, క్షమాపణను తిరస్కరించిన వారు బాధింపబడే స్థలమది (లూకా 16:23–24). అది వేదన పొందే స్థలం (లూకా 16:24), అది కేవలం శారీరక వేదనే కాదు, నిత్యం మండే అగ్ని, దానికి తోడు నిరీక్షణలేని స్థితి; దోషభావనతో కృంగిపోయేస్థితి, దేవునితో వేరై అంధకారంలోను, ఒంటరి తనంతోను మగ్గేస్థితి. ఆయన సమకూర్పు నుండి దూరమైన స్థితి. అయితే శుభవార్త ఏమిటంటే, యేసుక్రీస్తు నందున్న వారికి ఏ శిక్షా

విధి లేదు (రోమా 8:1).

దానికి బదులుగా, ఎవరైతే విశ్వాసిస్తారో వారి నమ్మకత్వాన్నిబట్టి వారి కొరకు ప్రతిఫలము ఎదురుచూస్తుంది. జయజీవితం జీవించిన వారి కొరకు ప్రతిఫలము (1 కొరింథీ 9:25); ఇతరులను రక్షణలోకి నడిపించిన వారికి (1 థెస్స 2:19); నీతిగా జీవించినవారికి (2 తిమోతి 4:8; 1 యోహాను 3:3; 2:29); హతసాక్షులైయ్యేంత వరకు నమ్మకంగా ఉన్నవారికి (ప్రకట 2:2; యాకోబు 1:12) మరియు ఆయన రాబోయే మహిమకోసం విశ్వాసంతో ఎదురుచూచే వారికి (1 పేతరు 5:2-4).

యేసుక్రీస్తునందు విశ్వాసం ఉంచుట ఎంతో గొప్ప భేదాన్ని కలిగిస్తుంది కదూ! ఇప్పుడే మన నిశ్చయతను స్థిపరచుకోవాలి. *"ఎవని పేరైనను జీవగ్రంథమందలి వ్రాయబడినట్లు కనబడని యెడల వాడు అగ్నిగుండంలో పడవేయబడెను"* ( ప్రకటన 20:15). ఒక్కసారి మరణం సంభవిస్తే మన గమ్యాన్ని నిర్ధారించుకోలేము గనుక ఇప్పుడే మనం ఒక గమ్యాన్ని ఎంపిక చేసుకోవాలి. యేసుక్రీస్తును అంగీకరిస్తే పరలోకంలో నిత్యజీవం; తిరస్కరిస్తే నరకంలో నిత్యం నశించిపోతారు. *"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను"* (యోహాను 3:16). పరలోకం ఎలా ఉంటుంది? పరలోకాన్ని 'గృహము' అని కూడా సాధారణంగా వర్ణిస్తారు(2 కొరింథి 5:8). "ఇంటికి వెళ్లడం" అని బైబిలు వర్ణిస్తుంది. దురదృష్టవశాత్తు మనలో చాలామందికి భూలోకంలో వున్న ఇండ్లకు సంబంధించి తీపిగుర్తులు లేవు. ఇల్లు ప్రేమకు, భద్రతకు సౌఖర్యానికి ఆమోదానికి పేరు ప్రఖ్యాతలకు, శాంతి సమాధానాలకు మారుపేరుగా దేవుడు ఇల్లును రూపకల్పన చేశాడు, భూమిమీద ఒక శ్రేష్ఠమైన స్థలంగా చేశాడు. అలాంటి ఇల్లు వెయ్యిరెట్లు గుణాలు ఉంటే ఎలాగుంటుందో అది పరలోకాన్ని వివరిస్తుంది.

తన తండ్రి మనకందరికి నివాసములు సిద్ధపరుస్తున్నాడు అని యేసు చెప్పెను. ఆయనతో ఉండుటకు ఒక రోజున వచ్చి మనలను తీసికొనిపోతాననికూడా చెప్పాడు (యోహాను 14:13). ఆయన ఈ భూలోకాన్ని ఆరు రోజులలో సృష్టించాడు. పాపం ప్రవేశించక ముందు ఇది ఒక, అద్భుతమైన ప్రదేశము ఆయన ఈ భూలోకాన్ని ఆరు రోజులులో సృష్టించగలిగితే రెండు వేల సంవత్సరాలలో ఆయన ఇంకెంత

సృష్టిచేయగలడో ఊహించండి!

పరలోకము ఇల్లుగా ఉండటమేగాక అదనంగా, దేవుని సన్నిధి స్థలము; అదే ఆ స్థలాన్ని మహిమాన్వితంగా మార్చుతుంది. యేసు సింహాసనము మీద ఉంటాడు. మనము మరియు దేవదూతలు ఆయనను ఆరాధిస్తూ ఉంటాము (ప్రకటన 4:2–11). నిత్యం మనం ఆయనతో పాటు ఉంటాం. సముద్రము ఉండదు (21:1,) కన్నీళ్లు, మరణం, దు:ఖం, ఏడ్పులు, బాధలుండవు (21:4). పాపులుండరు (21:8); నిషిద్ధమైనది, అసహ్యమైనది, అబద్ధమైనదేదియు ఉండదు (21:27), రోగాలు, గాయాలు ఉండవు (22:2), పతనం శాపం ద్వారా సంక్రమించిన పర్యవసానాలేవి ఉండవు(22:3). యేసే వెలుగు కాబట్టి సూర్యుడు, చంద్రుడు ఉండడు (21:23) రాత్రులు ఉండవు (21:25) అని ప్రకటన గ్రంథం చెబుతుంది. ప్రకటన గ్రంథంలో యోహాను, పరలోకంలో ఉండే అనేకమైన అద్భుత విషయాలను గూర్చి చెబుతున్నాడు. దేవునితో నిరంతర సహవాసం (21:3,7,22), నిత్యనూతనత్వం (21:5) మరియు జీవజలం ఉండే స్థలం (21:6; 22:1), ఊహించ శక్యముగాని సౌందర్యం (21:11, 21); రాజీపడని భద్రత (21:12); విశ్వాసుల మధ్య విడిపోలేని ఐక్యత (21:12); అపరిమితమైన పరిశుద్ధత (21:16); అనంతమైన వెలుగు (21:23; 22:5); చెప్పజాలని సంపద (21:18–21); నియంత్రించజాలని ప్రవేశం (21:25); జీవవృక్షం నుండి అనంతమైన ఫలము (22:2); దేవునికి ఆగకుండా జరిగే సేవ (22:3) మరియు యేసుతో అనంతమైన పాలన (2:5).

బైబిలులోని ఇతర భాగాలు కూడా పరలోకాన్ని వర్ణిస్తాయి. విశ్రాంతి స్థలం (హెబ్రీ 41–16; ప్రక 14:13), సంపూర్ణ జ్ఞానము (1 కొరింథీ 13:12), పరిశు ద్ధత (హెబ్రీ 12:14; ఎఫెసీ 2:21), ఆనందము (1 థెస్స 2:19; యూదా 24), మహిమ (2 కొరింథి 4:17) మరియు ఆరాధన ప్రక 7:9–12; 19–10).

ఒక్కసారి ఆలోచించుము –నీవు యేసునందు నమ్మికయుంచితే, నీ పాపం కోసం అపరాధ రుసుమును చెల్లించుటకు భూమిమీదికి దేవుడు తానే దిగివచ్చాడని గుర్తిస్తే, నీవు నిత్యం పరలోకంలో ఆయనతో ఉంటావు. గ్యారంటీగా! ఈ జీవితంలో మరణం కంటే కచ్చితమైన సంభవం ఇంకోటి లేదు. మన శరీరాలు ఎంత కచ్చితంగా మరణిస్తామో అంత కచ్చితంగా మన ఆత్మలు యేసుతో జీవిస్తాయి. ఈ రోజు ముందుకు సాగకముందు ఈ విషయంలో ఒక నిర్ణయం చేసుకో. ఈ సత్యానికై

దేవునికి వందనాలు చెల్లించు. అది నీ మనస్సును శుభ్రపరచనిమ్ము. దానిని నీవు గ్రహించినట్లయితే, అది నీలో నీ వైఖరీలో ఎంతో మార్పును తెస్తుంది.

**అన్వయము :** యేసు తన శ్రోతలకు గట్టి హెచ్చరికతో కూడిన తెలివైన మాటలను వినిపించెను –*"ఒక మనుష్యుడు లోకమంతయు సంపాదించుకొని తన ప్రాణమును పోగొట్టుకుంటే అతనికేమి ప్రయోజనము?"* (మత్తయి 16:26). చాలా మంది నిత్యత్వమును గురించి ఆలోచించరు. నీ ఇంట్లో ఒక గోడను ఆనుకొని ఇంకొక గోడ ఉన్నట్లు నిత్యత్వం కూడా వాస్తవమని దానిని గురించి ఆలోచించుము. అది నిత్యత్వానికి నిలిచివుంటే, నీ భూలోక నివాసం ఆ దశలో ఎంత భాగము ప్రాతినిధ్యం వహిస్తుంది ఒక అడుగూ? లేదా ఒక అంగళమా? లేదా గమనించలేనంత స్థలమా? కచ్చితంగా స్వల్పమే. ఈ జీవితంలో క్రైస్తవులుగా మన నమ్మకత్వాన్ని బట్టి దేవుడు ప్రతిఫలంగా అదనపు దీవెనలను ఇవ్వబోతూ ఉంటే, ఆ విషయానికి మన జీవితంలో ప్రాధాన్యతనెందుకివ్వకూడదు? కచ్చితంగా స్వల్పమే?

నిత్యత్వాన్ని పోల్చుకుంటే అది అతి స్వల్పం అనుకుంటే, ఎందుకు చాలామంది రాబోయే జీవితం గురించి ఆలోచించకుండ ఈ స్వల్పమైన జీవితం గురించే వెంపర్లాడుతారు?

వాస్తవంగా మనతో తీసికెళ్లేది ఏదో ఒకటివుంది. నమ్మకత్వానికి బహుమానాలు ఉంటాయి. నిజానికి, మనకంటె ముందే మన నమ్మకత్వాన్ని పంపిస్తాం. అక్కడ అది మనకోసం ఎదురు చూస్తూ ఉంటుంది. అతి చెడ్డ విషయము ఈ లోకంలోనే ఉంది, మనం నమ్మకంగా ఉంటే పరలోకంలో ఎన్నోదీవెనలు ఉన్నాయి. గుర్తుంచుకోండి, యేసును బట్టే అవన్నియు– *"నేనే మార్గము, సత్యము, జీవము, నా ద్వారానే తప్ప ఎవడును తండ్రి యొద్దకు రాలేడు"* (యోహాను 14:4–6) అని యేసు చెప్పెను. ఆయనే మార్గం, పరలోకానికి ఏకైక మార్గం, రక్షణ నిమిత్తం మనం మన విశ్వాసాన్ని ఆయన యందు వుంచాలి. అప్పుడు ఆయనను సేవించుటలో నమ్మకంగా ఉండాలని ఆయన మనలను కోరుతున్నాడు. పరలోకానికి పయనం ఎప్పుడో మనకు తెలియదు. అదెప్పుడైనా జరుగవచ్చును. కాబట్టి అన్నివేళలా అన్ని విధాలుగా నమ్మకంగా ఉండుట ఎంతో అవసరము. ఆయనను సేవించుటకు, మన జీవితాల ద్వారా ఆయనను ఇతరులకు చూపించుటకు ఈ జీవితమే ఏకైక అవకాశం.


అలాగే, మనం ఎక్కడికి వెళ్తామో నిశ్చయమైన ధైర్యము ఉందని దీని ద్వారా మనం నేర్చుకోవాలి. నిరుత్సాహం, ఓటములోనికి ప్రవేశించ కూడదు. దేవునితో నిత్యముండే మన భవిష్యత్ మీదే మన దృష్టిని నిలపాలి. గుర్తుంచుకొనుడి, ఈ జీవితం అంతం కాబోతుంది, ఇది పరలోకంతో పోల్చదగినది కాదు. అవిశ్వాసులు మరియు విశ్వాసులను బట్టి అసూయ చెందేవారు గుర్తుంచుకోవలసింది, ఈ జీవితము వారికి మెరుగైనదనిపిస్తుంది. మనకు లేని భాగ్యాన్ని వారు ఈ లోకంలో అనుభవించనిద్దాం. సాతాను ఈ లోకమును నడిపిస్తున్నాడు. అతనికి సేవచేసే వారికి అతడు ప్రతిఫలం ఇస్తున్నాడు అయితే మన తండ్రి తన పిల్లలకు రాబోయే జీవితంలో ప్రతిఫలమిస్తాడు. ఈ లోకంలో సాతాను ఇచ్చేవాటికంటే దేవుడిచ్చే ప్రతిఫలాలు ఎంతో మన్నికగలవి, శ్రేష్ఠమైనవి.

ఆఖరుగా ఈ విషయాలు మనం నేర్చుకొనుట వలన పరిశుద్ధ జీవితాన్ని జీవించుటకు మనలను ప్రోత్సహిస్తాయి మరియు దేవుని కృపలో ఎదిగేలా చేస్తాయి. మనం సేవించే దేవుడు ఎంత అద్భుత ఆశ్చర్యకరుడో గదా! రక్షణ కొరకు ఆయనతో నిత్యం ఉండుటకొరకు సమస్తాన్ని సమకూర్చడంలో ఆయన నమ్మకంగా ఉన్నాడు, ఈ లోకంలో ఉన్నప్పుడు మనకు కొన్ని కష్టాలు నష్టాలు ఎదురౌతాయి. మనం గ్రహించని సంగతులు సంభవిస్తాయి. అయితే అవన్నియు తాత్కాలికమైనవే.

పౌలు మాటలను ధ్యానించండి *"కావున మేము అధైర్యపడము; మా బాహ్య పురుషుడు కృశించుచున్నాడు, అంతర్య పురుషుడు దినదినము నూతన పరచబడుచున్నాడు. మేము దృశ్యమైన వాటిని చూడక అదృశ్యమైన వాటినే నిదానించి చూచుచున్నాము. గనుక క్షణమాత్రముండు చులకని శ్రమ మా కొరకు అంత కంతకు ఎక్కువగా నిత్యమైన మహిమ భారమును కలుగజేయుచున్నది"* (2 కొరింథీ 4:16-18).

# 8. ఎత్తబడుట:
# దేవుని కార్యక్రమంలో తరువాత సంఘటన

ఎప్పుడైతే తనతో తన ప్రజలను పరలోకానికి తీసికొనుపోవుటకు యేసు తిరిగివస్తాడో అప్పుడు కృపాయుగం ముగియును. మనం దానియేలు 9వ అధ్యాయంలోని 69 నుండి 70 వారాల మధ్యవున్న కాలం ముగియును ఈ సంఘటననే *“ఎత్తబడుట”* అంటారు. ఇది దేవుడు ప్రవచన కాలెండర్‌లో తదుపరి సంఘటన. క్రీస్తు శరీరమైన దేవుని సంఘంలో సభ్యులైనవారికి సంబంధించినది. ఈ సంఘటన యేసు కాలం నుండి ఎత్తబడే వరకు గల యూదులు మరియు అన్యులైన విశ్వాసుల గుంపునే *‘సంఘం’* అంటారు. ఈ సంఘటనను గురించి ముందుగా చెప్పే లేఖన భాగాలు యోహాను 14:1-3; అపొ.కా. 1:9-11; 1 థెస్స 4:13-18 మరియు 1 కొరింథీ 15:54).




**పటము -7 : ఎత్తబడే కాలం**

**ఎత్తబడెదవనే వాగ్దానం** –యోహాను 14:1-3– *“మీ హృదయములను కలవరపడనియ్యకుడి; దేవుని యందు విశ్వాసముంచుతున్నారు నా యందును విశ్వాసముంచుడి.*

*నా తండ్రియింట అనేక నివాసములు కలవు, లేని యెడల మీతో చెప్పుదును. మీకు స్థలము సిద్ధపరచ వెళ్లుచున్నాను. నేను వెళ్లి మీకు స్థలము సిద్ధపరచిన యెడల నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరలవచ్చి నా యొద్ద నుండుటకు మిమ్మును తీసికొనిపోవుదును"* ఈ మాటలను యేసు తాను సిలువ వేయబడక ముందు రాత్రి చెప్పెను. ఆయన తన శిష్యులను ప్రోత్సహిస్తూ ఉండెను. వారిని ఆందోళన చెందవద్దని ఓదార్చుతుండెను. ప్రస్తుత సమస్యలవైపు చూడక, వారి మహిమకరమైన భవిష్యత్ వైపు చూస్తూ ఉండిరి.

ఆ రోజుల్లో ఒక యువకుడు ఒక యువతిని చట్టబద్ధంగా వివాహం చేసుకున్నప్పుడు; ఆమెను ఆమె తండ్రి ఇంటి యొద్దనే విడిచి, వారు వివాహం చేయవలసిన తన ఇంటికి వెళ్లి వారు నివాసం చేయుటకు కావలసిన ఏర్పాట్లన్నింటిని చేసుకునేవాడు. వారి కుటుంబం నివాసం చేసే స్థలంలో ఇది కూడా ఒక భాగమే. ప్రతి కుటుంబం వారి స్వంతగదిని కలిగి ఉండి, అందరు కలసి ఒకేచోట జీవించేవారు. 'నూతన యెరూషలేము'గా పిలువబడే ఈ స్థలం, 2, 500 కి.మీ ఇరువైపుల ఉండును. 100 బిలియన్ మందికి సరిపోయే స్థలం. అది ఎంత మహికరమైనదో మనం ఊహించవచ్చును. మనం నివశించే ఈ సుందరమైన విశ్వాన్ని సృష్టించుటకు దేవునికి ఆరు రోజుల కాలం పట్టింది. మరి 2000 సంవత్సరాలుగా దేవుడు సృష్టిస్తున్న ఆ నూతన యెరూషలేము ఇంకెంతో సుందరంగా ఉండునో గదా!

ఆ తరువాత నివాసం చేయుటకు స్థలము సిద్దపరచబోవుచున్నాను అని యేసు మనతో చెబుతున్నాడు. ఆయన తిరిగి వచ్చి మనలను తనతో తీసికొనిపోతాను అని కూడా వాగ్దానం చేస్తున్నాడు. ఆయనే దానికి కచ్చితమైన హామీ (యోహాను 14:3). శిష్యులతో మాట్లాడిన దూత, యేసు పరలోకానికి ఆరోహణమైనప్పుడు అదే విషయాన్ని వాగ్దానం చేశాడు–*".. మీ యొద్దనుండి పరలోకమునకు చేర్చుకొనబడిన ఈ యేసే ఏ రీతిగా పరలోకమునకు వెళ్లుట మీరు చూచితిరో ఆ రీతిగానే ఆయన తిరిగి వచ్చునని వారితో చెప్పిరి"* (అపో.కా.1:11). ఆయన తిరిగి రాబోవుచున్నాడు, ఆయన వెళ్లినపుడు ఏ విధంగా ఉన్నాడో ఆయన వచ్చినప్పుడు కూడా అలాగే ఉ ంటాడు. ఆయనను కన్నులారా చూస్తాం. దేవుని కార్యక్రమంలో తదుపరి సంఘటన 'ఎత్తబడుట' అంటే ఇదే. ఆరంభ క్రైస్తవులు ఈ వాగ్దానాలను మనస్సులో దాచుకున్నారు. వారి కోసం రాబోయే యేసుకోసం వారు ఎదురుచూశారు గాని

ఆయన అప్పుడు రాలేదు. కాలం గతించింది, కొంతమంది విశ్వాసులు హింసలవలన, వృద్ధాప్యం చేత మరికొందరు అనారోగ్యంతో చనిపోయారు. సజీవులైన వారు యేసు తిరిగి వచ్చినప్పుడు ఏమి జరుగునో అని ఆశ్చర్యపడిరి. పౌలు ఇలాంటి ప్రశ్నలకు జవాబిచ్చాడు.

**ఎత్తబడే విధానం :** అపొస్తలుడైన పౌలు వ్రాసిన 1 థెస్సలోనీయులకు పత్రిక 4:13–18లో ఈ విధంగా ఉంది– *"సహోదరులారా, నిరీక్షణలేని ఇతరులవలె మీరు దు:ఖపడకుండు నిమిత్తము నిద్రించుచున్నవారిని గూర్చి మీకు తెలియకుండుట మాకిష్టము లేదు. యేసుమృతిపొంది తిరిగి లేచెనని మనము నమ్మిన యెడల అదే ప్రకారము యేసునందు నిద్రించినవారిని దేవుడాయనతో  కూడ వెంటబెట్టుకొని వచ్చును. మేము ప్రభువు మాటను బట్టి చెప్పునదేమనగా, ప్రభువు రాకడవరకు సజీవులమై నిలిచియుండు మనము నిద్రించిన వారికంటె ముందుగా ఆయన సన్నిధి చేరము. ఆర్భాటముతోను, ప్రధాన దూత శబ్దంతోను, దేవుని బూరతోను పరలోకం నుండి ప్రభువు దిగివచ్చును; క్రీస్తునందుండి మృతులైనవారు మొదట లేతురు. ఆ మీదట సజీవులమై నిలిచియుండు మనము వారితో కూడ ఏకముగా ప్రభువును ఎదుర్కొనుట*కు ఆకాశమండలమునకు మేఘముల మీద కొనిపోబడుదము. కాగా మనము సదాకాలము ప్రభువుతో కూడ ఉందుము. కాబట్టి మీరు ఈ మాటలచేత ఒకనినొకడు ఆదరించుకొనుడి." ఎత్తబడుట అనే మాట బైబిలులో ఎక్కడ పేర్కొనబడలేదు. లాటిన్ భాషలో  *"పట్టుకొనుట"* లేదా *"ఎగిరేసుకు పోవుట"* అనే అర్థంతో ఈ పదం వాడబడింది. పైన పేర్కొనిన లేఖన భాగము ఎత్తబడే సంఘటనను స్పష్టంగా వర్ణిస్తుంది. ఎప్పడైతే యేసు మనలను కొనిపోవుటకు వస్తాడో,  ఆయనయందు నిద్రించిన వారిని తనతో పాటు తీసికొని వస్తాడు, అనగా శారీరకంగా నిద్రలో వున్నవారి అనగా మరణించినవారి ఆత్మ వెంటనే పరలోకం చేరుకుంటుంది (లూకా 23:43; ఫిలిప్పి 1:23; 2 కొరింథీ 5:8). ఆయన వచ్చేవరకు చనిపోయిన వారి ఆత్మలకు తాత్కాలిక శరీరాలను ఇస్తాడు. అప్పుడు ఆయన రాకడ సమయంలో మృతులైనవారి  భౌతిక శరీరాలు పునరుజ్జీవాన్ని పొందుతారు, పునరుత్థానులైన యేసు శరీరంవలె మార్పుచెందుతాయి. ఈ సమయంలో సజీవులైనవారు మరణం పొందకుండానే మహిమశరీరాలుగా మారిపోతారు. ఈ రెండు వర్గాలవారు మధ్యాకాశానికి యేసును కలుసుకోవడానికి కొనిపోబడతారు. ఈ సంఘటన

సమయంలో మూడు బూరధ్వనులు వినబడతాయి. యేసు లాజరును సమాధిలోనుండి గట్టిగా పిలిచినప్పుడు వెలువడిన శబ్దము - మిలటరీ కమాండర్ శబ్దంలాంటిది (యోహాను 11:43). తాను సిద్ధపరుస్తున్న నివాసానికి తీసికొని రమ్మను తండ్రి కుమారుని వధువుకోసం పంపించినప్పుడు వరుడు వధువును పిలిచిన పిలుపు మొదటిది. రెండవది, పెండ్లికుమారుని రాకడ సమయంలో మ్రోగేటి బూరధ్వనులు, పెండ్లికుమారుడు తన పరివారంలో వస్తున్నాడనే చాటింపు శబ్దము. మూడవది మీఖాయేలు మరియు దేవదూతల విజయగీతం, మనలను  పరలోకానికి తీసికొని వస్తున్నప్పుడు పాడేది, సాతాను అతని అపవిత్రాత్మలను నాశనం చేయుటకు గొప్ప యుద్ధం మొదలైన సమయంలో పాడేది.

**ఎత్తబడే వేగము :** రెప్పపాటున.- *"ఇదిగో మీకు ఒక మర్మము తెలుపుచున్నాను; మన మందరము నిద్రించముగాని నిముషములో, ఒకరెప్పపాటున, కడబూర మ్రోగగానే మన మందరము మార్పు పొందదుము. బూరమ్రోగును, అప్పుడు మృతులు అక్షయులుగా లేపబడుదురు, మనము మార్పుపొందుదుము."* (1 కొరింథీ 15:51-52)

ఈ ఎత్తబడే సంఘటనలు రెప్పపాటున జరుగును. హెచ్చరిక ఉండదు, బూర ధ్వని వినిపించగానే ఆలస్యం లేకుండా జరుగును,  పాపాన్ని ఒప్పుకొనుటకుగాని, యేసును రక్షకునిగా అంగీకరించుటకుగాని సమయం ఉండదు. మనం ఏమి జరుగుతుందో గ్రహించకముందే అంతా జరిగిపోతుంది. తక్షణమే మృతులైన వారి, సజీవులైన వారి శరీరాలు మార్పు చెందుతాయి. యేసు పునరుత్థాన శరీరంవలె మారుతాయి. ఏలీయా, ఎలీషాలకు జరిగినట్లే జరుగుతాయి (ఆది 5:24; హెబ్రీ 11:5; 2 రాజులు 2:1,11).

**ఎత్తబడుట మరియు రెండవరాకడ :** ఈ రెండు సంఘటనలు వేరువేరుగా జరుగుతాయి. ఎత్తబడుట, యేసు మహిమకరమైన రెండవ రాకడలు రెండు ఒకటి కావు. దేవుని కార్యక్రమంలో మనం ఎదురుచూసే తదుపరి సంఘటన ఎత్తబడుట. తనతో ఉండుటకు పరలోకానికి నిజమైన విశ్వాసులను తీసికొనిపోవుటకు, యేసు మధ్యాకాశంలో కనబడతాడు. రెండవరాకడ ఎత్తబడే సంఘటన జరిగిన ఏడు సంవత్సరాల తరువాత జరుగును. అప్పుడు ఆయన పాపాన్ని పరిసమాప్తి చేయుటకు, ఆయన రాజ్యాన్ని స్థాపించుటకు భూమిమీదికి వస్తాడు. ఎత్తబడుట, రెండవరాకడల

మధ్య వున్నతేడాను ఈ క్రింది పట్టిక సూచిస్తుంది.

| ఎత్తబడుట | రెండవరాడక |
|---|---|
| తన వారికోసం క్రీస్తు వస్తాడు (1 థెస్స 5:28 థెస్స 2:1యో14:3 | క్రీస్తు తనవారితో వస్తాడు 1 థెస్స 3:12; యూదా1:14, ప్రకటన 19:14 |
| క్రీస్తు మధ్యాకాశానికి దిగవస్తాడు (1 థెస్స 4:17) | క్రీస్తు భూమి మీదికి వస్తాడు (జెకర్యా 14:4; అ.ఆ.1:11) |
| క్రైస్తవులు తండ్రి ఇంటికి (యోహాను 14:1–3) | పునరుత్థానం చెందిన పరిశుద్ధులు తండ్రి ఇంటిని చూడరు. |
| క్రీస్తు తన వధువుకోసం వస్తాడు (1 థెస్స 4:16–17) | క్రీస్తు తన వధువుతో వస్తాడు (ప్రకటన 19:6–14). |
| విశ్వాసులు కొనిపోబడతారు (1 థెస్స 4:17) | క్రీస్తు ప్రత్యక్షత (మలాకీ 4:2) |
| తనవారు మాత్రమే ఆయనను చూసారు (1 థెస్స 4:13–18) | ప్రతికన్ను ఆయనను చూచును (ప్రకటన 1:7) |
| మహాశ్రమల ఆరంభం (2 థెస్స 1:6–9) | మహాశ్రమల ముగింపు మరియు వెయ్యేండ్ల పాలన ఆరంభం (ప్రక 20:1–7) |
| రక్షించబడిన వారు ఉగ్రత నుండి విడుదల పొందుతారు. (1 థెస్స 1:10; 5:9) | రక్షింపబడనివారు దేవుని ఉగ్రతకు పాత్రులౌతారు (ప్రకటన 5:12–17) |
| ఎత్తబడకముందు ఎలాంటి గుర్తులు ఉండవు (1 థెస్స5:1–31 | రెండవరాకడ సమయంలో గుర్తులు ఉంటాయి (లూకా 21:11,15) |
| దృష్టి : ప్రభువు మరియు సంఘం (1 థెస్స 4:13–18) | దృష్టి :ఇశ్రాయేలు మరియు రాజ్యము (లూకా 21:11,15) |
| లోకం మోసపరచబడును (2 థెస్స 2:3–12) | సాతాను బందించబడ్డాడు మోసం చేయలేడు (ప్రక 20:1–2) |
| సాతాను పేర్కొనబడలేదు (1 థెస్స 4:13–8) | సాతాను పాతాళంలో వెయ్యేండ్లు బంధింపబడతాడు(ప్రక 20:1–2) |

| | |
|---|---|
| విశ్వాసులు భూమి మీద ఉండరు (1 థెస్స 4:15–17) | అవిశ్వాసులు భూమి మీద నుండి కొనిపోబడుదురు (మత్త 24:37–41) |
| అవిశ్వాసులు భూమి మీద ఉంటారు | విశ్వాసులు భూమిమీద ఉంటారు. (మత్త 25:34) |
| క్రీస్తురాజ్య స్థాపన గురించిన ప్రస్తావన ఉండును | క్రీస్తు భూమి మీద రాజ్యస్థాపన చేస్తాడు (మత్త 25:31,34) |
| క్రైస్తవులు తండ్రి ఇంటికి కొనిపో బడుదురు (యోహాను 14:1–3) | పునరుత్థానమైన పరిశుద్ధులు తండ్రి ఇంటికి చూడరు (ప్రకటన20:4) |
| తప్పక జరుగును ఏ సమయంలో నైన జరుగవచ్చును ముంగుర్తు లేవి ఉండవు | ఏడు ఏండ్ల వరకు జరుగదు. అనేకమైన సూచనలు జరుగును (మత్త 24–25) |
| పాపపురుషుని కార్యాల ముందు జరుగును | పాపపురుషుని కార్యాల సమాప్తి (ప్రకటన 19:20) |
| విశ్వాసులకు ఆనంద సమయం | అవిశ్వాసులకు దు:ఖ సమయం |

**అన్వయము:** ఒక్కసారి ఆలోచించుడి, ఏ సమయంలోనైన యేసు తిరిగి రావొచ్చును. మనం అప్పటికప్పుడే మార్పుచెంది ఆయనతో కూడా ఉంటాం. నీవు వెళ్లుటకు సిద్ధంగా ఉండునట్లు ఆయన రక్షణ వరాన్ని అంగీకరించావా? ఆయనకోసం ప్రతిక్షణం అనుదినం జీవించు. నీవు క్రైస్తవుడవైతే, నీ జీవితంలో పాపం ఉంటే, నీవు కూడా ఎత్తబడతావుగాని నీ నమ్మకద్రోహాన్ని బట్టి విచారిస్తావు. నీలో పాపం లేకపోయినా, ఆయనను సేవించుటకు తీరిక లేకుండా ఈ జీవన వ్యాపారంలో నిమగ్నుడవైతే నీవు విచారిస్తావు. ఆయన వచ్చువరకు నమ్మకంగా ఉండి ఆయనకోసం ఎదురుచూస్తూ జీవిస్తూ ఉండాలనే దేవుడు మన నుండి ఆశించేది –*“ కావున ఏ దినమున మీ ప్రభువు వచ్చునో మీకు తెలియదు గనుక మెలకువగా నుండుడి. ఏ జామున దొంగవచ్చునో యింటి యజమానునికి తెలిసియుండిన యెడల అతడు మెలకువగా ఉండి తన యింటికి కన్నము వేయనియ్యడని మీరెరుగుదురు మీరనుకొనిన ఘడియలో మనుష్యకుమారుడు వచ్చును గనుకనే మీరును సిద్ధంగా ఉండుడి”* (మత్తయి 24:42–44).

# 9. కాలముల గుర్తులు

ఎప్పుడు ఎత్తబడతాం? దురదృష్టవశాత్తు ఆ విషయం ఎవరికి తెలియదు. సాధారణ కాలాన్ని అనేకమైన సూచనలు మనకు తెలియజేస్తాయి. ఆయన మొదటి రాకడను గురించి వందలాది ప్రవచనాలు గలవు. ఆయన మొదట రాకడ సూచనలను గుర్తించకపోవుటను బట్టి యేసు ఇశ్రాయేలు పాలకులను గద్దించాడు (సిమియోను, అన్నాలు ఎరుగుదురు లూకా 2 అధ్యాయం). రెండవ రాకడను గురించి అనేక ప్రవచనాలు నమోదు చేయబడినవి. యేసు యొక్క మొదటి రాకడను తన ప్రజలు తెలుసుకోవాలని దేవుడు కోరాడు. ఆయన రెండవరాకడ గురించి మనం తెలుసుకోవాలని కోరుతున్నాడు (మత్త 16:3).

యేసు రెండవ రాకడ గురించి కచ్చితమైన తేదీ మనకివ్వబడలేదు (1 థెస్స 5:1-31; దానియేలు 12:4). కాబట్టి మనం ఎల్లప్పుడు సిద్ధంగా ఉండాలి (మత్త 24఼42-44). మనకు ఆ దినము గాని ఘడియగాని తెలియదు (అ.కా.1:7; మత్తయి 24:36). గాని సాధారణ సమయం గురించి తెలుసు. ఎత్తబడుటకు ముందు ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోవు, మహాశ్రమల ఆరంభంలో మనం భూమి మీద వున్న పరిస్థితులను, ఆరంభమైయ్యే ఆ సమయాన్ని నేటి పరిస్థితులకు పోల్చిచూస్తే సమయం ఆసన్నమైందని మనం భావించవచ్చును.

మహా శ్రమలు దగ్గరౌతున్నప్పుడు ఏమి జరుగునో వాటిని గురించి యేసే అనేక సూచనలను ఇచ్చాడు. ప్రసవ వేదనగా ఆయన అభివర్ణించాడు (మత్తయి 24:8). ప్రసవ వేదన కొద్దికొద్దిగా ఆరంభమై కాన్పు అయ్యేసరికి పతాకస్థాయికి చేరుకుంటుంది. ఆయన పేర్కొనిన సాదృశ్యంలో మహాశ్రమల ముగింపులో ఆయన భూమి మీదికి రావడాన్ని కాన్పుకావడంతో పోల్చాడు. ఓలీవ కొండమీది ప్రసంగంలో ఈ ప్రవచనాలను యేసు ఇచ్చెను (మత్త 24-25అధ్యా.). ఆయన సాధారణ ఆరంభ సమయాన్ని గురించి ప్రస్తావించాడు (మత్త 24:4-14). మోసాలు, యుద్ధాలు, కరువులు, అంటు వ్యాధులు, భూకంపాలు, విశ్వాసుల హతసాక్షులుగా మారడం, అబద్ధ ప్రవక్తలు, అక్రమాలు, ప్రేమ చల్లారడం, సోవార్తీకరణ విరివిగా జరగడం ఇవన్నియు సూచనలు.

మహాశ్రమల ఏడు మహా పాపాలు మనం ఆ రోజుకు ఎంత దగ్గరగా ఉన్నామో

చూపిస్తాయి (ప్రకటన 9:20–21). అవేవనగా దేవునికి వ్యతిరేకంగా తిరుగుబాటు, దయ్యాలను ఆరాధించుట, విగ్రహారాధన, హత్య, మంత్ర తంత్రాలు (మాదకద్రవ్యాల వాడకంతో సహా), లైంగిక అపవిత్రత మరియు దొంగతనము.

అంత్యదినముల పరిస్థితిని వివరిస్తూ **పౌలు** పేర్కొనిన సూచనలు కూడా మనం ఆ రోజుకు ఎంత దగ్గరగా ఉన్నామో సూచిస్తాయి: (2 తిమో 3:1–7)– *"మనుష్యులు స్వార్థ ప్రియులు ధనాపేక్షులు, బింకములాడువారు అహంకారులు,.... దూషకులు... తల్లిదండ్రులకు అవిధేయులు కృతజ్ఞత లేనివారు. అపవిత్రులు అనురాగ రహితులు అతి ద్వేషులు అపవాదకులు అజితేంద్రియులు క్రూరులు సజ్జన ద్వేషులు, ద్రోహులు మూర్ఖులు, గర్వాంధులు, దేవునికంటె సుఖానుభవము నెక్కువగా ప్రేమించువారు. పైకి భక్తిగలవారివలె ఉండియు దానిశక్తిని ఆశ్రయించని వారునైయుందురు."*

**యేసు** కూడా అంత్యదినాలను వర్ణించాడు. నోవాహు దినములవలె ఉంటాయని చెప్పెను (లూకా 17:26–30; ఆది 6:1–9). రాబోయే తీర్పును లక్ష్యపెట్టక ప్రజలు పాపంలోనే జీవిస్తారు. లైంగిక అపవిత్రత, వారి ఆలోచనలు ఎల్లప్పుడు చెడ్డవి. తీర్పువలన కలిగే పర్యవసానాలను వారు లెక్కచేయరు.

**పేతురు** కూడా అంత్యదినాలను గురించి హెచ్చరించాడు. అంత్యదినములో అపహాసకులు అపహసించుచువచ్చి,... ఆయన రాకడను గూర్చిన వాగ్దానమేమాయెను, అని చెప్పుదురు సృష్టికర్తయైన దేవుని కూడా వారు అపహసించుదురు. మానవుని పతనాన్ని నోవహు జలప్రళయాన్ని, యేసు జీవితాన్ని మరియు ఆయన రాకడను వారు ఉపేక్షించరు (2 పేతురు 3:3–7).

**అన్వయము :** ఆయన రాకడను గురించి దేవుడు కచ్చితమైన సమయాన్ని మనకు చెప్పి ఉంటే, ఆ చివరి నిముషము వరకు ప్రజలు విచ్ఛలవిడిగా జీవించి ఉందురు. సాతాను ప్రజలు తికమక పుట్టించుటకు చేయవలసినదంతా చేసేవాడు. అందుకే దేవుడు దానిని రహస్యంగా ఉంచాడు. ఏ సమయంలోనైన జరుగవచ్చును. ఎప్పుడైన కావోచ్చును. కాబట్టి ఆయన వచ్చువరకు మనమేమి చేయాలి? నేడు కావొచ్చును అన్న రీతిగా మనం జీవించాలి.

మనం ఎదురుచూస్తూ పనిచేస్తూ ఉండాలి. ఒక తోటమాలి చక్కటి పూతోటను సందర్శకునికి చూపిస్తున్నాడు. ఆ తోటమాలితో సందర్శకుడు మధ్యాహ్న భోజనం

చేస్తుండగా, ఆ తోటను అంత సుందరంగా తీర్చిదిద్దినందుకు తోటమాలిని, అతని భార్యను అభినందించాడు. *"ఈ తోట యజమాని ఈ తోటను ఎప్పుడు దర్శించాడు. ఇంత సుందరంగా తీర్చిదిద్దుతున్నారు?"* అని అడిగాడు. అందుకు వారు– *"మా యజమాని ఏ క్షణాన్నైనా రావొచ్చును"* అని బదులిచ్చారు. *"అంటే వచ్చేవారమే వస్తాడనుకుంటున్నారా?"* అని తిరిగి ప్రశ్నించాడు." ఆయన ఎప్పుడు వస్తాడో మాకైతే తెలియదుగాని ఆయన నేడే వస్తాడని అనుకుంటున్నాం." ఆ రోజున ఆయన రాకపోయినప్పటికీ యజమానుడు ఏ క్షణమైన రావొచ్చునని సిద్ధంగా ఉన్నారు. అతడు తోటమాలి, మొక్కలను సాగుచేస్తూ, కత్తిరిస్తూ, ఎరువులేస్తూ కలుపు మొక్కలను తీస్తూ, భూమిని చదునుచేస్తూ తన పనిలో తాను మునిగిపోయాడు. మనం కూడా ప్రభువు పనిలో నిమగ్నంకావాలి, ఆయన నేడే వస్తాడని జీవిస్తూ. ఎందుకంటే ఆయన ఎప్పుడైనా రావొచ్చును!

**సాధారణ –సూచనలు**
**(మత్తయి 24:4–14)**
(పురిటినొప్పులు ఆరంభమైనవి)
(మత్తయి 24:8)


1. మోసము
2. యూదులు
3. కరువులు
4. రోగాలు
5. భూకంపాలు
6. హతసాక్షులు
7. అబద్ధప్రవక్తలు
8. విచ్చలవిడితనం
9. ప్రేమచల్లారడం
10. సౌవార్తీకరణ

**విశేష సూచనలు**
**మత్త 24:15–26**

1. కఠిన ప్రసవం
2. యూదుల సమకూర్చు
3. ప్రపంచవ్యాప్త మోసం

**రాకడ సూచనలు**
**మత్తయి 24:27–50** (కాన్పు)


1. సూర్యుడు కమ్మును
2. చంద్రుడు కాంతి నివ్వడు
3. నక్షత్రములు రాలును
4. ఆకాశమందలి శక్తులు కదిలింపబడును
5. క్రీస్తు మహిమ కిరీటం




**పటము –9:** మత్తయి 24,–25లో యేసు సూచనలు

# 10. క్రీస్తు న్యాయపీఠం

ఎత్తబడిన వెంటనే క్రీస్తు తీర్పు పీఠము (బేమా సింహాసనము) యెదుటకు బహుమతులు పొందుటకు తీసికొనిరాబడతారు (మత్త 27:19; యోహాను 19:13; రోమా 14:10). 'బేమా' అనే పదానికి గ్రీకు భాషలో అర్థం, *'మెట్టు"* లేదా *'అరుగు'.* బేమ సింహాసనము ***క్రీస్తు న్యాయపీఠం*** అని కూడా పిలువబడుతుంది (2 కొరింథీ 5:10). దేవుని ప్రజలకు తీర్పు ఉండదు. మన పాపాలన్నియు క్షమించబడినవి (రోమా 8:1). బేమా సింహాసనము విశ్వాసులకు బహుమానాలను బహూకరించేది. నిత్యత్వం కోసం మనకు అధికారాన్ని, హోదాను కలిగించే స్థలం. మన విశ్వాసం, సేవను బట్టి ప్రతిఫలం పొందుతాం. దీనికి రక్షణతో సంబంధంలేదు. ఈ జీవితం మనం క్రీస్తుకోసం ఎంత నమ్మకంగా జీవిస్తే అంతగా ఉన్నత బహుమానాలను పొందుకుంటాం (రోమా 14:10).




**పటము -10:** క్రీస్తు న్యాయపీఠం


అదనంగా, విజయంతో జీవించిన వారికి కిరీటాలు అందచేయబడతాయి (1 కొరింథీ 9:25). ఇతరులను రక్షణలో నడిపించేవారికి  (2 తిమోతి 4:8; 1 యోహాను 3:3, 2:29), నమ్మకంగా, హతసాక్షిగా మారేంత వరకు జీవించిన వారికి (ప్రకటన 2:10; యాకోబు 1:12), ఆయన రాకడ నిమిత్తం కనిపెట్టువారికి (1పేతురు 5:25); ఆయన కోసం నమ్మకంగా జీవించువారికి దేవుడు కిరీటాలను అందజేస్తాడు. అదెంత ధన్యకరమైన సమయమో గదా!

**అన్వయము:** ఈ కిరీటాలు పొందుటకు కారణం యేసే, మనం చేసిన దానిని బట్టికాదు. ఈ విషయాన్ని గుర్తించి మన కిరీటాలను ఆయన పాదాల చెంత పెడతాము (ప్రకటన 4:4,10). మనం ఆయనకు ఇవ్వగలిగింది మన కిరీటాలను మాత్రమే. కిరీటం లేకుండా ఆయన ఎదుట నిలువబడుట ఎంత విచారకరమో గదా! ఆయన మన కోసము చేసిన సమస్తాన్ని బట్టి ఆయనకు తిరిగి ఇచ్చుట ఎంత మహిమకరమో? ఆయన పాదాలచెంత పెట్టుటకు నీ యొద్ద కిరీటాలు ఉన్నాయా? ఇప్పుడు నీవు అంత నమ్మకంగా జీవిస్తున్నావా? నమ్మకంగా జీవించుటకు నేడే నీకు అవకాశం ఉంది. ఆ తరువాత విచారిస్తే ప్రయోజనం లేదు.

# 11. గొఱ్ఱెపిల్ల వివాహ విందు

క్రీస్తు న్యాయపీఠం ఎదుట బహుమతుల ప్రధానోత్సవం తరువాత వెంటనే గొఱ్ఱెపిల్ల వివాహ విందు ఉంటుంది (ప్రకటన 4:4; 5:6,8,14). ఏడు సంవత్సరాల కాలం పాటు ఉత్సవాలు జరుగుతాయి. వధువు విశ్వాసులు, వరుడు యేసు మరియు చనిపోయి పరలోకం చేరిన పాతనిబంధన విశ్వాసులు అతిథులుగా హాజరవుతారు అయితే వారు వధువుతో పాలివారు కారు (మత్త 9:15; 22:10; మార్కు 6:22, 26; లూకా 14:16). భూమిమీద ఏడు సంవత్సరాల మహాశ్రమల కాలంలో విశ్వాసులు క్రీస్తుతో పాటు వివాహవిందులో పాల్గొని సంతోషిస్తారు.

**అన్వయం:** విశ్వాసులమైన మనం క్రీస్తుతో పాటు వివాహ విందులో పాల్గొని సంతోషించే వారముగా మనం ఉంటే, భూమి మీద విడువబడినవారు మహాశ్రమల పాలౌతారు. ఇదంతయూ మన కోసం సిలువమీద క్రీస్తు చేసిన దానిని బట్టి జరిగింది. మనం ఆతిశయపడవీలులేదు. సమస్త మహిమ ఆయనకే చెల్లును, అక్కడ ఉండటమే అత్యద్భుతం, అంతకంటె మించి, ఆయన ప్రేమించే వధువులో భాగమై ఉంటాం. మనం ఆయన దృష్టి కేంద్రమై ఆయన ప్రేమకు పాత్రులుగా ఉంటాం. పెండ్లికుమార్తె, పెండ్లికుమారునితో ఉండుటకు ఉబలాటపడే రీతిగా ఉంటుంది. యేసు మనతో ఉండుటకు ఈ విధంగా ఆసక్తిని కనబరుస్తాడు.




**పటము-11: గొఱ్ఱెపిల్ల వివాహ విందు**


# 12. మహా శ్రమలు

విశ్వాసులు ఎత్తబడి పరలోకంలో వధువుతో వివాహ విందులో సంతోషిస్తూ ఉంటారు. ఆ సమయంలో భూమి మీద మహాశ్రమలు ఆరంభమౌతాయి. దానియేలు గ్రంథంలో 70వ వారం (దాని 9:24–27). ప్రపంచ వ్యాప్తంగా నాశనం కాబోతుందని ప్రవచించిన సమయం ఇది (యెహె 38:19–23, 39:9; 25–29; ప్రకటన 6–19). కృపాయుగం అంతమైంది. పాత నిబంధన కాలంవలె ధర్మశాస్త్రము అమలులోనికి వచ్చింది. పాపంమీద మరియు అవిశ్వాసుల మీద దేవుని ఉగ్రత దినము ఇది. యేసు యెషయా 61:1–3 లేఖనాన్ని ఉటంకించినప్పుడు, ఆయన మొదటి సారి వచ్చినపుడు దానిలో ఇది భాగం కాదు గనుక దేవుని ఉగ్రత దినము ముందే ఆగిపోయాడు (లూకా 4:16–21). సంఘం ఎత్తబడ్డాక జరిగేది ఇది.

సాతాను లోకాన్ని ఏలుతాడు సంఘం ఎత్తబడిన వెంటనే కాలం ఆసన్నమైందని సాతానుకు తెలిసిపోతుంది. దాడి చేయుటకు దేవుని ప్రజలైన సంఘము (క్రీస్తు వధువు) ఇక భూమి మీద లేదు గనుక, ఇప్పుడు దేవుని ప్రజలైన యూదుల మీద దాడికి దిగుతాడు. మహాశ్రమలకాలంలో విశ్వాసులుగా మారిన యూదులను, అన్యులను మరింత కఠినంగా హింసిస్తాడు (ప్రకటన 12:7–9). ఇశ్రాయేలును నాశనం చేయుటకు సాతాను  శతవిధాల ప్రయత్నం చేస్తాడు (ప్రక 12:13–17). అతడు లోకాన్ని ఏలుతాడు, పరలోకం నుండి క్రిందికి త్రోయబడినప్పటి నుండి తాను ఊవిళ్లూరుతున్న స్థితి ఇదే. అతడు క్రీస్తు విరోధిలో నివాసం చేసి అతని ద్వారా లోకాన్ని ఏలుతాడు.

**క్రీస్తు విరోధి:** అతడు అన్యుడు (ప్రక 13:1). అతడు రోమ్ నుండి వస్తాడు (దాని 7:7–8, 9:25). ఇది రోమా భూభాగాన్ని దానిచేత ప్రభావితమైన ఇతర దేశాలను సూచిస్తుంది (ఐరోపా, అమెరికా లాంటివి). ఏ ప్రాంతంనుండైనా క్రీస్తు విరోధి రావొచ్చును.

"క్రీస్తు విరోధి" అనే మాట కేవలం 1 యోహాను 2:18–22; 4:3 మరియు 2 యోహాను 7లోనే కనబడుతుంది. అతనికున్న ఇతర పేర్లు – కపటము చూపి నరహత్యచేయువాడు (కీర్తనలు 5:6); దుష్టుడు (కీర్తనలు 10:2–4); బలవంతుడు (కీర్తనలు 52:1), శత్రువు (కీర్తనలు 55:3); పాడుచేయువాడు (కీర్తనలు74:8–10);




**పటము-12: సాతాను త్రిత్వం**

దేశాలకు అధిపతి (కీర్తనలు 11:6); క్రూరుడు (కీర్తనలు40:1); వినాశకారి (యెష 16:4-5; యిర్మీయా 6:20); భయంకరుని శాఖ (యెష 25:5); దుష్టుడు, దైవద్రోహియైన రాకుమారుడు (యెహె 21:25-27); నీచుడు (దాని 11:21); అభిషిక్తుడు (దాని 9:26); గర్విష్ఠి (దాని 11:36);

పాపపురుషుడు (2 థెసస 2:3); నరకపుత్రుడు (2 థెస్స 2:3); ధర్మ విరోధి (2 థెస్స 2:8); పాతాళపు దూత (ప్రకటన 9:11); మృగము (ప్రక 11:7); తన స్వనామమున వచ్చేవాడు (యోహా 5:43); క్రూర ముఖము గలవాడు (దాని 8:23); వినాశ కారి (దాని 9:27); అతడు ఎలాంటి వాడో ఇవి వర్ణిస్తాయి.

సంఘం ఎత్తబడే వరకు క్రీస్తు విరోధి ఎవరో తెలియదు (2 థెస్స 2:3), ఇప్పుడు జీవిస్తున్న విశ్వాసికి కూడా అతడెవరో తెలియదు. ఎందుకనగా లోకాన్ని క్రీస్తు విరోధి తన చేతుల్లోకి తీసుకొనకముందే విశ్వాసులు ఎత్తబడతారు. అతడు సమాధాన పురుషునిగా వస్తాడు (ప్రకట 6:2). ఇశ్రాయేలు దేశాన్ని సమర్థిస్తూ ఒప్పందం చేసుకుంటాడు (దాని 9:27). తాను అధికారంలోకి వచ్చుటకు 10 దేశాల్లో మూడు దేశాలను బొత్తిగా తొలగిస్తాడు (దాని 7:8, 24; ప్రకటన 17:10; 13:3). బహుశా ఇవి రోమా సామ్రాజ్యంలో ఉజ్జీవం పొందిన 10 దేశాలో మూడు కావొచ్చును (10 వ్రేళ్ళు, 10 కొమ్ములు). క్రీస్తు విరోధి ఆ మూడు దేశాలను తేలికగా ఓడించును. బహుశా ఇక్కడే అమెరికా సరిగ్గా సరిపోతుంది. అందులో ఒకటి తిరిగుబాటుచేసి అధికారాన్ని పోగొట్టుకుంటుంది. ప్రపంచశాంతి దూతగా అతడు వస్తాడు. అందరు ప్రపంచ శాంతినే కోరుకుంటారు గనుక అందరూ క్రీస్తు విరోధిని అనుసరిస్తారు (దాని 8:25). ఇశ్రాయేలు దేశాల్లో క్రీస్తు విరోధి శాంతి ఒప్పందం చేసుకోగానే మహాశ్రమలు అధికారికంగా ప్రారంభమౌతాయి. ప్రపంచంలోని దేశాలన్నియు

వారివారి ఆయుధాలను విడిచిపెట్టేలా చేస్తుంది ఈ ఒప్పందం. అతడు మానవుడే గాని సాతాను అతనిలో నివాసం చేస్తాడు (2 థెస్స 2:3). క్రీస్తు విరోధి దేవాలయంలో ఆరాధింపబడుటకు కూర్చున్నప్పుడు మహాశ్రమల మధ్యకాలంలో ఈ విషయం జరుగుతుంది (దాని 9:27). ఇస్కరియోతు యూదాలో సాతానుడు నివాసం చేశాడు. అతడు క్రీస్తు విరోధికి సాదృశ్యము. క్రీస్తు విరోధి కూడా ఇస్కరియోతు యూదావలె నాశనం కొరకే నియమింపబడ్డాడు (2 థెస్స 2:3 యోహా 17:12). ఇస్కరియోతు యూదా స్పష్టంగా సాతానుచే ఆవరించబడెను (లూకా 22:3; యోహా 13:26-27; 17:12). కాబట్టి క్రీస్తు విరోధి కూడా అలాంటివాడే అని అనుకోవచ్చును.

అలాంటప్పుడు, అతడు గర్విష్ఠుడై, తన్నుతాను దేవునికంటె అధికంగా హెచ్చించుకొని అతిశయపడతాడంటే ఆశ్చర్యపడాల్సిన అవసరంలేదు (దాని 11:36-39). క్రీస్తు విరోధి చివరి అన్యరాజు (ప్రకటన 18:1-24). బాబేలు గోపురాన్ని నిర్మించిన నిమ్రోద్ రాజులాంటివాడు (ప్రకటన 13:87, దాని 11:36; 7:23). అతడు మహా మేధావి యుక్తిగలవాడు ఉపాయంగలవాడు (దాని 7:8,20, 8:23). ఎంతో యుక్తిపరుడు, తడి బట్టతో గొంతులుకోసే రకం (యెహె 28:6). యేసు పునరుత్థానం చెందినట్లు క్రీస్తు విరోధి కూడా చనిపోయి తిరిగి బ్రతుకుతాడు (ప్రక 13:3-4,14). ఈ అద్భుతాన్ని చూసి జనాలు క్రీస్తు విరోధిని అనుసరిస్తారు. ఈ విషయము మహాశ్రమలకు ఆరంభంలోగాని కొంచెం ముందుగాను జరుగును. అతన్ని అందరూ అనుసరించుటకు ఇదొక కారణము. ఎత్తబడే సమయంలో అనేకులు అకస్మాత్తుగా భూమి మీద నుండిపైకి ఎత్తబడుటవలన విడిచిపెట్టబడిన వారిలో భయాందోళన కలుగును. లోకంలో శాంతి భద్రతలను నెలకొల్పుటకు ఒక బలవంతుడైన వాడు ప్రపంచాన్ని ఏలుటకు రావాలని ఎదురు చూస్తుంటారు.

క్రీస్తు విరోధి మొత్తం ప్రపంచాన్ని ఏలుతాడు (ప్రకటన 13:7; దాని 11:36; 7:23), అందరూ ఆయనను ఆరాధించాలని కోరుతాడు (ప్రకటన 13:4; 14-15; 14:9; 15:2; దాని 11:37). అతని అనుచరులందరు ఆయన సంఖ్యను, 666 ధరించాల్సి ఉంటుంది (ప్రకటన 13:17-18). వాగ్దానం చేయబడిన సమాధానానికి బదులు అతడు యుద్ధాలను, కరువులను, మరణాన్ని తెస్తాడు (ప్రకటన 6:3-8; దాని 9:26). రక్షణకోసం దేవునియొద్దకు వచ్చేవారిని నాశనం చేయుటకు చేయగలిగినదంతా చేస్తాడు (ప్రకటన 13:7, దాని 7:21,25). అతని యొక్క

సంపద మెండుగా ఉంటుంది. అమితమైన అధికారంతో ఏలుతాడు (ప్రకటన 18; దాని 11:43). అతడు కాలాన్ని, చట్టాలను సహితం మార్చేస్తాడు (దాని 7:25).

క్రీస్తు రెండవ రాకడ సమయంలో మహాశ్రమల ముగింపులో అతడు ఓడించబడును. (ప్రకటన 19:18), ఆ తరువాత అగ్నిగుండంలో పడద్రోయబడును (ప్రకటన 19:20). అతడు నాశనం త్వరితగతిన సమూలంగా జరుగును (ప్రకటన 19:19-20; దాని 7:11; 11:45). యేసునుండి దృష్టిని మళ్లించుటకు క్రీస్తు విరోధి నకిలీ పనులను చేసి తాను గొప్పవానిగా చెలామణి అవుతాడు.

**పటము 13- క్రీస్తు- క్రీస్తు విరోధి**

| క్రీస్తు | క్రీస్తు విరోధి |
|---|---|
| దేవుడు నరావతారిగా అవతరించాడు (1 తిమోతి 3:16) | సాతానుడు నరవతారిగా అవతరించాడు (2 థెస్స 2:7) |
| పైనుండి వచ్చినవాడు (యోహాను 6:38,39) | పాతాళము నుండి వచ్చినవాడు (ప్రకటన 11:7) |
| తండ్రి నామమున వచ్చాడు (యోహాను 5:43) | తన స్వనామమున వచ్చినవాడు (యోహాను 5:43) |
| తన్నుతాను తగ్గించుకున్నాడు (ఫిలిప్పీ 2:80) | తన్నుతాను హెచ్చించుకున్నాడు (1 థెస్స 2:4) |
| మనుష్యులచేత తృణీకరించబడ్డాడు (యోష 53:3; లూకా 23:18,19) | అందరిచేత శ్లాఘించబడతాడు (ప్రకటన 13:3-4) |
| ఆఖరులో హెచ్చించబడును (ఫిలి 2:8,9) | ఆఖరులో నరకంపాలగును (యెష 14:14-15; (ప్రకటన 19:20) |
| తన తండ్రి చిత్తాన్ని నెరవేర్చేను (యోహా 16:38) | స్వచిత్తాన్ని నెరవేర్చుకుంటాడు (దాని 11:36) |
| రక్షించుటకు వచ్చెను (లూకా 19:10) | నాశనం చేయుటకు వచ్చెను (దాని 8:24) |

| | |
|---|---|
| మంచి గొఱ్ఱెలకాపరి<br>(యోహాను 10:4-15) | చెడ్డ గొఱ్ఱెలకారి<br>(జెకర్యా 11:16-17) |
| నిజమైన ద్రాక్షావల్లి<br>(యోహాను15:1) | భూసంబంధమైన ద్రాక్షవల్లి<br>(ప్రకటన 14:18 |
| సత్యము (యోహాను 14:6) | అబద్ధము (2 థెస్స 2:11) |
| పరిశుద్ధుడు (మార్కు 1:24) | ధర్మవిరోధి (2 థెస్స 2:8) |
| చింతాక్రాంతుడు (యెషయా 53:3) | పాపపురుషుడు (2 థెస్స 2:3) |
| దైవభక్తిని గూర్చిన మర్మము<br>(1 తిమో 3:16) | అతిక్రమము యొక్క మర్మము<br>(2 థెస్స 2:7) |
| తన సంఘంలో నివాసంచేయును<br><br>(మత్తయి 16:18) | తన సమాజమందిరంలో నివాసం<br>చేయును<br>(ప్రకటన 2:9,3:9) |
| సహవాసపు గిన్నెను అందించును<br>(లూకా 22:17-20) | దయ్యపు పాత్రను అందించును<br>(1 కొరింథి 10:21) |
| పరిశుద్ధాత్మచే నింపబడును<br>31/2సం॥లు (లూకా 22:17-20)<br>33వ ఏట మరణించెను | 31/2 సం॥లు సాతానుచే<br>నింపబడును<br>అలాగ్జాండ్ ది గ్రేట్, క్రీస్తు విరోధికి<br>సాదృశ్యాలు 33 ఏటనే చని పోయెను. |

**అన్వయము:** లోకం దేవుని ప్రణాళిక మరియు ఉద్దేశము నుండి మరీ దూరంగా మరలుచుండుట మనం చూస్తుండగా, దేవుని సత్యాలను తిరస్కరిస్తూ ఉండగా యేసు రెండవ రాకడ మరింత ఆసన్నమైందని మనం గుర్తుంచుకోవాలి. తప్పక వస్తాడని ఆశించాలి. అంతమాత్రాన దేవుడు ఓడిపోతున్నాడు, సాతానుడు విజయం పొందుచున్నాడని కాదు ఇవన్నియు జరగాల్సివుందని దేవునికి తెలుసు. ఆ విధంగా తన యొద్దకు వచ్చే వారికోసం ఆయన ఎంతో ఓపికతో ఎదురుచూస్తూ వున్నాడు. యేసు మనకోసం తిరిగివస్తాడు, మహాశ్రమలు మొదలౌతాయి. మనం నిత్యం ఈ లోకం నుండి వేరౌతాం. నిరుత్సాహ పడకుము, ఆయన రాకడ వరకు నమ్మకంగా ఆయనను సేవించుము.


రెవ.డా.జెర్రీ స్టోయర్

**అబద్ధ ప్రవక్త** – సాతాను తిత్వములో మూడవ వ్యక్తి (ప్రకటన 16:16). సాతాను నకిలీ అవతారమెత్తాడు తండ్రియైన దేవునిగా, క్రీస్తు విరోధి దేవుని కుమారుడైన క్రీస్తుగా, అబద్ధ ప్రవక్త పరిశుద్ధతకు నకిలీ. అబద్ధ ప్రవక్త యూదుడై ఉంటాడు (ప్రకటన 13:11). నిజమైన సంఘం ఎత్తబడిన తరువాత ఏర్పాటైన దేవునికి దూరమైన సంఘానికి అతడు ముఖ్యుడు. వారంతా మతాసక్తిగలవారేగాని యేసును రక్షకునిగా అంగీకరించనివారు. వారంతా కలిసి ఈ సంఘంలో చేరిన వారు (1 తిమో 4:1–2).

**పటము –14 పరిశుద్ధాత్మ మరియు అబద్ధ ప్రవక్త**

| పరిశుద్ధాత్మ | అబద్ధ ప్రవక్త |
|---|---|
| క్రీస్తును మహిమపరచును | క్రీస్తు విరోధిని హెచ్చించును |
| విశ్వాసులను ముద్రించును | అవిశ్వాసులను ముద్రించును |
| దేవుని ఆరాధించుటకు నడిపించును పరిచర్య క్రీస్తు నుండి వచ్చును | సాతాను క్రీస్తువిరోధి అనే 'దేవతను'ఆరాధించుటకు పిలుచును |
| అద్భుతాలు దేవుని శక్తిని ఋజువు పరచును | అధికారం క్రీస్తు విరోధినుండి వచ్చును అద్భుతాలు సాతాను శక్తిని ఋజువు పరచును |

ఈ లోకసంబంధమైన సంఘ నాయకులు సాతాను మరియు క్రీస్తు విరోధి నుండి అధికారాన్ని పొందుకుంటారు. క్రీస్తువిరోధి ఏలీయా వలె అద్భుతాలు చేస్తాడు గనుక ప్రజలు అతనియందు నమ్మకం ఉంచి వెంబడిస్తారు. వ్యాపార లావాదేవీలను అతడు నియంత్రించును (ప్రకటన 13:16–17). యెరూషలేములోని దేవాలయంలో ప్రజలు తన్ను ఆరాధించుటకు వీలుగా ఒక విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాడు. ఆయనకు ఆరాధించని వారిని చంపివేస్తాడు (ప్రకటన 13:13–17). విగ్రహం మాట్లాడేలా చేస్తాడు. మాయాజాలం సృష్టిస్తాడు. ఏదో ఒక విధంగా అదొక అద్భుతం అని ప్రజలు నమ్ముతారు. నెబుకద్నేజరు తన సర్వాన్ని బట్టి తానే చక్రవర్తినని విర్రవీగి అందరు తనను ఆరాధించుటకు విగ్రహాన్ని ఏ విధంగా ఏర్పాటు చేశాడో అదే విధంగా క్రీస్తు విరోధికూడ చేస్తాడు (దాని 2,3 అధ్యా). క్రీస్తు విరోధి ఇస్కరియోతు యూదావలె మోసగాడు మరియు నిజమైన విశ్వాసులను హతం చేస్తాడు (ప్రకటన 13:11–18).




**పటము -15: మహాశ్రమల కాలంలో ప్రపంచ శక్తులు**

మహాశ్రమల కాలంలో ఎన్నదగిన పాత్రను పోషించే భూమిమీదనున్న దేశాలు :

1) **పశ్చిమాన** – క్రీస్తు విరోధిచే నడిపింపబడే దేశాలు ఐరోపా, బహుశా అమెరికా కూడా, అందాక వుంటే, ఇశ్రాయేలు క్రీస్తు విరోధిచే నిబంధన చేసుకుటుంది (దాని 9:27).

2) **ఉత్తరాన** –రష్యా క్రీస్తు విరోధిని వ్యతిరేకిస్తుంది (యెహె 38:2-6). అరబ్ దేశాలు పాలస్తీనాను, దానిలోని సంపదను నియంత్రించేందుకు ఉత్తర భాగాన వున్న దేశాలలో దోస్తీ కడతాయి (యెహె 28:7; దాని 11:40-42)

3) **తూర్పున –** చైనా, జపాన్, భారతదేశం యూఫ్రటిస్ ప్రాంతాల నుండి 200 మిలీయన్ల మంది యుద్దానికి బయలు దేరుతారు. వారు పాలస్తీనాను నియంత్రించేందుకు ప్రయత్నం చేస్తారు (ప్రకటన 16:12-16; 9:13-21; దాని 11:40-44)

4) **దక్షిణము –** బహుశా ఐగుప్తు, ఉత్తరభాగంలో కలిసిపోతుంది (దాని 11:40).

**సువార్తీకులు:** ఎత్తబడిన తరువాత నూతన విశ్వాసులు రక్షణ సువార్తను ప్రతి ఒక్కరితో పంచుకుంటారు. నిజమైన విశ్వాసులు ఎత్తబడతారు. లోకాన్ని భ్రష్టత్వం పాలు కాకుండా నిరోధించే శక్తి, పరిశుద్ధాత్మునితో సహా (2 థెస్స 2:5-9). కాబట్టి ప్రపంచ వ్యాప్తంగా సౌవార్తీకరణ పనికోసం దేవుడు కొందరిని ఏర్పాటు చేస్తాడు. యూదులైన సువార్తికులు 1,44,000 మంది. ఏలీయా, ఎలీషా బాప్తిస్మమిచ్చు యోహాను లాంటి వారు. వారు రక్షణ కోసం యేసు వైపు మళ్లుతారు, దేవుని కోసం ఏర్పాటు చేయబడినవారు. వారు ప్రపంచ వ్యాప్తంగా సువార్తను వ్యాప్తి చేస్తారు (ప్రకటన 7:1-8; 14:1-5). వారు పరిశుద్ధాత్మతో ముద్రించబడినవారు, కాబట్టి వారు చంపబడనేరరు (యోవేలు 2:28-32). పెంతెకోస్తునాడు సాదృశ్యరూపకం జరిగిన దానికి ఇది అంతిమ నెరవేర్పు (అపొ.కా.2). మహాశ్రమల వత్తిడి వలన అనేకులు రక్షణ కోసం యూదులు, అన్యులు దేవుని యొద్దకు వస్తారు. ఇశ్రాయేలు వారిని దేవుని యొద్దకు మళ్లించుటే మహాశ్రమల ఉద్దేశము (జెకర్యా 12:10, హోషేయా 3:4-5; రోమా 11:25-39; ప్రకటన 7:9). ఈ సువార్తకులు ప్రపంచ వ్యాప్తంగా బయలుదేరి దేవుని వాక్యాన్ని ప్రకటిస్తారు.

**అన్వయము:** సాతాను గొప్ప మోసగాడు (ఆది 3:4; యోహాను 8:44). మొత్తం లోకాన్ని మోసం చేయును, దేవుడు చొరవచూపి రక్షించకపోతే విశ్వాసులను కూడా మోసగించును (మత్త 24:24; మార్కు 13:2). నేడు కూడా మోసం చేయుచున్నాడు ఏదోను తోటలో హవ్వతో చెప్పినట్లు  అతడు సత్యమును వక్రీకరించును (ఆది 3:4). అతడు చెప్పే అబద్ధాలు కోకొల్లలు, దేవుడు వాస్తవం కాదని, ప్రార్థనలను వినడని, విన్నా వాటిని పట్టించుకోడని, ఆయన చేతిలో ఏమిలేదని, ఆయన మన పాపాలను క్షమించడని, మన అవసరంలో ఆయన సహాయపడడని మున్నగు అబద్ధాలు ఎన్నో చెబుతూ మోసం చేస్తాడు. మోసమే అతని ముఖ్య పరికరము, కాబట్టి జాగ్రత్త! అనుదినము తన జ్ఞానానిమ్మని దేవుని అడుగుము (మారో 1:5; 3:17). ఆయన సత్యాన్ని మాత్రమే అనుసరించుము (2 కొరింథి 2:1-10) అప్పుడు మోసాన్ని ఎదిరించగలము. మోసగించబడువారిని హెచ్చరించుము. వారు సాతాను అబద్దాలను నమ్ముతూ సత్యము నుండి వైదొలగుచున్నారు. బైబిలును ఎంత బాగా తెలసుకుంటే దేవుని జ్ఞానాన్ని అంతగా పొందుకుంటాము.

క్రీస్తు విరోధితో మహాశ్రమలు ఆరంభమౌతాయి.

ఇశ్రాయేలులో క్రీస్తు విరోధి ఏడు సంవత్సరాల శాంతి ఒప్పందాన్ని చేసుకుంటాడు. దాని (9:24). అయితే వాడి దాడికి గురయ్యే అవకాశం ఉంది. ఎత్తబడిన వెంటనే క్రీస్తు విరోధి అధికారంలోకి రాగానే ఆరంభమగును. గుర్తుంచుకోండి, ఎత్తబడేంత వరకు క్రీస్తువిరోధి ఎరుక చేయబడడు (2 థెస్స 2:3). జీవించే ఉంటాడుగాని, తనస్థానంలో అధికారంలో కనబడడు.

లోకాన్ని మోసం చేసి క్రీస్తు విరోధి అధికారంలోకి వస్తాడు. విడువబడిన వారు క్రీస్తు విరోధి అబద్ధాలను నమ్ముతారు (2 థెస్స 2:9-12). అదేమి అబద్ధమో ఎవరికీ తెలియదు. అయితే ఎత్తబడిన వారిగతేమవునో అనే అతని వివరణయై ఉంటుంది. చెడ్డవారందరు ఎత్తబడ్డారు. మంచివారమే మిగిలిపోయాము (నోవహు దినములవలె). ఎత్తబడినవారు అంతరిక్షంలోకి చొరబడినవారి చేతుల్లో పడ్డారని చెప్పవచ్చును. ఆ విధంగా ఎత్తబడుటకు ఏదో ఒక 'శాస్త్రవిజ్ఞాన వివరణ' ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాడు. ఇంత జరిగినా, దేవుని సార్వభౌమాధిపత్యం క్రిందనే సమస్తం ఉన్నది. యోబు 1,2లో చెప్పబడినట్లు మనుష్యునికి ఏదైన కీడు చేయతలపెడితే సాతాను తప్పక దేవుని అనుమతి తీసికోవాల్సి ఉంటుంది (ప్రకటన 13:7; 6:11, దాని 7:25).

మహాశ్రమలకాలంలో మొదటి సగం, ఈ కాలంలో క్రీస్తువిరోధి ప్రపంచంలో శాంతి భద్రతలను తీసికొని వచ్చుటకు చేసే ప్రయత్నాలు ఉంటాయి. అయితే అవిశ్వాసుల మీద తీర్పు తీసుకొని వచ్చే దేవుని సమయమది. రాబోయే తీర్పులన్నియు మూటలో కట్టబడివున్నవి. కేవలము యేసు మాత్రమే వాటిని విప్పగలడు (ప్రకటన 5:1-14). యేసు ఆ ముద్రలను విప్పినప్పుడు తీర్పులు వెలువడతాయి

**ముద్ర తీర్పులు** - (ప్రకటన 6:1-17; 8:1-2)

ముద్ర-1. తెల్లని గుఱ్ఱముమీద స్వారీ చేయువాడు - సమాధానంతో, రక్తం కార్చకుండానే జయించువాడు (6:2)

ముద్ర-2. ఎఱ్ఱని గుఱ్ఱము మీద స్వారీ చేయువాడు యుద్ధానికి సూచన. క్రీస్తు విరోధి తన అధికార పీఠాన్ని ఎక్కడానికి మూడు కొమ్ములను (మూడు దేశాలను) రూపుమాపుతాడు (దాని 7:8; 24; ప్రకటన 17-10; 13:3). ఎందుకంటే క్రీస్తు విరోధి అధికారానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేస్తారు.

ముద్ర–3. నల్లని గుఱ్ఱము మీద స్వారీచేయువాడు – కరువులు, కాటకాలు బహుశా గతంలో జరిగిన యుద్ధాల వలన (6:5–6).

ముద్ర–4. పాండుర వర్ణముగల గుఱ్ఱము మీద స్వారీ చేయువాడు–యుద్ధం వలన మరణానికి సూచిక (6:7–8)

ముద్ర–5. హింసలు (పరలోకంలో హతసాక్షులు, యూదులు (6–9–11)

ముద్ర–6. వినాశనము (భూకంపాలు, అగ్ని పర్వతాలు, సూర్యుడు, అంధకారము, చంద్రుడు చీకటినిస్తాడు. నక్షత్రాలు ఊడిరాలిపోతాయి. పర్వతాలు, ద్వీపాలు కదిలింపబడతాయి (6:12–17)

ముద్ర–7. నిశ్శబ్దం (రెండవ సగములో గొప్ప శ్రమలకోసం ఎదురుచూపు 8:1–2).

ఈ సమయంలో క్రీస్తు విరోధి బబులోనును ప్రపంచ రాజధానిగా చేసి అందరిని ఐక్యం చేస్తాడు. తనకాలంలో లోకంలో వున్న వారందరిని ఏకం చేయుటకు నిమ్రోదు కట్టి బాబేలు గోపురం లాంటిది. అబద్ద మత వ్యవస్థకు కేంద్రంగా ఆ పట్టణం నిలుస్తుంది (ప్రకటన 17 అధ్యాయ18 మరియు రాజకీయ వ్యవస్థకు క్రీస్తు విరోధి వాంతి కలిపిస్తానని వాగ్దానం చేసినప్పటికీ రష్యా మరియు అరబ్‌దేశాల వారు (ఉత్తరభాగం) పాలస్తీనాను ఆక్రమించుకొనుటకు కదలివస్తారు. పాలస్తీనా సంపదకోసమే వారు ఆ పనిచేయుటకు పూనుకుంటారు (యెహె 38:1–11; 15–23; యోవేలు 2:2–26; యెష 10:12; 10:31–33; 31:8,9)

ఐగుప్తు (దక్షిణభాగం) ఇశ్రాయేలు మీదికి దాడికి దిగుతుంది (దానియేలు 11:40). ఆయుధాలను వదలిపెట్టాలనే నిబంధన మూలంగా ఇశ్రాయేలు ఎదురుదాడి చేయుటకు సంసిద్ధంగా లేకపోవుట వలనను, అరబ్ వారు శాంతి ఒప్పందాల వలన, సమ్మేళనాల వలన అనేక రాయితీలను పొందుకొని బలపడడం వలన, ఇశ్రాయేలు దేశము బలహీనపడుతుంది. యుద్ధానికి కాలుదువ్వే అరబ్‌లను ఎదుర్కొలేకపోతుంది. క్రీస్తు విరోధి ఆధీనంలో వున్న పశ్చిమభాగం అలాంటి దాడులను అడ్డుకోవడానికి ప్రయత్నం చేస్తుంది గాని ఆపలేకపోతుంది (యెహె 38:1–23). అయితే దేవుడు సొదొమా గొమొఱ్ఱలను నాశనం చేసినట్లు ఉత్తరభాగపు మద్దతుదార్లనందరిని నాశనం చేస్తాడు (యెహె39:1–4). అందువలన ప్రపంచ అధికార సమతుల్యత దెబ్బతింటుంది. క్రీస్తు విరోధి ఎదురులేని నాయకునిగా

బలపడతాడు.

మహాశ్రమల మధ్యకాలంలో, 'డోమ్ ఆఫ్ ది రాక్' గా పిలువబడే స్థలంలో, యెరూషలేములో మూడవ ఆలయం కట్టబడుతుంది (మత్త 24:15; దాని 9:27; 11:31; 2 థెస్స 2:3-4; ప్రకటన 11:1-2). ఇది సంఘం ఎత్తబడకముందుగాని, తరువాత గాని నిర్మించబడవచ్చును గాని మహాశ్రమల మధ్యకాలంలో అది పూర్తిగా పనిచేయడం ఆరంభిస్తుంది. అరబ్‌వారికి పవిత్రస్థలంగా భావించే డోమ్ ఆఫ్ ది రాక్ ఏమౌతుంది? యూదులు దానిని ఏ విధంగా జయిస్తారు? బహుశా క్రీస్తు విరోధి యూదులు, అరబ్‌ల మధ్యశాంతి ఒప్పందాన్ని కుదుర్చుతాడేమో. అప్పుడు ఇశ్రాయేలు రష్యా (ఉత్తరభాగం) ఓటమితో అరబ్‌దేశాల వారు బలహీనపడతారు. అరబ్‌లకు ప్రత్యేక ఆధిక్యతను కల్పించుటకు క్రీస్తు విరోధి డోమ్ ఆఫ్ ది రాక్‌ను నూతన బబులోనుకు మార్చవచ్చును. ఏ విధంగానైనా క్రీస్తు విరోధి ఈ పనిని చేస్తాడు. అందుకు ఇశ్రాయేలు వారు క్రీస్తు విరోధిని నమ్ముతారుగాని తరువాత విచారిస్తారు.

మొదటి సగం మహాశ్రమల యుద్ధాలతోను, దాని ఫలితంగా కరువులు, చావులతోను, నిండిపోతాయి. గొప్ప భూకంపాలు భూమిని వణికిస్తాయి, ప్రతి పర్వతాన్ని ద్వీపాన్ని కదిలిస్తాయి. అయిన రాబోయే మహాశ్రమల కాలంతో పోల్చితే మొదటి మూడున్నర సంవత్సరాలు శాంతివంతంగానే ఉన్నట్లు లెక్క.

**మహాశ్రమల మధ్యకాలం:** భూమి మీద ఉన్నవారి జీవితం దారుణమౌతుంది, విశ్వాసులకు, అవిశ్వాసులకు కూడా (మత్తయి 24:20-22; ప్రకటన 6:17; 7:14; 11:1-3). యూదులకు దుర్వార్త. అందుకే ఈ కాలాన్ని "యాకోబు సంతతి వారికి ఆపద తెచ్చుదినము" అని కూడా పిలుస్తారు (యిర్మీయా 30:7). అడాల్ఫ్ హిట్లర్ దమనకాండకంటెను, స్పానీస్ దమనకాండ కంటెను భయంకరమైంది (ద్వి 32:35; ఒబద్యా 1:12-14).

పాతనిబంధనలో ఈ సమయాన్ని "ప్రభువు దినము"గా పిలువబడినది. యేసు రెండవరాకడ, ఇశ్రాయేలు రాజ్యపునరుద్ధరణ ఇందులో ఇమిడి ఉన్నది (1 థెస్స 5:2-3; యోవేలు 1:15; 2:1,11,36; 3:14; ఆమోసు 5:18-20; ఒబద్యా 1:5, జెఫెన్యా 1:7,8,14,18; 2:2-3; 14:1; మలాకీ 11:5).

ఈ సమయమెప్పుడు వచ్చునో దాని గురించి కొన్ని నిర్దిష్ఠమైన సూచనలను యేసు ఇచ్చెను. ప్రసవవేదనతో ఈ కాలాన్ని పోల్చడం జరిగింది. దేవుని ఆలయం అపవిత్ర పరచబడడం, యూదులు తిరిగి వచ్చుట, లోకం అంతా మోసగించబడుట (మత్త 24:15-26). ఈ కాలంలో బంధింపబడిన దురాత్మలు విడుదల పొందును, అవి భూమిమీదనున్న ప్రజలను పీడించును (2 పేతు 2:4; ప్రకటన 12:7-9) సాతాను గర్జించు సింహంవలె ఉంటాడు. సమయం లేదని ఆతృత పడతాడు. క్రీస్తు విరోధి ఇశ్రాయేలుతో చేసిన శాంతి ఒప్పందాన్ని రద్దుచేసి, దేవుని ఆరాధించకూడదని శాషిస్తాడు (దాని 9:27; 12:11). తన విగ్రహాన్ని ఆలయంలో పెట్టి అందరు తననే, తనను మాత్రమే ఆరాధించాలి అని శాషిస్తాడు (దాని 11:36-39; ప్రకటన 13:14-15; 2 థెస్స 2:4). విశ్వాసుల కాని వారందరు క్రీస్తు విరోధిని దేవునిగా కొలుస్తారు (2 థెస్స 2:11). క్రీస్తు విరోధిని ఎవరైతే ఆరాధించరో వారు 666 ముద్రను వేసుకోరు వారు చంపబడతారు (ప్రకటన 13:7,18).

ఆ రోజులు ఎంత భయంకరమైనవి అయినప్పటికీ, తనవైపు తిరిగిన వారికి ఇంకా క్షమాపణను అందజేస్తూనే ఉంటాడు.  మహాశ్రమల మధ్య కాలం ముందే 31/2 రోజుల కోసం తన ఇద్దరు ప్రత్యేక సాక్ష్యులను పంపించి తన శక్తిని ప్రదర్శిస్తాడు దేవుడు. వారు మోషే ఏలీయాలాగా ఉంటారు. వారికి ఏ అపాయంరాదు, ఎవరైనా వారిని చంపుటకు సిద్ధపడితే వారిని వారు హతం చస్తారు. వారు అద్భుతాలను చేస్తారు, కరువులను తెగుళ్లను తీసికొని వస్తారు (ప్రకటన 11:1-13).

**మహాశ్రమల రెండవ అర్థభాగము:** ఇది మొదటి దానికంటె మరింత దుర్భరంగా ఉంటుంది.

**బూర తీర్పులు** - ఆఖరు 31/2 సంవత్సరాల కాలం విస్తరించి ఉంటాయి. (ప్రకటన 8:7-9; 11:15-19).

మొదటి బూర: ఊదినప్పుడు రక్తముతో మిళతమైన వడగండ్లును అగ్నియు పుట్టి భూమిపైన పడవేయబడును. అందువలన భూమి మూడవ భాగము, చెట్లలో మూడవ భాగము పచ్చగడ్డి మొత్తము కాలిపోవును (8:7వ)

రెండవ బూర : ఊదినప్పుడు అగ్నిచేత మండుచున్న పెద్దకొండవంటిది ఒక్కటి సముద్రములో పడవేయబడెను. అందువలన సముద్రములో మూడవ భాగము

రక్తమాయెను. అందులోని జంతువులు మూడవ భాగము చచ్చెను. ఓడలో మూడవ భాగము నాశనమాయెను (8:8–9).

మూడవ బూర : ఊదినప్పుడు దివిటీవలె మండుచున్న యొక పెద్దనక్షత్రము ఆకాశము నుండి రాలినదుల మూడవ భాగము మీదను నీటిబుగ్గల మీదను పడెను. అందువలన నీళ్లలో మూడవ భాగము మాచిపత్రియాయెను.

నాలుగవ బూర: ఊదినప్పుడు సూర్యచంద్ర నక్షత్రములలో మూడవ భాగము చీకటి కమ్మునట్లును, పగటిలో మూడవభాగము సూర్యుడు ప్రకాశింపకుండునట్లును వాటిలో మూడవ భాగము కొట్టబడెను (ప్రకటన 8:12–13; మత్త 24:27–31)

ఐదవ బూర: ఊదినప్పుడు మొదటిశ్రమ పొగలోనుండి మిడతలు భూమి మీదికి వచ్చి అవిశ్వాసులను ఐదునెలలపాటు కుట్టును. తేలు కుట్టినప్పుడు కలుగునొప్పి కలుగును (ప్రకటన 9:1–12).

ఆరవ బూర: ఊదినప్పుడు –రెండవ శ్రమ –ఇరవైకోట్ల సాతాను సైన్యము మనుష్యులలో మూడవ భాగం చంపబడెను (9:13–19).

ఏడవ బూర : మూడవ శ్రమ – భూకంపము –యెరూషలేములో ఏడువేలమంది మరణం (ప్రకటన 11:15–19).

**పాత్రల తీర్పు**: మహాశ్రమల ఆఖరు సంవత్సరంలో ఈ తీర్పు జరుగును (ప్రకటన 16:2–21). ఆర్మీగిద్దోను యుద్ధంతో ముగించును.

మొదటి పాత్ర :కౄరమృగము యొక్క ముద్ర గలవారికిని (666) దాని ప్రతిమకు నమస్కారము చేయువారికిని బాధకరమైన చెడ్డపుండు పుట్టెను (16:2)

రెండవ పాత్ర: సముద్రము పీనుగురక్తము వంటిదాయెను – సముద్రములో ఉన్న జీవజంతువులన్నియూ చచ్చెను (16:3).

మూడవ పాత్ర: జలధారలు రక్తమయమాయెను ఐగుప్తులో తెగులువలె (16:4–7).

నాలుగవ పాత్ర: సూర్యుని అగ్ని (వేడిమి)తో కాలిపోయింది (16:8–9).

ఐదవపాత్ర: చీకటి కమ్మెను –ఐగుప్తులో తొమ్మిదవ తెగులువలె (16:10–11)

ఆరవపాత్ర: యుఫ్రటీస్‌నది ఎండిపోయింది (పశ్చిమదిశ నుండి ఇశ్రాయేలు మీదికి సైన్యం కదిలివచ్చునట్లుగా) (16:12).

ఏడవపాత్ర: మహా భూకంపము–పట్టణాలు కూలిపోయెను ఐగుప్తులో ఏడవ తెగులు లాగా (16:17–21).

**ఉత్తర భాగము** (రష్యా) దేవునిచే ఓడింపబడగా, అధికార సమతుల్యత దెబ్బతింటుంది, అప్పుడు క్రీస్తువిరోధితో పాటు పశ్చిమ భాగము పాలస్తీనాను ఆక్రమించుటకు బయలుదేరును (దాని 11:36–42). క్రీస్తు విరోధి దేశాలను, ఏకంచేసి ఒక ఫ్రంట్‌ను ఏర్పాటు చేస్తాడు (ప్రకటన 13:7; 17:13; కీర్త 2:1–3). తూర్పు భాగం వారు దాడి చేస్తారేమోనని పర్వతాలను కొండలను దృఢపరుస్తారు (జెకర్యా 12:2–3; 14:1–3). ఉత్తర భాగము ఉనికిని కోల్పోయినందువలన, తూర్పు భాగము 20కోట్ల సైన్యంతో పాలస్తీనా ఆక్రమించుటకు బయలుదేరును (ప్రకటన 9:14–16). ఆ విధంగా అర్మీగిద్దోను యుద్ధానికి అంకురార్పణ జరుగును.


**అన్వయము**: ప్రత్యక్ష గుడారం ద్వారా మనం నేర్చుకునే స్పష్టమైన పాఠం ఏదనగా, దేవుడు పరిశుద్ధుడు (కీర్త 99:9; యెష 6:3; ప్రకటన 4:8). ఆయన పాపాన్ని ద్వేషిస్తాడు, ఒకరోజున ఆయన పాపానికి తీర్పుతీర్చుతాడు. ప్రస్తుతానికి చెడు తీర్పునుండి తప్పించుకున్నంత మాత్రాన అయిపోయిందనుకోకూడదు. ఒక రోజున న్యాయం జరుగబోతుంది. అదే మహాశ్రమల కాలం. దేవుడు పాపం, కీడు, తిరుగుబాటులను ఏమనుకుంటాడో చూపిస్తాడు. ఆయన సందేశం స్పష్టంగా ఉంటుంది. ఆయన పాపాన్ని ద్వేషిస్తాడు. మనం పాపం చేసినప్పుడు మన మధ్య దేవుని మధ్య సంధి చేకూర్చేది యేసుక్రీస్తు రక్తము (1 యోహా 1:7). మనం దేవుని ఉగ్రత పాలుకాము ఎందుకంటే యేసు దానిని సిలువ మీద భరించాడు మన కోసం (రోమా 8:1). అంత మాత్రాన పాపం చేయడం మనకు ఫర్వాలేదని కాదు. ఆయన పరిశుద్ధుడు గనుక మనం కూడా పరిశుద్ధులైయుండాలని కోరుతున్నాడు (1 పే 11–18). దేవుడు నీ జీవితాన్ని గమనించినప్పుడు, నీవు పరిశుద్ధంగా జీవిస్తున్నట్లు కనుగొంటాడా లేదా పాపంలో జీవిస్తున్నట్లా? పాప కార్యాలను చేస్తూనే ఉంటాము (1 యోహాను 1:8,10). అయితే వెంటనే మన పాపాలను ఒప్పుకొని దేవుని క్షమించమని అడుగుతాము (1 యోహా 1:9). నీ జీవితంలో ఒప్పుకొనని పాపమేదైనా ఉంటే వెంటనే ఒప్పుకొనుము. ఆయన పరిశుద్ధుడు గనుక మీరును పరిశుద్ధులై యుండుడి.

**మహాశ్రమల ముగింపు :** యేసు ప్రవచించినట్లు ప్రసవవేదనకు సమాప్తి ఏమిటంటే

ఆయన రెండవ రాకడ. సూర్యుడు, చంద్రుడు అంధకారమగుట, నక్షత్రాలు రాలిపోవుట, ఆకాశములు కదిలింపబడుట, క్రీస్తు మహిమా ప్రత్యక్షమగుట మున్నగు సూచనలు ఆయన రాకడ సమీపమైనదని తెలియజేయుచున్నవి (మత్త 24:27–31).

ఈ సమయంలో మెరుగుపరచలేనంతగా పరిస్థితి చేజారిపోవును, ఆఖరు ముగింపు సమీపించియున్నది దీనిని మహాభయంకరమైన ప్రభువు దినముగా పిలువబడింది. (యోవేలు 2:31; మలాకీ 4:5). యెరూషలేము వీధుల్లో ఇద్దరు సాక్ష్యుల మృత దేహాలు 31/2 దినాలు అందరు చూచునట్లుగా పడిఉంటాయి. తరువాత వారు అద్భుత రీతిగా బ్రతికి పరలోకానికి కానిపోబడతారు (ప్రకటన 11:7–12). ఈ సమయంలోనే ఆఖరు బూర మరియు పాత్ర తీర్పులు జరుగును (ప్రక 11:15–19; 16:17–21).

ఆ తరువాత **ఆర్మిగిద్దోను యుద్ధం**. ప్రపంచంలోని సైన్యాలు అన్ని ఏకమై ఒకరితో ఒకరు తలబడపోతున్నారు. తనతో పరలోకంలో వున్న తన ప్రజలతోను, దూతలతోను ప్రభువు ప్రత్యక్షమౌతాడు. ఆయన తనను వ్యతిరేకించే వారిని ఓడిస్తాడు (యోవేలు 3:1; 3:11–16; దానియే 11:40–45; జెకర్యా 12:1–9); 14:1–5; యెష 33:10; 34:24; యిర్మీ 25:27–33) మెగిద్దో పట్టణం నుండి అన్ని దేశాలు ఏకంగా కూడి వస్తాయి (యెహె 38:9; ప్రకటన 16:16). యెహూషా పాతు లోయ నుండి దక్షిణ దిశగా (యెరూష 3:2), యెరూషలేములోనికి వస్తాయి (జెకర్యా 12:2; 14:1–3()). ఆ తరువాత ఏదోము వరకు (యెష 34:1–6; 63:1) 200మైళ్ల దూరం ఆయన తిరిగి వచ్చినప్పుడు ఈ సైన్యాలు సమూలంగా నాశనం చేయబడతాయి (ప్రక 11:5; 19:10–20; కీర్త 2:2; జెకర్యా 12:1–9; 14శ1–4; యెష 33:1–34:17; 63:1–6; 66:1–6). యిర్మీ 25:27–33; దాని 11:45). ఈ ఓటమితో అన్యజనుల కాలము ముగియును. అది బబులోను చెర నుండి ఆరంభమై యెరూషలేమును ఏలిన కాలము వరకు (లూకా 21:20). ఇప్పుడు యేసు తన సింహాసనాన్ని అధిరోహిస్తాడు. యూదులు పునరుద్ధరించబడతారు. ఇదే ఆయన రెండవ రాక.





**పటము -16** మహాశ్రమలు

**అన్వయము :** మనం పాపంతోను, కీడుతోను నిండియున్న లోకంలో జీవిస్తున్నాం. ఇంత ఘోరమా అని ఆశ్చర్యపడిపోతుంటాం. గాని. మహాశ్రమలకాలంలో నేటికంటే మరింత ఘోరంగా శ్రమలు రాబోతున్నాయి. ఇప్పుడు దేవుడు తన ప్రజలు ఉండుటను బట్టి పాపాన్ని, కీడును అదుపులో ఉంచాడు(మత్త 5:13); ఆయన ఆత్మను బట్టి (2 థెస్స 2:6). ఎప్పుడైతే ఆయన ప్రజలు ఎత్తబడతారో, మనతోపాటు పరిశుద్ధాత్ముడు కూడా కొనిపోబడతాడు. అప్పుడు పాపానికి కీడుకు అదుపు లేకుండాపోయింది. ఇప్పుడు లోకం ఎంతో చెడిపోయినట్లుగా అనిపిస్తుందా? మన కోసం దేవుడు ఈ విధంగా నియంత్రణలో ఉంచాడు. మానవ హృదయంలో కీడు ఎంత ఘోరమైనదో తక్కువగా అంచనావేయకూడదు (ఆది 6:5).

# 13. యేసు రెండవ రాకడ

రెండవ రాకడను మహిమకరమైన ప్రత్యక్షతగా చెప్పబడింది. బైబిలులో 318 సార్లు ప్రవచించబడింది (తీతు 2:13). యేసు పరలోకం నుండి తానే దిగివచ్చును, మనం ఆయనతోపాటు ఉంటాము (దాని 7:13–15; మత్త 26:62–65). ఏకమై కూడివచ్చిన సైన్యాన్ని తన నోటనుండి వచ్చు ఒక్కమాట లయం చేయునా, అర్మీగిద్దోను యుద్ధం (ప్రకటన 19:11–20). ఆయన రాకడను ప్రతినేత్రము చూచును (జెకర్యా 14:3–5; అ.కా. 1:9–4; దాని 7:13–15), తమ మెస్సీయాను తిరస్కరించినందుకు




**పటము -17 రెండవ రాకడ**

యూదులు దు:ఖస్తారు (జెక 12:10–14).

ఓలీవల కొండమీదికి ఆయన దిగి వస్తాడు (జెకర్యా 14:5; ప్రకటన 14:1). 1,44,000 మంది ఆయన రాకడకై ఎదురుచూస్తారు (ప్రకటన 14:1). తూర్పు ద్వారం గుండా ఆయన యెరూషలేములోకి ప్రవేశిస్తాడు (యెహె 43:1–4). యెహెజ్కేలు దినాలలో దేవుని మహిమ భూమిని విడిచి వెళ్లిన స్థలం ఇదే (యెహె 10:18–19, 11:22–24). యేసు భూమిమీద వున్నప్పుడు, దేవుని మహిమ ఆయనలో నివాసం చేసెను (యోహా 1:1–14; మత్తయి 17:1–3; మార్కు 9:21).

ఇప్పుడు దేవుని మహిమ క్రైస్తవులలో నివాసం చేస్తుంది. ఎందుకనగా ఆయన ఆత్మ మనలో నివాసం చేస్తున్నాడు గనుక ( 1 కొరింథీ 3:16–17; 6:19; 2 కొరి 6:16).

**అన్వయము:** ఎప్పుడైతే జీవితం దుర్భరమౌతుందో అప్పుడు యేసు తిరిగి రాబోవుచున్నాడని గుర్తుకు తెచ్చుకొనుము. ఆయన వచ్చాక సమస్తం చక్కబెట్టును అదే మనకు శుభప్రధమైన నిరీక్షణ (తీతు 2:14–14). ఆయన సమస్తాన్ని తన ఆధీనంలో ఉంచుకొనియున్నాడు, ఆయన జయశాలి. నిరీక్షణ అంటే కోరిక, అభిలాష అని కాదు గాని కచ్చితంగా జరుగబోయే దానిమీద దృఢమైన నమ్మకం. కాబట్టి నమ్మకంగా ఉండుము, నీవు ఎలాంటి సమస్యను ఎదుర్కోబోవుచున్నప్పటికీ యేసు తిరిగి రాబోవుచున్నాడు. ఆయన త్వరలో వస్తున్నాడు.

చరిత్రలో నుండి ఒక కథ ఈ విషయాన్ని విశధం చేస్తుంది. ఒకదేశం మీదికి మరో దేశం ఆక్రమించకునేందుకు దాడికి సిద్ధమైంది. ప్రజలందరు కోటలోకి వెళ్లి తమనుతాము కాపాడుకొనే ప్రయత్నం చేస్తున్నారు. అయితే పరిస్థితి చేజారిపోతుందే మోననే భయం వారిని వెంటాడుతుంది. వారితో స్నేహ పూర్వకంగా వ్యవహరించే మరోదేశము తమ సైన్యాన్ని వీరికి తోడుగా పంపించుచున్నాము అని కబురు పెట్టింది. వారు వస్తుండగా కోటలో వున్న వారికి ఒక వర్తమానాన్ని పంపించారు. కోటను అట్టే పట్టుకొని యుండండి, మేము వస్తున్నాము. దేవుడు మనకందించే సందేశం కూడా అదే. కనిపెట్టుకొని యుండుడి, నేను వస్తున్నాను. నీ శ్రమలను బాధలను తొలగిస్తాను. కాసేపు ఓపిక పట్టండి!

# 14 తీర్పు మరియు ఆశీర్వాదము


**దేవుని శత్రువుల మీద తీర్పు ఆ తదుపరి తీర్చబడును**. సాతాను మరియు అతని అనుచరులు (దయ్యాలు) వెయ్యేండ్లపాటు చెరలో బంధింపబడుదురు గనుక దేవునికి వ్యతిరేకంగా తన ప్రజలకు వ్యతిరేకంగా వెయ్యేండ్ల పాలన కాలంలో అనగా రాజ్యపాలనలో (యెహె 28:1–10; ప్రకటన 20:1–3) పనిచేయలేరు. క్రీస్తు విరోధి మరియు అబద్ధప్రవక్త సజీవంగానే నరకంలో పడద్రోయబడుదురు వారు అందులో నిత్యం ఉండెదరు (ప్రకటన 9:20; దాని 7:20; 8:25; 11:45). అవిశ్వాసులు అందరు భౌతికంగా చంపబడుదురు (ప్రకటన 19:21; మత్తయి 24:36–41; 25:31–46). తరువాత వారు తీర్పుకు గురి అవుతారు.

దేవుని ప్రజల మీద దీవెనలు వర్షం కురియును మరియు బహుమానాలు బహూకరించబడును. భూమి మీద సజీవులైన విశ్వాసులు హతసాక్షులుకానివారు వెయ్యేండ్ల కాలంలో కూడా జీవిస్తారు (మత్త 25:31–46). భూమిమీదనున్న విశ్వాసులైన యూదులు యెరూషలేములో కూడుకుంటారు. యెరూషలేము ప్రపంచ కేంద్రంగాను, దేవుని సింహాసనము గల పట్టణంగా విరాజిల్లును (2 సమూ 7:9; మీకా. 4:1–8; యెష 60:1–3; ద్వితీ 30:1–10). సిలువకు ముందు చనిపోయిన పాతనిబంధన విశ్వాసులు పరలోకంలో తాత్కాలిక శరీరాలతో ఉంటారు. మహాశ్రమల కాలంలో వున్న విశ్వాసులు చనిపోయి పరలోకం వెళ్లినవారు కూడా పునరుత్థానం చెందుతారు, వారు కూడా బహుమానాలు పొందుకుంటారు (ప్రకటన 20:4–6; 14:11–16; 6:9–11; యెష 26:19; దాని 12:1–2).

**అన్వయము:** దేవుడు అన్నింటికంటె ముఖ్యముగా తన ప్రజలలో చూచేది నమ్మకత్వాన్ని (1 కొరింథి 4:2). మనకు ఎంత తెలుసో లేదా మనం ఏమిచేయగలమో అనికాదు – ఆయన మనకు జ్ఞానాన్ని నైపుణ్యాన్ని ఇచ్చాడు, ఆయనకు ఇష్టమైతే, ఆయన వాటి వెనక్కి తీసుకోవచ్చును. మనకున్న సమస్తం ఆయన యొద్దనుండే వస్తాయి. ఆయనను సేవించుటకు స్వేచ్ఛా చిత్తాన్ని ఆయన ఇచ్చాడు. ఆయనను సేవించమని బలవంతం పెట్టడు ఆయనకు మనం ఎంత నమ్మకంగా ఉన్నామో దానినే ఆయన చూస్తాడు (లూకా 19:11–27; మత్త 24:45–25:30). ఆయన నిన్ను చూసినప్పుడు నీవు నమ్మకమైన వ్యక్తిగా కనబడుచున్నావా? నీవు ఆయనను

సంతోషపెట్టాలని కోరుకుంటే నీ ఆలోచనలోను క్రియలలోను నమ్మకంగా ఉండుము. ఆయన నీ పట్ల నమ్మకంగా ఉన్నాడు (1 కొరింథీ 10:13; 2 కొరింథీ 1:18). నీవు ఆయన పట్ల నమ్మకంగా ఉన్నావా?

# పు న రు:త్థా నా లు




పటము-18: పునరు:త్థానాలు

# 15. వెయ్యేండ్ల పాలన

వెయ్యేండ్ల పాలనను 'రాజ్యం' అని కూడా పిలుస్తారు. సృష్టి నిర్మాణం జరిగినప్పటి నుండి జరిగిన సంగతుల ముగింపు. ఆయన మొదటిసారి వచ్చినప్పుడు మెస్సీయాగా వారును యేసును అంగీకరిస్తే రెండు వేల సంవత్సరముల పూర్వమే ఇది జరిగిపోయి ఉండేది. ఈ సమయంలో భూమి ఏదేను తోట స్థితికి చేరుకుంటుంది (మత్త 13:31-33).

ఈ సమయంలో ఎలాంటి స్థితిగతులు ఉంటాయో అనేక లేఖన భాగాలు మనకు చెబుతాయి. క్రీస్తు ఆయన సింహాసనము మీద రాజ్యపాలన చేస్తాడు (జెకర్యా 14:9). ఆయన ప్రవక్త (పాత నిబంధన - గతం); ఆయన యాజకుడు (నూతన నిబం ధన - ప్రస్తుతం); ఆయన రాజు (వెయ్యేండ్ల పాలనలో -భవిష్యత్).





**సాతాను, దయ్యాలు బంధింప బడతారు**

పటము-19: **వెయ్యేండ్ల పాలన**

యెరూషలేము ప్రపంచానికి కేంద్రంగా ఉంటుంది (జెకర్యా 8:3; 3:14-17). దేవాలయం పున:నిర్మాణం జరుగుతుంది, భూవివాదం సమసిపోతుంది (యెహె 40-48, క్రింద ఇవ్వబడిన పటము -20ను చూడుము). ఇశ్రాయేలు హెచ్చించబడును (యెష 62:1-12). నూతన హృదయం వారికియ్యబడును (యిర్మీ 31:33-37; 32:37-41; యెహె 36:24-28). ప్రతి ఒక్కరు క్రీస్తును ఆరాధిస్తారు (యెష 12:1-6; 26:1-19; 35:10; ఆమోసు 9:11-12).

విశ్వాసులు క్రీస్తుతో పాటు పరిపాలన చేస్తారు (ప్రకటన 3:21; 5:9-11;

11:15-18; 15:3-4; 19:16; 20:4-6). భూమి మీద ఆఖరికి యూదులు సురక్షితంగా ఉందురు (యెహె 20:33-38). హతసాక్షులు కాని యూదులు, అన్యులు వెయ్యేండ్ల పాలనలో భూమిమీద భౌతికశరీరాలతో కొనసాగుతారు (మత్త 25:31-46). అబ్రాహాముకు మరియు అతని సంతతికి దేవుడిచ్చిన వాగ్దానం ఈ విధంగా నెరవేరుతుంది (1 సమూ 7:8-17).ఆదాము, హవ్వలు పాపంలో పడిపోకపోతే ఏ విధంగా ఉండే వారో ఆ విధంగా వారు పెండ్లి చేసుకుని




**పటము 20 - వెయ్యేండ్ల కాలంలో దేవాలయం (యెహె 40-46)**

సంపూర్ణస్థితిలో పిల్లల్ని కంటారు.

వెయ్యేండ్లపాలనలో భూమి మీద జీవించేవారి జీవన విధివిధానాలు కొండమీద ప్రసంగంలో పొందుపరచిన విధంగా ఉంటాయి (మత్త 5-7 అధ్యా); నీతి బహుగా విస్తరించును (యెష 11-5; యిర్మియా 33:15-16; యెహె 34:23-24). అన్ని చోట్ల విశ్రాంతి, సమాధానము, ఆనందం ఉండును (యెష 11:10; 25:1-12; 54:11-14; యిర్మీ 23:5-6; 31:10-14; యెహె 34:11-15; జెకర్యా 8:3-6). భూమి దీవించబడును. ఫలవంతంగా ఉండును (కీర్త 72:16; యెష 27:6; 35:1-2; 7-9; 55:12-13; యెహె 34:11-15; 26-27; 36:30-38; యోవేలు 3:7-21; ఆమోసు 9:13-15; జెకర్యా 8:12). జంతువులు మనుష్యులను చూచి భయపడవు (యెష 11:6-8; యెహె 34:25); బాధ, మరణం ఉండవు (యెష 65:20,22,11:9; 60:18; యిర్మి 23:5-6). వెయ్యేండ్ల పాలన కాలంలో పరిస్థితులు ఎలాగుంటాయో వివరించే ముఖ్యలేఖన భాగాలు: యెహె 40:1-4; యోవేలు 3:17-21; యెష 11:7; 65:25).

**అన్వయము** :ఆఖరికి, అందరికి న్యాయం జరుగుతుంది, భద్రత చేకూరుతుంది (యిర్మీ 22:1-4; విలా 3:35-36). అందరూ సమాధానంతో ఉంటారు(యెష 11:6;65:25). మనందరిలో వున్న తృష్ణ ఇదే. దేవుడు సమస్తాన్ని నియంత్రణలో ఉంచుకుంటే, పరిస్థితి ఇంతఘోరంగా ఎందుకు ఉంది అని మనమందరం ప్రశ్నిస్తాం. అయితే వెయ్యేండ్ల పాలన కాలంలో ఆ ప్రశ్నే తలెత్తదు – అన్ని సవ్యంగా జరుగుతాయి. భూమిమీద తన రాజ్యాన్ని స్థాపించుటకు దేవుడు ఎందుకు ఇంకా కనిపెడుతున్నాడు? ఆయన ఎందుకు ఎదురుచూస్తున్నాడంటే అనేకులు రక్షింపబడుటకు, నిత్యజీవము పొందుటకు ఆయన యొద్దకు వచ్చేందుకు అవకాశం ఇచ్చేందుకే (యోహా 3:16-21; 1 తిమో 2:4). ఓపికతో ఉండుము ఆయన వస్తున్నాడు. వెయ్యేండ్లపాలన తదుపరి నిత్యత్వంతో పోల్చితే ఈ స్వల్పకాలం ఒక లెక్క కాదు. ఈ సమయాన్ని అనేకులు నిత్యత్వం కోసం ఆయన యొద్దకు వచ్చేలా ఆయనకోసం జీవించుటకు వాడుము.


# 16. సాతాను చివరి తిరుగుబాటు

వెయ్యేండ్ల పాలన అనంతరం, సాతానుకు విడుదల కలుగుజేయబడును. దేవునికి వ్యతిరేకంగా ఆఖరి తిరుగుబాటు చేయును (ప్రకటన 20:7–10). వెయ్యేండ్లపాలనలో పుట్టిన బిడ్డలు బాహ్యంగా దేవుని నియమాలకు కట్టుబడి ఉంటారు గాని వారి హృదయాలలో విశ్వాసం ఉండదు. వారు కూడా ఈ తిరుగుబాటుకు మద్దతు పలుకుతారు. అనుకూల పరిస్థితులు మనిషిని పాపం చేయకుండా నిరోధించలేవు. పాపం అంతరంగంలోనే ఉంటుంది (పాప స్వభావం) బాహ్యంగా ఉండదు (చుట్టు వున్న సామాజిక పరిస్థితులు). సాతాను, అతని అనుచరులు వెంటనే నాశనం చేయబడి నరకంలో పడ ద్రోయబడుదురు (ప్రకటన 20:7–10). బైబిలులోని మొదటి ప్రవచన నెరవేర్పు ఇది. యేసు సాతానును ఓడిస్తాడు (ఆది 3:14–15).

**అన్వయము:** భూమి మీద యేసు సుపరిపాలనలో వెయ్యేండ్లు జీవించినప్పటికీ, సాతాను అతని అనుచరులు వెయ్యేండ్లు కాలం బంధింపబడినప్పటికీ, అవకాశం దొరికినప్పుడు కోట్లాది మంది దేవునికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేస్తారు. ఎందుకనగా మానవుని హృదయంలోనే పాపం ఉంది (యిర్మీ 17:9; ద్వితీ 6:5). జీవన స్థితిగతులు ఎంత బాగా ఉన్నప్పటికీ పాపస్వభావం గల మనిషి పాపంవైపే మొగ్గు చూపుతాడు. డబ్బుబాగా ఉన్నంత మాత్రాన పాపం తొలగిపోదు, కేవలం యేసు రక్తము మాత్రమే మానవుని పాపాన్ని కడిగివేసి పవిత్రపరచును (యోహాను 14:6; 1 యోహాను 1:7). నీవు పాపంలో పడిపోయి పరిస్థితులు ప్రభావం వలన అలాగు జరిగిందని అనుకోకూడదు. మనలోనుండే పాపం బయలు దేరుతుంది (యాకోబు 4:1–3). ఎవరిని, దేనిని నిందించకూడదు. జీవితం ఎంత పరిపూర్ణంగా ఉన్నప్పటికీ, మనిషి పాపం చేస్తూనే ఉంటాడు. దానికి ఒకే ఒక పరిష్కారం యేసు (రోమా 6:23; యోహా 18:11).

# 17. మహా దవళ సింహాసనపు తీర్పు

ఆదాము హవ్వలకాలం నుండి అన్ని యుగాలలోని అవిశ్వాసులు, దవళ సింహాసనపు తీర్పుకు గురౌతారు. ఆ తరువాత వారు నరకంలోకి పడద్రోయ బడుదురు (మత్త 13:37–43; 48–50; ప్రకటన 20:11–15). మహాశ్రమల అనంతరం క్రీస్తు విరోధి అబద్ధ ప్రవక్త ఇద్దరు సజీవంగా నరకంలో పడవేయబడతారు (ప్రకటన 19:20). ఇప్పటి వరకు దేవుని ఉచితమైన రక్షణ వరాన్ని స్వీకరించని వారు నరకంలాంటి తాత్కాలిక స్థలంలో ఉంచబడతారు (లూకా 16:19–31). ఈ తీర్పుకు గురైయ్యే ప్రతివారు వారికి జరుగబోయే విషయాన్ని ఎరుగుతారు. నిత్యనాశనమే తమ గతి అని వారికి తెలుసు, దేవుని వైపు మళ్లే అవకాశం వారికి ఇవ్వబడినప్పటికి తృణీకరించినదాని ఫలితం ఇది అని దేవుడు వారికి చూపిస్తాడు.




**పటము –21**:మహా **దవళ సింహాసనపు తీర్పు**


నిత్యత్వంతో సాతాను అతని అనుచరుల సమూహం నరకాగ్ని పాలగుదురు (యూదా 6; ప్రకటన 20:10; మార్కు 3:29). నరకం వాస్తవమైన స్థలం, కల్పన కాదు. అదేదో సాదృశ్యం రూపకం కాదు. పరలోకం ఏ విధంగా వాస్తవమో నరకం కూడా వాస్తవమే. అవిశ్వాసులు, సాతాను దయ్యాలు నిత్యం నరకాగ్నిలో మగ్గిపోదురు (మార్కు 3:29; ప్రకటన 20:10).

**అన్వయము** :కొందరంటారు అందరు దేవుని యెదుట నిలువబడే సమయం ఒకటి ఉంది, అప్పుడు దేవుడు వారిని మీరు పరలోకం వెళ్తారా? నరకం వెళ్తారా? అని అడుగుతాడు అని చెబుతారు. ఇది ఎంత అభూతకల్పనో కదా! ఎవరైతే

రక్షణ నిమిత్తం యేసు క్రీస్తు నొద్దకు వస్తారో వారు ఎన్నడును తీర్పుకు గురికారు. వారి పాపాలు సిలువమీద ఎప్పుడో తీర్పుకు గురైనవి (రోమా 8:1; 4:7–8; 5:1; యోహా 3:18–19; 5:24; గలతీ 3:13).

నీవు యేసునందు విశ్వాసముంచినట్లయితే, నీ పాపాల విషయంలో తీర్పుకు గురి కాకుండా, పరలోకంలో నిత్యం ఉంటావు. నిత్యత్వం కోసం నీవు సంపూర్ణంగా, మొత్తంగా క్షమించబడ్డావు (కీర్తన 103:3–14).

# 18. నిత్యత్వపు స్థితి (పరలోకం)




కొన్ని భారీ మార్పులతో సమస్తము నిత్యస్థితిలోకి చేరుకుంటాయి. (2పేతురు 3:13). కాలము ప్రసక్తిఉండదు. నిత్యత్వం అంటే అనంతమైన కాలము అని కాదు గాని కాలము అనేది ఇక ఏ మాత్రం పరిగణించ బడదు. కాబట్టి అంతం అనేది అప్రస్తుతం రాజ్యాంతంలో భూమిమీద జీవించే విశ్వాసులు పున:రుత్థాన శరీరాలను పొందుకొంటారు.

పటము -22: **నూతన యెరూషలేము**

వారితో పాటు రాజ్యపాలన సమయంలో మరణించిన విశ్వాసులు కూడాను (ప్రకటన 21:24). నూతన యెరూషలేము అనే నిత్యపట్టణము ఒకటి ఉంటుంది. యోహా 14:1-3; ప్రకటన 21:1-2; 9-27 దాని పరిమాణము చంద్రుని పరిమాణమంత (పటము 22 చూడండి)

ప్రకటన గ్రంథం ముగింపులో ఏదోనుతోటలో పోగొట్టుకున్న వన్నియు తిరిగి పునరుద్ధరించబడతాయి. బైబిలు ఆరంభానికి, బైబిలు ముగింపుకు మధ్య సన్నిహిత సంబంధాన్ని ఈ క్రింద ఇస్తున్నాము. పతన ఫలితాలు (పాపం మరియు శాపము) అంతమైపోతాయి. ( చూడుము పటము-23: ఆదికాండం మరియు ప్రకటన గ్రంథం).

| ఆదికాండం | ప్రకటన గ్రంథం |
|---|---|
| "ఆదియందు దేవుడు భూమ్యాకావమును సృజించెను" (ఆది 1:1) | క్రొత్త ఆకాశమును క్రొత్త భూమిని చూచితిని (ప్రకటన 21:1) |
| "దేవుడు ఆరిన నేలకు భూమి అని పేరుపెట్టెను, జలరాశికి ఆయన సముద్రముని పేరుపెట్టెను (ఆది 1:10) | సముద్రమును ఇకను లేదు (ప్రకటన 21:1) |
| చీకటికి రాత్రి అని పేరు పెట్టెను (ఆది 1:5) | చీకటి (రాతి)) లేదు (ప్రకటన 21:25) |
| దేవుడు ఆ రెండు గొప్ప జ్యోతులను అనగా పగటిని ఏలుటకు పెద్దజ్యోతినిరాత్రి ఏలుటకు చిన్నజ్యోతిని చేసెను (ఆది 1:16) | ఆ పట్టణములో ప్రవేశించుటకు సూర్యుడైనను చంద్రుడైనను దానికక్కర్లేదు (ప్రకటన 21:23) |
| "నీవు వాటిని తినుదినమున నిశ్చయముగా చచ్చెదవని నరుని కాజ్ఞాపించెను" (ఆది 2:17) | మరణమిక ఉండదు; దు:ఖమైనను, ఏడ్పైనను వేదనయైనను ఇక ఉండవు (ప్రకటన 21:4) |
| "నీ ప్రయాసమును.. మిక్కిలి హెచ్చించెదను" (ఆది 3:16) | |
| "నీ నిమిత్తము నేల శపింపబడి యున్నది" (ఆది 3:17) | శాపగ్రస్తమైన దేదియు దానిలో ఉండదు. |
| సాతాను ఏదేను తోటలో ఆదామును వెళ్లగొట్టెను" (ఆది 3:24) | అగ్నిగుండంలో సాతాను, మనుష్యులు దేవుని ముఖదర్శనం చేసికొందురు (ప్రకటన 22:4) |
| మొదట ఆదాము, అతని భార్య (ఆది 2-4) | చివరి ఆదాము, వధువు (రోమా 5) |

| | |
|---|---|
| పాపంద్వారా భూలోక స్వర్గం, జీవవృక్షము, దీవెన నది అన్నీ పోయాయి | క్రీస్తు మరణము ద్వారా దేవుని స్వర్గము జీవవృక్షము, జీవనది, తిరిగి పొందగలము |
| పాపాన్ని కప్పుటకు మొదటి బలి పశువు | సింహాసనము మధ్యలో దేవుని గొఱ్ఱెపిల్ల |
| సర్పము ఏదేను తోటలో | అపవాది "ఆ సర్పము" బయటికి త్రోసి వేయబడినది. |
| మొట్టమొదటి హత్య<br>బబులోను/బాబేలు గోపురం | నిత్యత్వంలో అవేవియు ఉండవు<br>బబులోను వినాశనము |
| మానవ పట్టణం | దేవుని పట్టణము |
| పాపం వలన విచారం, మరణం బాధ ప్రవేశం | కన్నీటిని తుడుచును, మరణం, బాధ, వేదనలు ఇక ఉండవు |

ఇక నుండి జీవితం పరిపూర్ణంగా ఆనందంగా ఉంటుంది (ప్రకటన 21:1-22-20) నిత్యత్వంలో పరలోకంలో ఉండనివి కొన్ని వున్నవి (ప్రకటన 21-22): సముద్రము ఉండదు (21:17; కన్నీళ్లుండవు, మరణము ఉండదు, విచారము, దు:ఖము ఉండదు (21:4). పాపులు ఉండరు (21:8). భయం ఉండదు(21:12). సూర్యుడుగాని, చంద్రుడుగాని ఉండరు (21:23). రాత్రులుండవు (21:25), పాపము లేదు కీడు ఉండదు (21:27). రోగాలుగాని గాయాలుగాని ఉండవు (22:2). శాపములుండవు (22:3).



నిత్యత్వంలో పరలోకంలో ఉండేవి (ప్రకటన 21-22) అందులకు దేవునిలో సహవాసము (21:3,7,22). అనంతమైన నూతనత్వము (21:5), జీవజలం (21:6,22:1). ఊహించలేని సౌందర్యం (21:11-21), రాజీలేని భద్రత (21:2). విశ్వాసుల మధ్య విడిపోని ఐక్యత; అపరిమితమైన పరిశుద్ధత (21:16), సాటిలేని పరిమాణం (21:16), చెప్పజాలని సంపద (21:18-27), అనంతమైన వెలుగు 21-23; 22:5), నిర్బంధంలేని ప్రవేశం (21:25). జీవవృక్షం నుండి అనంతమైన ఫలము (22:2),

తన సింహాసనంమీద అనంతమైన పరిపాలన (22:5).

పరలోకం విశ్రాంతి స్థలము(హెబ్రీ 4:1-11; ప్రకటన 14:13), సంపూర్ణ జ్ఞానము (1 కొరి 13:12), పరిశుద్ధత (హెబ్రీ 12:14; ఎఫెసీ 2:21), ఆనందం (1 థెస్స 2:19; యూదా 24), మహిమ (2 కొరింథీ 4:17), మరియు ఆరాధన (ప్రకటన 7:9-12; 19:10). ఇది నిత్యత్వం వరకు కొనసాగును (యోహా 6:5; 1 పే 1:25; 2 పేతురు 3:18 2 యోహా 2; హెబ్రీ 13:8; ప్రకటన 1-8; 22:13).

**అన్వయము:** నిత్యము అనేది మనకు అర్థంకాని పదం మనకు తెలిసినంతవరకు ప్రతిదానికి ఆరంభం, ముగింపు ఉంటాయి. ప్రతిదానికి ముగింపు ఉంటుందని మన ప్రస్తుత అనుభవము అయినందున, ముగింపులేని జీవితాన్ని ఊహించడం కష్టమే. కొన్ని ముగించబడతాయి. నొప్పి, విచారం, శ్రమలు, అన్యాయం, ఇక ఉండవు. అయితే ఆనందం, శాంతి, యేసుతో సహవాసము అనంతమైనవి. ఈ చిన్ని జీవితాన్ని భరించుటకు వాటిని గుర్తు చేసుకోవడం వలన ఓపిక మనకు కలుగును. అయితే అది సత్యము (యోహా 11:25-26). అది మనకు కచ్చితమైన ధైర్యాన్నిస్తుంది. అందుకే దేవుడు చెబుతున్నాడు నేను వస్తున్నాను అని. నిత్యత్వం మనతో గడుపుటకోసం ఎదురు చూస్తున్నాడు (యోహా 14:3). అలాగే మనం కూడా ఆయనతో గడుపుటకే ఎదురుచూస్తున్నాము. అదెంతటి మహిమకారమైన సమావేశమో గదా!

**ముగింపు :** సమయము సమీపించినది గనుక ఈ ప్రవచన వాక్యములు చదువు వాడును, వాటిని విని యిందులో వ్రాయబడిన సంగతులను గైకొనువారును ధన్యులు” (ప్రకటన 1:3). నీవు ఈ గ్రంథాన్ని చదివితే, మనకోసము మరియు భవిష్యత్ పట్ల దేవుని ప్రణాళికగా నీవు గ్రహించి ఉంటావు. మనకోసం దాచివుంచబడిన వాటిని మనం ఎదగాలని దేవుడు కోరుతున్నాడు (యోహాను 15:15). నిత్యత్వం దానిని తెలుసుకోవడమేగాక, దానిని మనం జీవితాలకు అన్వయించుకోవాలని కోరుతున్నాడు. ఈ గ్రంథంలో నీవు నేర్చుకున్నవి నీ జీవితాన్ని మార్చి యేసుకోసం మరింత నమ్మకంగా జీవించుటకు దోహదపడాలి. నీ చుట్టు ఏమి జరుగుచున్న దేవునిలో ధైర్యము గలిగి సమాధానంతో ఉండాలి.

ఇంగ్లాండు దేశానికి విక్టోరియా మహారాణిగా ఉన్నప్పుడు, దేశంలో వున్న రైతులను

అనుకోకుండా దర్శించేది ప్రతిరోజు, పగలు రాణి దర్శించే అవకాశం ఉండేది కాబట్టి వారు ఆమె కోసం ఒక కుర్చీని సిద్ధంగా ఉంచేవారు. వారి గృహాలు శుభ్రంగా అలంకరించబడి ఉండేవి. ఆమె రాకడ కోసం దారివెంట కాపల కాచేవారు. ఆమె వస్తుందనే ఆశ వారిలో సంతోషాన్ని నింపి సిద్ధంగా ఉండేందుకు పురికొల్పేది. అలాగే యేసు మనలను దర్శింపరాబోవుచున్నాడనే సత్యము ఆయన కోసం కనిపెట్టేలా, ఆయన ప్రత్యక్షత కోసం పరిశుద్ధంగా ఉండి, ఎదురుచూసేలా చేస్తుందా? అలాగు మనలను చేయాలి.

"ఆమెన్ ప్రభువైన యేసు రమ్ము" (ప్రకటన 22:20)

# ప్రవచనాన్ని ఏ విధంగా వివరించాలి?

*-రెవ. డా.జెర్రీ స్మాయర్*

బైబిలులో 20% ప్రవచనాలే ఉన్నవి. కాబట్టి సరైన రీతిలో వివరించడం చాలా ప్రాముఖ్యమైనది. అనేకమైన ప్రవచనాలు అక్షరార్థంగా ఇప్పటికే నెరవేరాయి. కాబట్టి మిగతావి కూడా అక్షరార్థంగా నెరవేర బడతాయని మనకు తెలుసు. ఉదా: బబులోను అష్షూరు, ఫిలిష్తీయా, మోయాబు, దమస్కు, కూషు, ఐగుప్తు వినాశనాన్ని గూర్చి యెషయా 13-21 అధ్యాయంలో వున్న ప్రవచనాలు అక్షరార్థంగా నెరవేరాయి. ఇందులో కొన్ని దేశాలు తిరిగి ఉనికిలోకి వచ్చాయి. మరికొన్ని పూర్తిగా కనుమరుగై పోయాయి. ప్రవచన లేఖన భాగాలను వివరించుటకు, అన్వయించుటకు కొన్ని సూత్రాలను ఇక్కడ పొందుపరచాం.



**లేఖన భాగాలను అక్షరార్థంగా తీసుకోవాలి**. లేఖనాల భాష మరే ఇతర మాట్లాడే భాషలకన్నా భిన్నమైనదికాదు. అన్ని భాషలలో అర్థాలంకారాలు ఉంటాయి. మనం మాట్లాడేటప్పుడు అనేక అర్థాలంకారాలను, సాదృశ్యరూపకాలను వాడతాం. “మనం గొఱ్ఱెలలాంటి వారము” అని లేదా “మన దేవుడు బలమైనకోట” అని చెబుతాం. ఇవన్నియు సాదృశ్యరూపకాలేగాని అక్షరార్థాలుకావని మనకు తెలుసు. అయితే అన్నియు సాదృశ్యరూపకాలు కావు. “నేనే ద్వారము” అని యేసు అన్నప్పుడు ద్వారము అనగా నేమో అందరికి తెలుసు. కాబట్టి అర్థాలంకరాలను వాడుటవలన అక్షరార్థం మారదు.

ప్రకటన గ్రంథం విషయంలో ఇది మరీ విశేషంగా నిజం. ఒక గర్భిణిని గ్రద్ధ ఎత్తుకొని పోయి ఎడారిలో విడుచుటను ఎవరూ ఊహించలేరు (ప్రకటన 12:13-17)

ఇది మరో వాస్తవాన్ని గతంలో జరిగినది అయినా లేదా భవిష్యత్‌లో జరుగబోయేది అయినా దానికి సాదృశ్యరూపకం, గుర్తులను ఏ విధంగా వివరించాలో మనం

జాగ్రత్తగా ఎరిగి ఉండాలి. ఈ పక్షిరాజు అమెరికా అని కొందరు వివరిస్తారు.

ఎందుకంటే పక్షిరాజు అమెరికా జాతీయచిహ్నం. అసలు పాఠకులు ఏ విధంగా వారు అర్థంచేసుకున్నారో ఆ ఉద్దేశాన్ని గ్రహించి గుర్తులను వివరించాలి. యోహాను మొదట వ్రాసినప్పుడు పక్షిరాజు అంటె అమెరికా అని అప్పట్లో ఎవరూ ఊహించి ఉండరు గదా!

మనం ప్రతి గుర్తును గురించిన అన్ని వివరాలను అర్థం చేసుకోలేకపోయినా, రచయిత, దృష్టికోణంలో మనం చూడగలం, గ్రహించగలం. గర్భిణిని ఎత్తుకెళ్లిన పక్షిరాజు అర్థమేదనగా భయములో వున్న ఒక పుట్టబోయే బిడ్డను కాపాడే ప్రయత్నం అది అని గ్రహించాలి. అంత వరకు గ్రహిస్తే చాలు, అది స్పష్టమైనది.

**లేఖన భాగాన్ని మొదటి పాఠకులు ఏ విధంగా చదివి గ్రహించారో వారి స్థానంలో వుండి వివరించుట చాలా ప్రాముఖ్యం.** వారేమని గ్రహించి ఉంటారు, దానిని వారు ఏ విధంగా గ్రహించి ఉంటారు? ఎందుకంటె మొట్టమొదటిగా వ్రాసింది వారి కోసమే, ఇప్పుడున్న మనకోసమే కాదు. కాబట్టి లేఖన బాగం యొక్క చారిత్రక సందర్భాన్ని కూడా తెలుసుకొనుట ముఖ్యం. పాఠకులు ఇలాంటి అనుభూతిని పొందారు? వారి జీవితాలలో ఎలాంటి మార్పు కల్గింది? రచయిత ఉద్దేశమేమిటి? తాను వ్రాసిన ఉద్దేశాన్ని తన పాఠకులు గ్రహించారని రచయిత ఏ విధంగా తెలుసుకునేవాడు? చూడండీ, ప్రవచనాన్ని సాధారణ సంభాషణలాగే తీసుకొని అర్థం చేసుకోవాలి.

**ప్రవచనాన్ని సరైన సాధారణ అర్థంతో వివరించుటకు దానికంటే ముందు, ఆ తరువాత ఏమి వ్రాయబడిందో సందర్భాన్ని పరిగణలోకి తీసుకోవాలి.** వాక్యాన్ని చూడండి, ముందు వెనకాల వ్రాయబడిన అధ్యాయాలను, లేఖనభాగాలను చూడండి. ప్రస్తావించబడిన విషయమును గురించి ఆ గ్రంథమంత ఏమి చెబుతుంది? బైబిలు ఏమి చెబుతుంది? సందర్భమే ప్రవచనాన్ని వివరించనిమ్ము. లేఖన భాగాన్ని లేఖనభాగమే వివరించనిమ్ము. పరస్పర విరుద్ధ వివరణలు ఎన్నడు అంగీకరించబడవు. ఎందుకంటే దేవుని వాక్యము సత్యమైనది (1 తిమోతి 3:16). దేవుని వాక్యము తనకుతాను విరద్ధంగా ఉండదు. ఒకవేళ రెండు భాగాలు పరస్పరం విరుద్ధంగా ఉన్నాయంటే, సత్యం ఇంకా బోధపడలేదని అర్థం.

**కొన్ని ప్రవచనాలు వెంటనే మరికొన్ని భవిష్యత్‌లో నెరవేరుతాయి అనే విషయాన్ని గుర్తుచేసికొనుము.** తరచుగా ప్రవక్త తన జీవితకాలంలో నెరవేరబోయే వాటిని,

భవిష్యత్‌లో నెరవేరబోయే వాటిని ప్రవచిస్తాడు. యెష 7:14లో కన్యక గర్భము ధరించి కుమారుని కనును అనే ప్రవచనం యెషయా జీవితకాలంలో మరియు మెస్సీయాగా యేసు జననంతో నెరవేరింది (మత్త 1:23). దానియేలు 9:27; 11:31; 12:31; "నాశనము కలుగజేయు హేయమైన వస్తువు అప్పట్లోనే నెరవేరింది (అంటియోకస్ ఎఫిఫనాస్ – క్రీ.పూ. 167లో భవిష్యత్‌లో మహాశ్రమలకాలంలో క్రీస్తు విరోధితో నెరవేరబోవుచున్నది. ఇది చాలాసాధారణమైన విషయము గనుక మనసులో ఉంచుకోవలెను.

ప్రవచనము అర్థంచేసుకొనుటకు కఠినమైన దానిగా దేవుడు చేయలేదు – ఆయన ఏమి చెబుతున్నాడో మనం గ్రహించాలి అని, ఆయన చెప్పబోయేదానిని గ్రహించాలని ఆయన కోరుతున్నాడు. ఆమోసు 3:6–8; యెష55:8–11; మార్కు 13:23 మనం అధ్యయనం చేసి గ్రహించాలని దేవుడు కోరుతున్నాడు. మన నుండి ఆయన సత్యాన్ని మరుగుచేయడు. ఆయన సత్యాలను మనకు బోధించుటకు ఆయన తన ఆత్మను పంపిస్తాడు (యోహాను 16:12–15). ప్రవచనాన్ని నీవు అధ్యయనం చేస్తుండగా ప్రార్థించి, ఆత్మనడిపింపును కోరుము. ఒక గ్రంథాన్ని ఏ విధంగా చదువుతారో అదే మాదిరి బైబిలులోను కూడా చదువుము. అప్పుడు దేవుడే నీకు గ్రహింపునిస్తాడు. మనకోసమైన ఆయన ప్రణాళిక అది.

**ముగింపు వ్యాఖ్యానాలు:** ఈ గ్రంథాన్ని వ్రాయుటకు నాకివ్వబడిన అవకాశాన్ని బట్టి, ఆధిక్యతను బట్టి నేను కృతజ్ఞుడను. తన బిడ్డల కోసం, మొత్తం లోకం కోసం ఆయనకున్న ప్రణాళికలను గురించి దేవుడు నాకు బోధించిన వాటిలో కొన్నింటిని మీతో పంచుకోవడం ఎంతో సంతోషాన్నిస్తుంది మరియు ఎంతో గౌరవనీయమైన పనిగా తోచుచున్నది. నేను మీ అభిప్రాయాలను కూడా వినాలని ఆశపడుచున్నాను. ఈ గ్రంథాన్ని మెరుగుపరచుటకు ఏదైనా సూచనలు ఉన్నా, ఏవైనా సందేహాలు ఉన్నా, ఏవైనా ప్రార్థనా అవసరతలు ఉన్నా దయతో నాకు వ్రాయండి.

ఈ మెయిల్: Jerry@schmoyer.net

ఆయన రాకడకోసం కనిపెడుతూ ఆయనను సేవిస్తుండగా దేవుడు మిమ్ములను దీవించును గాక, మీకు నిండా వందనాలు. నేను జీవితకాలంలో మిమ్ములను కలుసుకోలేకపోయినా, పరలోకంలో మిమ్ములను చూస్తాను, కలిసి మన జీవితాలలో దేవుని కృపలను గూర్చి ఒకరినొకరు పంచుకుందాం!

*–జెర్రీ ష్మోయర్*